RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 | సంచిక : 255 | గుంటూరు | ఆదివారం, మార్చి 09, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12



## చంద్రబాబు ఇలా...

# జగన్ అలా

- షర్మిల ట్రాప్‌లో విజయమ్మ
- చంద్రబాబు ఇంటా గెలిచి రచ్చ గెలిచారు
- చంద్రబాబు మాదిరిగా ఇంట గెలిచే ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదు
- దానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి ఉంది
- షర్మిలపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవని చెప్పుకొచ్చారు జగన్
- ఒకరిపై ఒకరు ఇష్టగోష్ఠిగా ఆరోపణలు

*వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం పెను ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో కుమార్తె షర్మిల వైపు విజయమ్మ నిలిచారు. ఇటీవల సరస్వతి పవర్ వాటాల విషయంలో స్పష్టత ఇచ్చారు. జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు జగన్మోహన్ రెడ్డి. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదంపై అనేక విషయాలను బయటపెట్టారు.*



**అమరావతి**

ఏపీ సీఎం చంద్రబాబుపై అనేక రకాల విమర్శలు ఉండేవి. ఆయన కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వరని? బంధుత్వాలను పక్కన పెడతారని.. అలా చేస్తే మరో రాజకీయ కేంద్రంగా మారుతారని భావిస్తారని.. ఇలా ఎన్నెన్నో ప్రచారాలు ఉండేవి. నందమూరి కుటుంబాన్ని తొక్కేసి ఎదిగారని కూడా ఆరోపణలు ఉండేవి. అయితే క్రమేపీ ఆరోపణలన్నీ కరిగిపోతున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. తాజాగా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావును ఆత్మీయ ఆలింగనం చేసుకుని దగ్గర చేర్చుకున్నారు చంద్రబాబు. తెలుగు నాట ఈ ఇద్దరు తోడల్లుళ్ల మధ్య జరిగిన పొలిటికల్ ఫైట్ అందరికీ తెలిసిన విషయమే. చంద్రబాబును విభేదించే దగ్గుబాటి తనకు తానుగా దగ్గరయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. టిడిపిసంక్షోభ సమయంలో చంద్రబాబుతో పాటు దగ్గుబాటి కలిసి ఉండేవారు. చంద్రబాబు సీఎంగా, వెంకటేశ్వరరావు మంత్రిగా ఉండేవారు. కార్యక్రమంలో వారిద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన వెంకటేశ్వరరావు చంద్రబాబు అంటేనే మండిపడే వారని అందరికీ తెలిసిన విషయమే. అటువంటి వెంకటేశ్వరరావు అదే చంద్రబాబును ఆశ్రయించారు. తమ మధ్య గ్యాప్ ఉండేదని చెప్పుకున్నారు. కానీ కుటుంబం అంటే కలిసిపోవాలి కదా అని అర్థం వచ్చేలా మాట్లాడారు. అటు దగ్గుబాటి పురందేశ్వరి సైతం తన చెల్లెలి భర్త విషయంలో గౌరవంగానే ఉంటున్నారు. ఆది నుంచి నందమూరి కుటుంబం చంద్రబాబు పట్ల గౌరవభావంతోనే ఉంది. టిడిపిలో సంక్షోభ సమయంలో చంద్రబాబు చేసిన పనికి వెన్నుపోటు అన్నారు. కానీ ఉమ్మడి - మిగతా3లో



## మహిళలపై అలా ప్రవర్తిస్తే

# కఠిన చర్యలు

- పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్
- సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి
- తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్యనిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారు

**అమరావతి**

సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్యనిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ - మిగతా3లో

## మహిళాభివృద్ధితోనే

# సమాజాభివృద్ధి

- ఎంత మంది చదువుతుంటే అంతమందికీ 'తల్లికి వందనం'
- ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది
- మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తాం
- దేశం కోసం అధిక సంతానం కనాలి
- మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్
- మార్కాపురంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు



**మార్కాపురం/అమరావతి:**

మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళల బలాన్ని, శక్తిని సూచిస్తుందని తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు, మాతృసమానులైన మహిళామణులకు శుభాకాంక్షలు చెప్పారు. మహిళా దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీ కాదు... ఇది సమాజ బాధ్యత అని ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మహిళలకు ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో - మిగతా3లో



## మహిళలకు

## ప్రతీ నెల రూ. 2,500!

- 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని నిర్ణయం
- ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం
- మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది
- ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం
- దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం'
- ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



## కాంగ్రెస్ నకిలీ నేతలకు

## బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ నేతలపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ-టీమ్‌గా వ్యవహరిస్తున్నారు
- గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు.
- బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు.
- బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం.



## నేను ప్రపంచంలోనే

# అత్యంత ధనవంతుడిని

- నవ్‌సరి సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!
- నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి
- అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు
- మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉంది
- నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించింది

# సంపాదకీయం

## అంతరిక్ష సాగుకు సాంకేతిక ఆవశ్యకత

అండ, పిండ, బ్రహ్మాండంలో బ్రహ్మాండమే మానవ రూపం. మనిషి మేధస్సు ఈ అనంత విశ్వంలో అత్యంత సృజనాత్మకమైనది. విశ్వంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుని సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే ఏకైక ప్రాణి మనిషి. ఈ భూలోకంలో అత్యంత ప్రావీణ్యుడిగా తనంతటానూ మెరుగుపరుచుకుంటూ తన రోజువారీ సమస్యలపై నిరంతరం పరిశోధనల ద్వారా ఆధునిక జీవనంలోనికి సవాళ్లను అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నాడు. ఆదిమ మానవుడిగా కొండగుహల్లో నివసిస్తూ నేటి నవతర మానవునిగా అవతరించి, తన రూపాన్నిమరమనుషులుగా నిర్మించి ఇతర గ్రహాలకు పంపేంత జ్ఞానాన్ని సంపాదించిన అద్భుతమైన మేధావి మనిషి. మనిషి రాతి యుగంలో తన సమూహాలుగా నివసిస్తూ స్థిర నివాసాలు ఏర్పరుచుకొని జీవనం కొనసాగిస్తూ పంటల పెంపకాన్ని మొదలుపెట్టాడు. అఖండ భారతదేశంలో సుమారుగా 7000 బిసి నుంచి పంటలను పెంపకాన్ని మొదలుపెట్టారు. కాలక్రమేణా గ్రామాలుగా, పట్టణాలుగా విస్తరించి జనాభా పెరుగుదల మొదలైంది. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం 2050 నాటికి ప్రపంచ జనాభా 9.8 బిలియన్లకు పెరగనుంది. పెరుగుతున్న జనాభా ఆహార కొరతకు దారి తీస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 2023లో సుమారుగా 733 మిలియన్ల జనాభా ఆకలితో బాధపడుతున్నారు అనగా ప్రతి పది మందిలో ఒకరు ఆకలితో అల్లాడుతున్నారు (ఎస్.ఒ.ఎఫ్.ఐ 2024). ఈ తరుణంలో పెరుగుతున్న జనాభా ఆహార కొరతను ఎదుర్కోవాలంటే వ్యవసాయ రంగంలో నూతన అడుగులు వేయాలి.వ్యవసాయ రంగం క్లిష్టమైనది, దాన్ని ఆధునీకరించడానికి అందులోని విభిన్న విభాగాలు, పద్ధతులను అధునాతన సాంకేతిక విధానాలను జోడించి ముందుకు సాగాలి. అందులో భాగంగా వ్యవసాయాన్ని అంతరిక్షంలోని ప్రయోగాలతో అనుసంధానం చేయడం వల్ల వ్యవసాయానికి మరింత మెరుగుపరచవచ్చు. అంతరిక్ష పరిశోధనలు సాగుకు జోడించడం వల్ల ముఖ్యంగా రెండు విధాలుగా ఉపయోగపడుతుంది. అందులో ఒకటి భూతలంలో కల్పితమైన వ్యవసాయాన్ని సాధించవచ్చు. ఇంకా రెండవది భూఉపరితల వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా అంతరిక్షంలో సాగును చేపట్టడం. ఇందులో మొదటిది ప్రస్తుత కాలానికి సంబంధించినది కాగా, రెండోది భవిష్యత్తులకు సంబంధించింది.

ప్రస్తుతం మన దేశంలో అంతరిక్షంలోని రిసోర్స్ శాట్- 2, రిసోర్స్ శాట్- 2ఎ, రిసాట్-, రిసాట్ -1ఎ, హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఉపగ్రహం, కార్టోశాట్- 1, కల్పన- 1, ఇన్సాట్- 3డి, ఇన్సాట్- 3డిఆర్ మొదలగు ఉపగ్రహాలను ఉపయోగించి పంట విస్తీర్ణం, దిగుబడి, ఉత్పత్తిలను అంచనా వేయడానికి, ప్రాథమిక నేల సమాచారాన్ని, పంట బీమా అందించడానికి, పంట వ్యవస్థ అధ్యయనాలను లాంటి అనేక అంశాలకు సంబంధించిన సేవలు భూమి, భువన్ పోర్టల్స్ ద్వారా ఉపగ్రహ డేటాను ఉచితంగా వివిధ రకాల వాటాదారులు అందిస్తూ వ్యవసాయానికి తోడ్పడుతున్నాయి. అంతేకాకుండా, ప్రత్యేకంగా వ్యవసాయ రంగానికి సంబంధించి నూతనంగా 2024లో ఏర్పడిన డిజిటల్ జియో- స్పేషియల్ ప్లాట్ ఫామ్ అయినా కృషి -నిర్ణయ మద్దతు వ్యవస్థ ద్వారా ఉపగ్రహ చిత్రాలు, వాతావరణ సమాచారం, భూగర్భ జలమట్టాలు, నేల ఆరోగ్య సమాచారం, వాతావరణ నమూనాలు, నేల పరిస్థితులు, పంట ఆరోగ్యం, పంట విస్తీర్ణం వంటి సమగ్ర డేటాను, ఎప్పుడైనా, ఎక్కడి నుండైనా సులభంగా పొందే విధంగా వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే వాటాదారులకు, రైతులు ఉపయోగపడనుంది. అయితే ప్రస్తుతం ఉన్న ఉపగ్రహాల వల్ల భారత దేశ వ్యవసాయ ప్రాంతాన్ని నిత్యం నిఘా పుంచడానికి సాధ్యపడదని, అదే విధంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న రిమోట్ సెన్సింగ్ డేటాను వ్యవసాయానికి తక్కువ వినియోగం జరుగుతున్నదని మాజీ ఇస్రో చైర్మన్ డా. సోమనాథ్ ఒక ముఖాముఖిలో కార్యక్రమంలో పేర్కొన్నారు.

అంతేకాకుండా దేశం మొత్తం వ్యవసాయ ప్రాంతాన్ని కవర్ చేయడానికి కనీసం రెండు ప్రత్యేక ఉపగ్రహాలు అవసరమని అభిప్రాయపడ్డారు.ఇంకా రెండవ అంశం (గ్రహాంతర వ్యవసాయం, మానవ కార్యకలాపాల వల్ల భూమి మీద సహజ వనరులు తగ్గి భూమి జీవనియోగ్యం తక్కువై మనిషి మనుగడకు కష్టతరమవుతుంది. గ్లోబల్ ఫుట్‌ప్రింట్ నెట్‌వర్క్ ప్రకారం మానవులు 1.7 భూమి వనరులను ఉపయోగిస్తున్నారు అంటే మనిషి మనుగడకు సుమారుగా 1.7 భూగోళాలు అవసరం. ఇది ఇలాగే కొనసాగితే 2050 నాటికి మనిషి మనుగడకు 3 భూగోళాలు ఉత్పత్తి చేసే వనరులు అవసరమని అంచనా. భూసహజ వనరులలో మార్పులు, సమతుల్యత దెబ్బతినడం వల్ల భూమి ప్రారంభ దశ నుండి సుమారుగా ఐదుసార్లు భూమి మీద జీవులు సామూహికంగా అంతరించిపోయాయని శాస్త్రవేత్తల అంచనా.మానవ కార్యకలాపాల వల్ల భవిష్యత్తులో ఏడాదైనా ఆరవసారి సామూహికంగా అంతరించిపోయే అవకాశం వుందని నిపుణుల అంచనా. భవిష్యత్తులో భూమి మీద ఉన్న జీవులు సామూహికంగా అంతరించిపోవడానికి కారణం ఒక మహమ్మారి, వాతావరణ మార్పులు, ఒక పెద్ద గ్రహశకలం భూమిని ఢీకొనడం లాంటి కారణాల వల్లకావచ్చు. ఈ నేపథ్యంలో మనిషి మనుగడకు మరొక ఆవాస, నివాస యోగ్యమైన ప్రదేశం అవసరం. అనేక పరిశోధనల ద్వారా అంగారక గ్రహం, చంద్రుని వాతావరణం భూవాతావరణానికి దగ్గర పోలికలున్నాయి తేలింది. ఈ నేపథ్యంలో గత డిసెంబర్ 30వ తారీఖున భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ పిఎస్ఎల్వి- సి60 రాకెట్ ద్వారా రోదసిలో వ్యోమనౌకల అనుసంధానం చేయడానికి గాను స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ను చేపట్టింది. అందులో నాల్గవ దశ అయిన పిఎస్ఎల్వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంట్ మోడ్యూల్- 4 (పిఒఇఎం-4)లో తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం రూపొందించిన క్రాప్స్ (కాంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటల్ ప్లాంట్ స్టడీస్) అనే చిన్న పెట్టెలో 8 అలసంద (బొబ్బర్లు) గింజలను ఉంచి సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో రెండు ఆకులు వచ్చేవరకు పెంచారు. అదే విధంగా అమిటీ విశ్వవిద్యాలయం నిర్మించిన అమిటీ ప్లాంట్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్స్ ఇన్ స్పేస్ (ఎపిఇఎంఎస్) పేలోడ్‌లో పాలకూర కణజాలం వృద్ధి చెందడంతో అంతరిక్షంలో సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల సాగుకు చేపట్టిన పరిశోధనలు విజయవంతమయ్యాయి. ఈ ప్రయోగాలు భారతీయ గ్రహాంతర వ్యవసాయానికి చారిత్రాత్మక మైలు రాయిగా నిలిచాయి. ఈ ప్రయోగాల వల్ల భవిష్యత్తులో నిర్మించబోయే భారతీయ అంతరిక్ష కేంద్రానికి తొలి అడుగులుగా పరిగణించవచ్చు. మొక్కలను అంతరిక్షంలో పెంచడం వల్ల వ్యోమగాములు దీర్ఘకాలం అంతరిక్షంలో వుండి పరిశోధనలు చేయడానికి వీలుపడుతుంది. అదే విధంగా అంతరిక్షంలో స్థిర నివాసాల అధ్యయనానికి తోడ్పడుతుంది.ప్రస్తుతం రెండు అంతరిక్ష కేంద్రాలు క్రియాశీలకంగా ఉన్నాయి. అందులో ఒకటి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కాగా, రెండోది చైనా టియాంగాంగ్ అంతరిక్ష కేంద్రం. ఈ రెండింటిలోనూ సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల పెరుగుదల సౌకర్యాలు వున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అత్యాధునికమైన జీవపరిశోధన డబ్బాలు, కురగాయల ఉత్పత్తి వ్యవస్థ, పెట్రి డిష్ ఫిక్సేషన్ యూనిట్, మొక్కల ప్రయోగ విభాగం/ కణ జీవశాస్త్రం ప్రయోగ సౌకర్యం, అధునాతన మొక్కల నివాసం లాంటి వసతులు ఉన్నాయి. ఇప్పటివరకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పాలకూర, క్యాబేజీ, ఆవాలు, అరబిడోప్సిస్ మొదలగు మొక్కలను విజయవంతంగా పెంచారు. భారతదేశం చేపట్టిన చంద్రయాన్ 1 పరిశోధన వల్ల చంద్రుని పై నీటి ఆనవాళ్లు, చంద్రయాన్- 3 కాలు మోపిన ప్రదేశంలో అన్ని రకాల ప్రధాన మూలకాలు, అనేక తక్కువ ప్రధానమైన మూలకాలున్నాయని నిర్ధారించింది. ఈ పరిశోధనల వల్ల భవిష్యత్ చంద్రునిపై సాగుకు, స్థిర నివాసాల పరిశోధనలకు పునాది రాళ్లు. ఈ విధంగా అంతరిక్షంలో సాగుకు మరిన్ని విజయాలు అందాలని కోరుకుంటూ, వ్యవసాయ అభివృద్ధికి మరిన్ని ప్రత్యేక కృత్రిమ ఉపగ్రహాలు ప్రయోగించాలని ఆశిస్తూ, అంతేకాకుండా భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అంతరిక్షంలో మొదటి పరిధిలో ప్రత్యేకంగా అంతరిక్షంలో సాగుపై అధ్యయనానికి జాతీయ స్థాయిలో ఒక పరిశోధన సంస్థను లేదా కేంద్రాన్ని ఏర్పాటు చేసి దేశ రైతు సాగుకి తోడ్పడాలని కోరుకుందాం.

# ఆంధ్రా ఫ్రాయిడ్ అన్నపురెడ్డి

కష్టాలు, కన్నీళ్ల మధ్య గడిపిన బాల్యం ఆయనది. కుల వివక్షతో కలిచి వేయబడ్డ సున్నిత మనసు ఆయనది. తండ్రి నిర్లక్ష్యానికి గురై, బడికెళ్లాల్సిన వయసులో గొడ్లను కాయడానికే పరిమితమై, ఒక బాలుని సగం విరిగిన పలక ముక్క పొంది, పాఠశాలలో అడుగుపెట్టిన ఆయన ఆ తర్వాత కాలంలో విద్యా ధికుడై మనస్తత్వ శాస్త్రంపై, బౌద్ధధమ్మంపై ఎన్నో ప్రామాణికమైన గ్రంథాలు విరచించిన ప్రతిభా శాలిగా నిలిచారు. ఎంతో మందికి విజ్ఞానపు వెలుగులు అందించారు. పదహారేళ్ల సుదీర్ఘకాలం మిసిమి పత్రికకు సంపాదకునిగా పని చేశారు. ఒక మనో విజ్ఞాన శాస్త్ర వేత్తగా, సామాజిక శాస్త్రవేత్తగా, విశ్లేషకునిగా, బౌద్ధ తత్వవేత్తగా, సాహిత్య విమర్శకునిగా, భాషా శాస్త్రవేత్తగా, అనువాదకునిగా, సంపాదకునిగా... లోతైన అంతర దృష్టినీ, పాండిత్యాన్నీ కలిగిన వ్యక్తిగా పేరెన్నిక గన్నారు. ఆయనే "ఆంధ్రా కార్ల్ మార్క్స్" గా గుర్తింపును పొందిన అన్నపురెడ్డి. గుంటూరు జిల్లా తెనాలి తాలూకా తూములూరు గ్రామంలో అన్నపరెడ్డి తన అమ్మమ్మ గారింట్లో 1933, ఫిబ్రవరి 22న పుట్టారు. తల్లి గోవిందమ్మ, తండ్రి అప్పిరెడ్డి. అన్నపరెడ్డి ఏడాది బిడ్డగా ఉన్నప్పుడే అతని తల్లిని ఆత్మకూరులో ఉన్న తన ఇంటి నుంచి తండ్రి వెళ్లగొట్టాడు. దాంతో ఆమె నిస్సహాయస్థితిలో అన్నపరెడ్డిని చంక నెత్తుకుని పుట్టిల్లు చేరి, తల్లీ తండ్రీ తానై, అన్నపరెడ్డిని పెంచింది. నిరుపేద కుటుంబం రెక్కాడితేగానీ డొక్కాడని పరిస్థితి. ఎన్నోరకాల ఈసడింపుల మధ్య బాల్యం సాగింది. నాలుగైదేళ్ల వయసులోనే గొడ్లకాపరిగా జీవితం మొదలైంది. నెలకు రెండు రూపాయలొచ్చే గొడ్లకాపరి పనిలో అన్నపరెడ్డి ఉండి పోవడంతో అతని చదువు గురించి ఎవరూ పట్టించు కోలేదు. రోజుకు ఒక అణా (రూపాయిలో 16వ వంతు)కి కూలీకి వెళ్లే మా అమ్మ, ఒక కాణీ (రూపాయిలో 64వ వంతు) పెట్టి పలక కాని బడికి పంపలేక పోయింది. ఆమె నిరక్షరి కావటంతో నన్ను బడికి పంపాలనే ఆలోచనా ఆమెకు పొడమలేదు. పక్కింటి పిల్లవాని పెద్ద పలక పగిలి రెండు చెక్కలైతే... ఒక చెక్క నాకిచ్చి వాడు నన్నా బడికి వాడు నన్ను ఆ బడికి తీకు పోయిన సంఘటన జీవితంలో మరిచి పోలేనేదని ఒక సందర్భంలో పేర్కొన్నారు. సమాజంలో కుల, మతాలు అంటే ఏమిటో తెలియని రోజుల్లోనే చిన్ననాడే అన్నపరెడ్డికి కుల వివక్ష ఎదురైంది. ఎప్పుడూఎవరి జీవితమూ పూల బాట కాదు. అలాగని ముళ్లబాటా కాదు అని ఆయన నమ్మేవారు. బాల్యం నుంచీ ఎదురైన ఎన్నో జీవితానుభవాలు అన్నపరెడ్డిలో ఆలోచనా వికాసానికి పునాదులు వేశాయి. అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రముఖ రచయిత, తత్త్వవేత్త, అధ్యాపకుడు, సంపాదకుడు, బౌద్ధమతావలంబి.ఫ్రాయిడ్‌ను తెలుగు చేసిన వాడిగా, 'మిసిమి' సంపాదకుడిగా, బౌద్ధ రచనల మీద విశేష కృషి చేసి తన పేరునే అన్నపరెడ్డి బుద్ధ ఘోషు డుగా మార్చుకున్న 'కళారత్న', 'బౌద్ధరత్న', 'సద్ధర్మ మహోపాధ్యాయ' అన్నపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి. అయన 1933, ఫిబ్రవరి 22వ తేదీ మహాశివరాత్రి నాడు, గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం తూము లూరు గ్రామంలో జన్మించారు. విద్యాభ్యాసం కొల్లిపర హైస్కూల్లో, గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయం వాల్తేరులలో గడచింది. తెనాలిలోని వి.యస్. ఆర్. కళాశాల, వి.యస్.ఆర్ %డ% యన్.వి.ఆర్. కళాశాల, గుంటూరు లోని జె.కె.సీ. కళాశాలలో 1957 నుండి 1991 వరకు అధ్యాపకుడి గా సామాజిక శాస్త్రాలను బోధిం చారు. ఆ తరువాత వడ్లమూడి లోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో కొంతకాలం పనిచేశారు. 'మిసిమి' మాసపత్రిక సంపాదకునిగా 1996 -2011ల మధ్య వ్యవహరించారు. అన్నపరెడ్డి తాము అధ్యయనం చేసిన అంశాలపై విస్తృతంగా రచనలు చేశారు. మొత్తం 83 గ్రంథాలు, 16 వేల పుటల్లో అవి పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. వీటిలో పలు పుస్తకాలు పదుల సంఖ్యలో పునర్ముద్రణలు పొందాయి. పలు విశ్వ విద్యాల యాల్లో పాఠ్య పుస్తకాలుగా, రిఫరెన్స్ గ్రంథాలుగా ఉన్నాయి. బౌద్ధాన్ని కూలంకషంగా అధ్యయనం చేసిన ఆయన తన జీవితాచరణని బౌద్ధానికే పూర్తిగా అంకితం చేశారు. 1988లో రాసిన 'మానవీయ బుద్ధ' పుస్తకం మొదలుకుని, కొన్ని నెలల కిందట వెలువడిన 'అంగుత్తర నికాయం' సంపుటాల వరకూ ఆయన రాసినన్ని బౌద్ధ గ్రంథాలు దేశంలోనే ఇంకే భాషలో కూడా ఎవరూ రాయలేక పోవడం విశేషం. అన్నపరెడ్డి తన స్వీయ చరిత్రను 'అనాత్మవాది ఆత్మకథ (అలాత చక్ర)' పేరుతో రాశారు. శాంతియుత సమాజానికి బుద్ధుని బోధనలే శరణ్యమని ఆయన చెప్పే వారు. బౌద్ధమతం అవలంబించిన తర్వాత అయన "అన్నపరెడ్డి బుద్ధఘోషుడు" అనే పేరుతో కూడా రచనలు చేశారు. ఇతనికి "బుద్ధరత్న", "సద్ధర్మ మహోపా ధ్యాయ" అనే బిరుదులు ఉన్నా యి. మొత్తం 75కుపైగా రచనలు చేశారు. విశాఖలో డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తార్కిక ఆలోచన లను పంచుకున్నారు. చదువు పూర్తయ్యాక తెనాలిలోని వియస్ఆర్ కాలేజీలో తర్కశాస్త్ర అధ్యాపకునిగా ఉద్యోగంలో చేరారు. అక్కడే ప్రముఖ రచయిత, విద్యావేత్త జివి కృష్ణారావుతో పరిచయం, స్నేహం అతనికి పెంపొందాయి. తనలోని సృజనాత్మకతకు ఆయనే ప్రేరణ అంటారు అన్నపరెడ్డి. బాల్య, కౌమారదశల్లో ఎదురైన సమాజ అసమానతలు, అవమానాలు అన్నపరెడ్డిని హేతువాదం వైపు నడిపించాయి. త్రిపురనేని రామస్వామి రాసిన శంభూక వధ, యథార్థ రామాయ ణం, యథార్థ ప్రహ్లాద చరిత్ర, సూత పురాణం వంటివాటిని అన్నపరెడ్డి అధ్యయనం చేశారు. ఊరి రచ్చబండ మీద చెప్పే పురాణ ప్రసంగాలకు అడ్డుతగిలి, హేతు దృష్టితో ప్రశ్నలు వేసేవారు. అలా హేతు వాదినయ్యాను, నాస్తికుడిని అయ్యాను. ఈ రెండింటితో పాటు తరవాత బుద్ధుడు వచ్చి, నన్ను ఆనుభవిక వాదినీ, మానవతా వాదినీ చేసాడని ఆయన పేర్కొన్నారు.. చదువుకునే రోజుల్లోనే సిగ్మండ్ ఫ్రాయిడ్ సిద్ధాంతాలపై నిశితంగా అధ్యయనం చేశారు. మనో విజ్ఞాన శాస్త్రాన్ని అవపోశన పట్టారు. కాలేజీ మాగజైన్‌కు 'ఫ్రాయిడిన్ థియరీ ఆఫ్ సెక్సువాలిటీ' అనే వ్యాసాన్ని రాశారు. ఇది పలువురి ప్రశంసలందు కున్నారు. సహాధ్యా యిలు ఆయన్ని 'ఆంధ్రా ఫ్రాయిడ్' అని పిలవడం ప్రారంభించారు. అయితే తన అధ్యయనాన్ని అన్నపరెడ్డి అక్కడితో ఆపలేదు. ఆ ప్రేరణతోనే 'స్వప్న సందేశం' అనే పుస్తకాన్ని రాశారు. సిగ్మండ్ ఫ్రాయిడ్ కలలకు అర్థం చెప్పడం ఎలా? నాగరికత దాని అపశృ తులు, మనసు-మర్మం, మనసు గతినే మార్చిన ఫ్రాయిడ్..' తదితర పుస్తకాలను రాశారు. "నా ఉద్దేశంలో చాలామంది రచయితలు - అందరూ అని అనను - గానుగెద్దు పోకడలనే పోతున్నారు రోకంటి పాట పాడుతున్నారు. తమ స్వతంత్ర విచార ధారను సాగించలేక పోతు న్నారు. మౌలిక ప్రశ్నలను లేవనెత్త సాహసించలేక పోతున్నారు. బ్రతుకు వెనుక దాగివున్న రహస్య సూత్రం ఏమిటి?... ఏ రచయితా ఆలోచించడం లేదు"...అని అభిప్రాయాన్ని పదేపదే వ్యక్తం చేస్తుండే వారు. అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(84) 2021 మార్చి 9న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# లోపభూయిష్ట ఔషధ తయారీ!

భారత్ నుంచి వచ్చే ఫార్మాస్యూటికల్స్‌తో సహా అనేక కేటగిరీల దిగుమతులపై 25% టారిఫ్ విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం అనేక ప్రకంపనలకు దారితీస్తోంది. ఇలాంటి ప్రతీకార సుంకాలవల్ల భారత్‌లోని ఫార్మారంగానికి ఎదురయ్యే సమస్యలు ఎలా ఉన్నా అమెరికా ఆరోగ్య భద్రతా వ్యవస్థకే ఎక్కువ నష్టం కలుగుతుందని అనేక మంది నిపుణులు ఉదహరిస్తున్నారు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తుల్లో జనరిక్, భారీ డ్రగ్స్, వ్యాక్సిన్లు, కేన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమయ్యే బయోసిమిలర్స్ ఉంటాయి. అమెరికాలో ప్రిస్క్రైబ్ చేసిన సగానికి మించి జనరిక్ ఔషధాలు భారత్‌నుంచి ఎగుమతి అవుతున్నవే. భారత్, చైనా నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే అతి చవకైన జనరిక్ ఔషధాలవల్ల అమెరికా ఆరోగ్యభద్రతా వ్యవస్థ 2022లో 408 బిలియన్ డాలర్ల వరకు ఆదా చేయగలిగింది. భారత్‌కు చెందిన 50 బిలియన్ డాలర్ల ఫార్మా పరిశ్రమకు చెందిన సగానికి సగం ఎగుమతులు ప్రపంచం మొత్తం ఎగుమతుల్లో మూడో స్థానంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ నుంచి దిగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులపై అత్యధిక సుంకాలు విధించడం కేవలం భారత ఔషధ కంపెనీలకే కాదు, అమెరికా ప్రజారోగ్య వ్యవస్థపై కూడా తీవ్ర పరిణామాల ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ పరిస్థితుల్లో భారత ఫార్మారంగం తాను ఉత్పత్తి చేసే ఔషధాల నాణ్యతలో ఎలాంటి కళంకం లేకుండా ఉన్నత ప్రమాణాలు పాటించవలసి ఉంది. గతంలో భారత్‌లో తయారైన ఔషధాలు రోగులపై దుష్పరిణామాలు కలిగిస్తున్నాయని విదేశాల్లో చెడ్డపేరు తీసుకొచ్చిన సంఘటనలు జరిగాయి.కామెరాన్, గాంబియా, ఉజ్బెకిస్థాన్ దేశాల్లో పిల్లల మరణాలకు భారత్ నుంచి వచ్చిన ఔషధాల వాడకమే కారణమైందన్న అప్రతిష్ఠ వచ్చింది. గాంబియాలో దగ్గు, జలుబునుంచి ఉపశమనం పొందడానికి వాడే సిరప్‌లతో 66 మంది చిన్నారులు మృత్యువాతపడడం సంచలనం కలిగించింది. భారత్‌లో ఓ కంపెనీ తయారు చేసిన సిరప్‌లే చిన్నారులను బలి తీసుకున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ సిరప్‌ల వల్లనే అనేక మంది కిడ్నీలు దెబ్బతిన్నాయని పేర్కొంది. అంతేకాదు ఈ మందుల దుష్ఫలితాలపై ఇతర దేశాలను కూడా హెచ్చరించింది. భారత్‌లోని హర్యానాలో మైడెన్ ఫార్మా స్యూటికల్స్ తయారు చేసిన సిరప్‌లే చిన్నారులను బలిగొన్నాయని సాక్షాత్తు ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ వెల్లడించడం చెప్పుకోతగ్గది. దీనిపై ఆనాడు భారత ప్రభుత్వం దర్యాప్తు చేపట్టి చిన్నారుల మృతికి కారణమైన సిరప్‌లను ఆ సంస్థ అసలు భారత్‌లోనే విక్రయించలేదని, కేవలం విదేశాలకు ఎగుమతి చేయడానికే తయారు చేశారని ప్రకటించింది. దీన్ని బట్టి విదేశాలకు భారత్ నుంచి ఎగుమతి అవుతున్న ఔషధాల్లో నాణ్యత ఎంత లోపభూయిష్టంగా ఉంటోందో వెల్లడవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్‌లో ఔషధాల తయారీ నాణ్యతపై దృష్టి కేంద్రీకరించవలసి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ట్రంప్ విధించిన 25% టారిఫ్‌ల ప్రభావ అవకాశాలను దేశీయ ఔషధ పరిశ్రమ అర్థం చేసుకుంటున్న తరుణంలోనే మరో కళంకం తెరపైకి వచ్చింది. ముంబై కేంద్రంగా ఉన్న ఏవియో ఫార్మాస్యూటికల్స్ విదేశాల్లో అక్రమంగా ఔషధాలను విక్రయిస్తోందని బయటపడడం, దీనిపై దర్యాప్తు ప్రారంభం కావడం ఆలోచించవలసిన అంశం.ఈ కంపెనీ పశ్చిమాఫ్రికా దేశాల్లో తమకు విక్రయించే లైసెన్సు లేకున్నా ఓపియాయిడ్స్ (నల్లమందు గసగసాల మొక్కలో లభించే సహజ పదార్థాల నుంచి ఉత్పన్నమయ్యే ఔషధాలు)ను ఎగుమతి చేస్తున్నట్టు బిబిసి పరిశోధనలో బయటపడింది.ఈ నివేదికతో నైజీరియా, ఘనా, కోటే డి ఐవోయిర్ తదితర దేశాల ప్రజారోగ్యవ్యవస్థల్లో ఆందోళన చెలరేగింది. ఏవియో సంస్థ టాపెంటాడోల్ అనే స్ట్రాంగ్ ఓపియాయిడ్‌తో, కండరాల సడలింపునకు వాడే ఔషధం కారిసోప్రోడాల్‌తో కలిపి తయారు చేస్తున్నట్టు బయటపడింది. ఈ మాత్రల దిగుమతులను నైజీరియా 2018లో నిషేధించిన తరువాత భారత్‌లో కూడా దీనిపై నియంత్రణ చర్యలు మరింత కఠినతరం చేశారు. అన్ని రకాల అనుమతులు లేని టాపెంటాడోల్, కారిసోప్రోడాల్ కాంబినేషన్లు ఎగుమతులకు క్లియరెన్స్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి 21న ఇండియా డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఉపసంహరించింది. అనేక సంవత్సరాలుగా భారత్‌లో తయారవుతున్న ఔషధాలు విషపూరితమని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అభ్యంతరాలు చెప్పడంతో విదేశాల్లో తిరస్కారం ఎదురైంది.ఔషధాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, సమగ్రత లోపించిన డేటా, నిబంధనల ఉల్లంఘన ఫలితంగా ఔషధ ఉత్పతులు చెల్లుబాటు కావడంలేదు.

# మత విద్వేష దాడులకు ప్రతిఘటన

సంఘ పరివార్ రాజకీయ వ్యవస్థలోకి అంతకంతకూ ఎక్కువగా మతతత్వ విషాన్ని ఎక్కిస్తున్నది. సామాన్య జనంలో, అధికార యంత్రాంగంలో పెరుగుతున్న దాని మద్దతుదారులు ముస్లింలపై లెక్కలేనన్ని దాడులకు కారణమవుతున్నారు. ఈ దాడులకు పిల్లలు, శిశువులు కూడా లక్ష్యాలుగా మారు తున్నారని ఇటీవలి ఘటనలు వెల్లడించడం మరీ విషాదకరం. మహారాష్ట్ర సింధుర్గ్ జిల్లాలో చిన్న పట్టణం మాల్వన్‌లో పదిహేనేళ్ల వయసుగల ఒక ముస్లిం కుర్రాణ్ని పోలీసులు నిర్బంధించారు. అతని తల్లిదండ్రులను కూడా అరెస్టు చేశారు. వారికి వున్న చిన్న షాపును మునిసిపల్ కార్పొరేషన్ ఫిబ్రవరి 25న నేలమట్టం చేసింది. విశ్వహిందూ పరిషత్‌కు చెందిన ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్.ఐ.ఆర్ దీనంతటికి ఆధారమైంది. తాను ఆ బాలుని ఇంటి ముందు నుంచి పోతుండగా ఆ అబ్బాయి భారత్-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ తిలకిస్తున్న సమయంలో పాకిస్తాన్ అనుకూల నినాదాలు వినిపించాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. తాడూ బొంగరం లేని ఈ ఫిర్యాదు ఎలాంటిదో తెలిసి కూడా ఎలాంటి దర్యాప్తు జరపకుండానే పోలీసులు ఆ బాలుడి ఇంటికి వచ్చారు. భయంతో హడలిపోయిన ఆ అబ్బాయిని బలవంతంగా లాక్కుపోయారు. అతని తల్లిదండ్రులను జైలుకు పంపేసి అతన్ని మాత్రం పరిశీలన గృహానికి చేర్చారు. భారతీయ న్యాయ సంహిత 196వ సెక్షన్ (అంటే మతం ప్రాతిపదికగా వివిధ తరగతుల మధ్య శతృత్వం సృష్టించడం), సెక్షన్ 1973(5) (జాతీయ సమైక్యతకు హాని చేసే ఆరోపణలు, నిర్ధారణలు చేయడం), సెక్షన్ 3(5) (ఒక పథకం ప్రకారం వేర్వేరు వ్యక్తులు అనేకమంది కలిసి చర్యలు చేపట్టడం) కింద వారిపై ఆరోపణలు చేశారు. మైనార్టీలకు వ్యతిరేకంగా సిగ్గుచేటైన రీతిలో పద్ధతి ప్రకారం నిరంతరాయంగా బనాయించబడుతున్న కేసులు ఇవే. నిజానికి వీటికి అసలైన కారకులుగా వున్న హిందుత్వ విద్వేష ప్రచారకులను మాత్రం యథేచ్ఛగా వదిలివేస్తున్నారు.

ఆ మరుసటి రోజున కొంతమంది మోటారు సైకిల్ ప్రదర్శన జరిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ కుటుంబాన్ని%ౌ% వుంటున్న చోటు నుంచి తరిమేయాలని వారు కోరారు. అదేరోజు వారి తుక్కు కొనుగోలు దుకాణాన్ని ధ్వంసం చేశారు. ఆ తల్లిదండ్రులకు బెయిల్ రాగా ఆ పిల్లవాడిని మామయ్యకు అప్పగించారు. అయితే వారి కష్టాలు అంతటితో ముగియలేదు. వారికి అసలే జీవనోపాధి లేకుండా పోయింది. వారి పిల్లాడు భయోత్పాతంతో హడలిపోయి నోరు తెరచి మాట్లాడటానికే జంకుతున్నాడు. కాగా ఈ ఘటన నుంచి సాధ్యమైనంత రాజకీయ లబ్ధి పొందడాని స్థానిక బిజెపి ఎం.ఎల్.ఎ నిలేష్ రాణే ప్రయత్నిస్తున్నారు. ఆ బాలుడి తండ్రి అత్యంత అనుమానా స్పదమైన వ్యక్తి అనీ, ఆ జిహాదీని జిల్లా నుంచి పంపించేయడానికి తను చేయగలిగిందంతా చేస్తానని చిందులు తొక్కుతున్నారు. చిన్న పిల్లలు విషపూరితమైన మతదాడులకు బలవుతున్నారనేది ఒకటైతే అతన్ని అరెస్టు చేసిన పోలీసులు అమానుషంగా చట్ట విరుద్ధంగా ప్రవర్తించారు. మునిసిపల్ అధికారులు అతని తండ్రి దుకాణాన్ని బుల్డోజర్లతో ధ్వంసం చేశారు. ముందుగా చట్టబద్ధమైన అనుమతి తీసుకోకుండా బుల్డోజర్లు వాడరాదనే సుప్రీంకోర్టు తాజా తీర్పును కూడా తోసి రాజని ఈ విధ్వంసానికి పాల్పడ్డారు.

మాల్వన్ తర్వాత దాన్ని వెంటనంటి అంతకన్నా ఘోరమైన ఘటన జరిగింది. మార్చి 2న రాజస్థాన్ అల్వార్ జిల్లాలో పోలీసులు బాగా రాత్రి వేళ ఇమ్రాన్ ఇంటిపై దాడి చేశారు. మహిళా పోలీసులు లేకుండానే వెళ్లారు. ఇమ్రాన్ భార్య రజిదా, నెల కూడా నిండని తన బిడ్డ అలిష్టా నిద్రపోతున్నారు. పోలీసులు రజిదాను ఇంట్లో నుంచి వీధిలోకి ఈడ్చడమేగాక కొంతమంది ఆమె మంచం పైకి దూకి ఆ బిడ్డను నలిపేయడంతో అక్కడే ప్రాణం పోయింది. ఆ పోలీసులు వారంట్ తీసుకుపోవడంగానీ ముందే నోటీసు జారీ చేయడంగానీ జరగలేదు. రోజు కూలీగా పనిచేసే ఇమ్రాన్‌కు ఎలాంటి నేర చరిత్ర కూడా లేకపోయినా ఇలా జరిగింది. ఆ కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని ప్రయత్నించారుగానీ ఎవరూ పట్టించుకోలేదు. ఆ మరురోజు ఇరు మతాలకూ చెందిన అనేకమంది గ్రామస్తులు దీనిపై ఎస్.పి కార్యాలయం ముందు ప్రదర్శన జరపగా ఎఫ్.ఐ.ఆర్ నమోదైంది. మతతత్వ విద్వేషంతో పోలీసు సిబ్బంది అమ్మ చేతుల్లోని అమాయక కసికందుపై అమానుషమైన నేరానికి పాల్పడ్డం ఓ ప్రమాదకర సంకేతం. సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్, రాష్ట్ర కార్యదర్శి కిషన్ పరీఖ్‌ల నాయకత్వంలో ఒక ప్రతినిధి బృందం మార్చి 4న అల్వార్‌లో ఆ కుటుంబాన్ని సందర్శించి పోలీసులు ఘోర నేరానికి పాల్పడినట్టు ధృవీకరించింది. అపరాధులైన పోలీసులపై వెంటనే చర్య తీసుకోవాలనీ, హత్యానేరం నమోదు చేసి విచారించాలని వారు డిమాండ్ చేశారు.అధికార యంత్రాంగం సుప్రీం కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయడానికి సిద్ధపడటం, మహిళలు, శిశువులపై పోలీసు సిబ్బంది నేరాలకు పాల్పడటం జరుగుతున్న వేళ వారికి వ్యతిరేకంగా ప్రజల నిరసన ప్రజ్వరిల్లాల్సిన అవసరముంది. సంఘ పరివార్ తీసుకొస్తున్న ఈ విభజన రాజకీయాలను గట్టిగా తిప్పికొట్టవలసిన అవసరం ఎప్పటికంటే ఇప్పుడు మరింత తక్షణావసరంగా ముందుకొస్తున్నది. అల్వార్ అమానుషం నేపథ్యంలో ఆ అభాగ్య ముస్లిం కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రజాస్వామిక శక్తులన్నీ ఒక్కుమ్మడిగా కదలవలసి వుంది.

# భారత గణిత శాస్త్ర పరిశోధనా పితామహుడు గణేష్ ప్రసాద్

గణితశాస్త్రాన్ని, ప్రాచీన కాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. ప్రాచీన కాలంలో ... క్రీ.పూ. 4లో పాణిని నుండి మొదలుకొని పింగళుడు, వరాహమిహిరుడు, ఆర్యభట్టు, యతి వృషభుడు, బ్రహ్మగుప్తుడు, మొదటి భాస్కరుడు, శ్రీధరుడు, మహావీరుడు, పావులూరి మల్లన, ఆచార్య హేమచంద్రుడు, భాస్కరా చార్యుడు, వరకు అలాగే మధ్య యుగంలో ...నారాయణ పండితు డు, మాధవుడు, పరమే శ్వరుడు, నీలకంఠ సోమయాజి, మహేంద్ర సూరి, శంకర వారియార్, రఘునాధ శిరోమణి, జ్యేష్ట దేవుడు, అచ్యుత పీషరటి, మునీశ్వరుడు, కమలా కరుడు, జగన్నాథ సామ్రాట్ తదితరులుబీ ఆధునిక యుగం సంబంధిత 1800లలో...రామచంద్ర లాల్, శ్రీనివాస రామానుజన్, ఎ.ఎ. కృష్ణస్వామి అయ్యంగార్, గణేష్ ప్రసాద్, తదితరులు గణిత శాస్త్ర అభివృద్ధికి విశేష కృషి చేసి తర్వాతి శాస్త్రవేత్తలకు మార్గదర్శ కులు అయినారు. అలా గణిత శాస్త్ర వివిధ అంశాలపై పరిశోధనలు చేసి భారత దేశ గణిత శాస్త్ర పరిశోధనా పితా మహునిగా పేరెన్నిక గన్నాడు గణేష్ ప్రసాద్.గణేష్ ప్రసాద్ (1876 %-% 1935) భారతీయ గణిత శాస్త్రవేత్త. ఆయన పొటెన్షియల్ సిద్ధాంతం, వాస్తవ చరరాశుల ప్రమేయాలు, ఫోరియర్ శ్రేణులు, ఉపరితల సిద్ధాంతం అనే గణిత విభాగాలలో ప్రత్యేకత పరిశోధనలు చేసిన మేధావి. ఆయన కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం, గొట్టిజెన్ విశ్వ విద్యాలయం లలో శిక్షణ పొందా డు. భారత దేశానికి తిరిగి వచ్చి దేశంలో గణిత పరిశోధనల సంస్కృతిని అభివృద్ధి చేసాడు. భారత దేశంలోని గణిత శాస్త్రజ్ఞులు గణేష్ ప్రసాద్ ను "భారత దేశ గణిత శాస్త్ర పరిశోధనా పితా మహుడు"గా కొనియాడారు. ఆయన భారత దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక విద్య అభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి కనవరచి అందుకు కృషి సల్పాడు. గణేష్ ప్రసాద్ 1876 నవంబరు 15 న ఉత్తర ప్రదేశ్ లోని బాలియాలో శ్రీవాస్తవ కాయస్థ కుటుంబం లో జన్మించాడు. అక్కడే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన ప్రారంభ విద్యను అభ్యసించాడు. 1891లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. అలహాబాద్‌లోని ముయిర్ సెంట్రల్ కాలేజీలో చదువు కున్నాడు, 1895లో గణితంలో ఫస్ట్ క్లాస్ ఆనర్‌లతో బీ ఏ డిగ్రీ పూర్తి చేశాడు. అలహాబాద్, కలకత్తా యూని వర్శిటీలలో డీ ఎస్సీ, ఎం ఏ డిగ్రీ తీసుకుని, తర్వాత అలహాబాద్ నందలి కాయస్థ పాఠశాలలో విద్యా బోధనకు శ్రీకారం చుట్టా డు. అలహాబాదులోని "మూయిర్ సెంట్రల్ కాలేజీ"లో కూడా విద్యా భోధన గావించాడు. తర్వాత ఉన్నత విద్య, పరిశోధనల కోసం కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయానికి వెళ్లాడు. కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం లో ఆయనకు ఇ.డబ్ల్యూ.హాబ్‌సన్, ఆండ్రూ పోర్సైథ్ వంటి గొప్ప గణీత శాస్త్రవేత్తలలో కలసి పనిచేసే అవ కాశం లభించింది. తర్వాత గౌటిజెన్ ప్రాంతానికి వెళ్ళి ప్రముఖ శాస్త్ర వేత్తలైన ఆర్నాల్డ్ సోమర్ ఫీల్డ్, డెవిడ్ హిల్బెర్ట్, జార్జి కాంటర్ వంటి వారితో కలసి పని చేసే అవకాశం కలిగింది. గౌటిజన్ లో ప్రసాద్ "ఆన్ ద కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ మేటర్ అండ్ ద అనలైటిక్ థీరీస్ ఆఫ్ హీట్" పై పరిశోధనా పత్రాన్ని ప్రచురించాడు.ఐదు సంవత్సరాలు విదేశాలలో గడిపిన అనంతరం , ప్రసాద్ 1904లో భారత దేశానికి తిరిగి రాగానే అలహాబాద్ లోని ముయిర్ సెంట్రల్ కాలేజీలో గణితశాస్త్ర అదనపు ప్రొఫెసర్‌గా నియమితు డయ్యాడు. అప్పటి బనారస్‌లోని క్వీన్స్ కాలేజీలో గణిత శాస్త్ర విభాగాధిపతి సుధార్కర్ ద్వివేది పదవీ విరమణ చేయడంతో డాక్టర్ ప్రసాద్ అక్కడికి పంప బడ్డాడు. అక్కడ గణితశాస్త్ర అధ్యాపకుడు ఆయన ఒక్కడే కావడంతో నాలుగు డిగ్రీ తరగతులకు ఆయనే బోధించాల్సి వచ్చింది. 1917లో బనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో గణితశాస్త్ర ప్రొఫెసర్‌గా బీ సెంట్రల్ హిందూ కళాశాల, బనారస్ గౌరవ ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. అక్కడ గణిత శాస్త్ర బోధనను సమూలంగా పునర్వ్యవస్థీకరించాడు. 1923లో కలకత్తాకు ఆహ్వానించ బడి, గణితశాస్త్ర ప్రొఫెసర్ గా. విధులు నిర్వర్తించాడు. 1935 మార్చి 9న ఆయన మరణించే వరకు ఈ పదవిలో కొనసాగాడు. 1924 లో గణేష్ ప్రసాద్ కలకత్తా గణిత సంఘానికి అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు. ఇండియన్ అసోషి యేషన్ ఫర్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ సైన్స్ కు ఉపాధ్యక్షు లుగా ఎన్నికైనాడు. ఆయన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ప్రస్తుతం ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ) వ్యవస్థాపక సభ్యుడు. ఆగ్రా యూనివర్సిటీ స్థాపకుల్లో ఆయన కూడా ఒకరు. ఆయన 11 పుస్తకాలను రచించారు. గణిత శాస్త్రంలో 50 పరిశోధనా పత్రాలను వ్రాసాడు. వివిధ విషయాలపై పనిచేశాడు. ఇందులో థియరీ ఆఫ్ పొటెన్షియ ల్స్, థియరీ ఆఫ్ ఫంక్షన్స్ ఆఫ్ ఎ రియల్ వేరియబుల్, ఫోరియర్ సిరీస్, థియరీ ఆఫ్ సర్ఫేస్ మొదలైనవి ఉన్నాయి. ఆయన విద్యార్థులలో దివంగత డాక్టర్ ఎ ఎన్ సింగ్, డాక్టర్ గోరఖ్ ప్రసాద్, డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, డాక్టర్ బి ఎన్ ప్రసాద్, డాక్టర్ ఎన్ జి శబ్దే, డాక్టర్ ఆర్ డి మిశ్రా వంటి వారు ఉన్నారు.డా. ప్రసాద్ హిందీ అంటే చాలా ఇష్టపడేవాడు. యూనివర్శిటీ క్లాసులలో హిందీని ఒక సబ్జెక్ట్‌గా పరిచయం చేయడంలో ఆయన కృషి మరిచి పోలేనిది. "పంతొమ్మి దవ శతాబ్దానికి చెందిన కొంత మంది గొప్ప గణిత శాస్త్రజ్ఞులు" అనే పేరుతో ఆయన తన పుస్తకం లోని మొదటి వాల్యూమ్‌ను హిందీలోకి అనువదించాడు.

## మహిళలు సాధించిన విజయాలతో రాష్ట్రం గర్విస్తుంది

పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నాగర్ కర్నూల్ మార్చి 08(వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సాధించిన విజయాలతో రాష్ట్రం గర్విస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మహిళా సాధికారత సాధనకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని చెప్పారు. మహిళలను అభివృద్ధిపథంలో నడిపించేందుకు పలు పథకాలు అమలుచేస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా కొత్త పాలసీకి ప్రభుత్వం రూపకల్పన చేసిందని చెప్పారు. మహిళలకు సమాన అవకాశాలు ఉండాలనే ఉద్దేశంతో వారి ఆర్థిక ఎదుగులదకు దోహదపడే కార్యక్రమాలను చేపడుతోందని వెల్లడించారు.

గ్రామీణ, పట్టణ మహిళలను, యువతులను, వృద్ధ మహిళలను ఒకే గొడుగు కిందకు చేర్చి, ఆర్థిక స్వాంతంత్ర్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ద్వారా వారిని శక్తివంతం చేయాలనే సంకల్పంతో కోటి మం

## శంభునిపల్లి గ్రామంలో మహిళ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తౌటం ఝాన్సీ రాణి**

కమలాపూర్ మార్చి 8 (వుదయం ప్రతినిధి) హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామంలో శనివారం రోజున ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో గుండె బాబు గారి ఆధ్వర్యంలో మహిళా గ్రామసభ ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ హాజరైనారు . ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి మరింత ముందుకెళ్లాలని స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు అదేవిదంగా రాబోయే చట్టసభలకు జరిగే ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలవుతున్నందుకు మహిళా సమాజం



చాలా సంతోషపడాలని తెలిపినారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఝాన్సీ రాణి గారిని మరియు మహిళా సమాఖ్య నాయకులను శాలువాలతో సన్మానించనైనది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సాహిత్ రెడ్డి ప్రోగ్రాం కన్సల్టెంట్ రాజేంద్ర మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ఆంజనేయ సీతారాముల ఆలయంలో సీసీ కెమెరాల ప్రారంబించిన ఎస్ ఐ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఫైళ్ల

యాదాద్రి భువనగిరి/మార్చ్ 08 వుదయం పతినిధి:- మోత్కూర్, లో సీసీ కెమెరాల ఏర్పాటు తో దొంగతనాలను నియంత్రించవచ్చని ,నేరాల నియంత్రణ కి ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటు కి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్ ఐ దొమ్మేటి నాగరాజు అన్నారు. మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎన్నారై ,రాపోలు సుదర్శన్



ఆర్థిక సహకారం రూ.31 వేల తో శ్రీ ఆంజనేయ,సీతారాముల ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఎస్ ఐ నాగరాజు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఫైళ్ల సోమిరెడ్డి,దాత తల్లి రాపోలు సుగుణమ్మ ల చేతుల మీదుగా ప్రారంభించారు.దాత సుదర్శన్ దాతృత్వం అభినందనీయమని ఎస్ ఐ కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు రాపోలు పరందాములు, శోభారాణి, ఆలయ కమిటీ ప్రతినిధులు దంతురి కృష్ణ, పల్లెర్ల వెంకన్న,మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు,అనంతుల అశోక్,మెంట నగేష్ ,బుంగపట్ల సుదర్శన్, శివ కుమార్ లు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల హక్కుల రక్షణ కోసం పోరాడాలి

యాదాద్రి భువనగిరి/మార్చ్ 08వదయం పతినిధి: మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సమావేశం జరిగింది. అనంతరం కొంపెల్లి ముత్తమ్మ మాట్లాడుతూ.సనాతన ధర్మాల పేరుతో అనాదిగా మహిళలపై అంక్షలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఆధునిక కాలంలో కూడ, కుల, లింగ వివక్షత, మూడనమ్మకాలు, అవిద్య, అనచారాలు కొనసాగడాన్ని నిరశిస్తూ మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికి కూడ స్వేచ్ఛ స్వాతంత్యాలకు ఆర్థిక సమానంత్వానికి నోచుకోని అబాగ్యుల కోసం మన వంతు కృషి చేయ్యాలని కోరారు. స్త్రీలకు ఓటు హక్కు, ఆస్థిహక్కు, కనీసం ఒంటి నిండా గుడ్డలు కట్టుకునే అర్హతలేక , అందరు తినగా మిగిలింది మాత్రమే తినాలనే నిబంధనల నుండి అన్ని రంగాల్లో శాసించే స్థాయికి మహిళలు ఏదిగారాంటే ఎందరో త్యాగాలు, బలిదానాల వల్ల మాత్రమే సాధించ బడ్డాయన్న విషయాన్ని మరచిపోవద్దని అన్నారు. కేంద్ర ప్రభుత్వ



మహిళా సంక్షేమ శాఖ మహిళల సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించినప్పుడే స్త్రీ సాధికారత, సమానత్వానికి పునాది పడుతుందని అన్నారు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చట్టం చేసిన పాలకులు డిలిమిటెషన్ పేరుతో వాయిదా వేస్తున్నారని, వెంటనే రిజర్వేషన్లు అమలు చెయ్యాలని ప్రభుత్వాలను డిమాండ్ చేసారు

ఈ కార్యక్రమంలో దడిపల్లి నవనీత, చింతకింది లక్ష్మి, వడ్డేపల్లి లక్ష్మి, గుండు కవిత, జెల్ల శాంతమ్మ, గంటెపాక నర్సమ్మ, వెండి కమలమ్మ, బొర్ర లక్ష్మి, దడిపల్లి మాదవి తదితరులు పాల్గొన్నారు..

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

సంగెం మార్చి08(వుదయం ప్రతినిధి): సంగెం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాసే విద్యార్థుల సౌకర్యార్థం విద్యార్థిని, విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, స్కేల్ పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగింది. అలాగే ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, రబ్బర్స్, పౌచులు, పెన్సిల్, స్కేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆప్ కనకదుర్గ ప్రెసిడెంట్ లయన్ సి. ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ తరపున సహాయం అందజేయడం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని



మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి లయన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ వారు విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవికి లయన్స్ క్లబ్ తరపున శాలువాతో



ఘనంగా సత్కరించడం జరిగింది.

అదేవిధంగా ప్రధానోపాధ్యాయురాలు లయన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ మెంబర్స్ కు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, లయన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ ప్రెసిడెంట్ లయన్ సి ఉమాదేవి, వైస్ ప్రెసిడెంట్ లయన్ బి. విజయలక్ష్మి, ఏ డి సి ఎస్ లయన్ బి. సులోచన, మొదటి ప్రెసిడెంటు లయన్ ఏ. వనజ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



దమ్మపేట, మార్చి08(వుదయం ప్రతినిధి): మహిళాశక్తి ద్వారా అశ్వారావుపేట నియోజకవర్గ మహిళల అభివృద్ధి కోసం వారు ఆర్థికంగా స్థిరపడాలనే సంకల్పంతో ప్రత్యేక పథకాలు ప్రవేశపెడుతున్నాం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మపేట జిల్లావరిషత్ ఉన్నతపాఠశాల అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపుకార్యాలయంలో నిర్వహించిన సమావేశాలలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ



మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు వేడుకలకు మాత్రమే పరిమితం కాదని మహిళల హక్కులను గుర్తిస్తూ వారు సాధించిన విజయాలను తెలియచేశారు

మహిళలు ఎంతో మార్పు చెందిన ఈ ఆధునిక ప్రపంచంలో కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ అభివృద్ధికి తమ పాత్ర పోషిస్తూ కేంద్రబిందువులుగా నిలుస్తున్నారన్నారు చరిత్రను పరిశీలిస్తే రాణి రుద్రమదేవి సావిత్రీబాయి పూలే ఇందిరాగాంధీ లాంటి అనేకమంది తమ ప్రతిభతో ధైర్యసాహసాలతో అంకితభావంతో ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొన్నారు నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం వారు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం అవ్వడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు రాబోయే రోజులలో మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేస్తుందని తెలిపారు మహిళలకు సమాన అవకాశాలు అందిసస్తూ ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు మహిళల భద్రతను పరిరక్షిస్తూ మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా జీవించే సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈసందర్భంగా తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల మహిళా కమిటీ సభ్యులను గ్రామ మహిళా కమిటీ సభ్యులను మహిళాఉద్యోగులు ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు

## అంబీర్ చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలి...

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, మార్చి 8,(వుదయం ప్రతినిధి ),పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబీర్ చెరువు పరిరక్షణకై చేపట్టవలసిన చర్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులు, నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పథకం కింద ఎన్నో చెరువులను అభివృద్ధిపరిచి మురుగునీరు కలవకుండా మురుగునీరు మళ్లింపు చర్యలు చేపట్టి సమీప కాలనీ వాసులకు ఉపయోగపడేలా చెరువులను అభివృద్ధి పరచామన్నారు. అదేవిధంగా అంబీర్ చెరువులో మురుగునీరు కలవకుండా మురుగునీరు మళ్లింపు చర్యలను చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 22వ డివిజన్ ఎన్ఆర్ఐ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులపై కాలనీవాసులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఇరిగేషన్ డిఈ నరేంద్ర, మున్సిపల్ డీఈ దాసయ్య, ఏఈ లక్ష్మీ నారాయణ, నాయకులు శ్రీకర్ గుప్తా, జశ్వంత్, సాంబశివారెడ్డి, శిల్ప, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

**: మాజీ మేయర్ నీలాగోపాల్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, మార్చి 8,(వుదయం ప్రతినిధి ),అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యదర్శి సబిత జలంధర్ రెడ్డి

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మార్చి 11న రెడ్డి జాగృతి వారి ఆద్వర్యంలో నిర్వహించే అంతర్జాతీయ రెడ్డి మహిళల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని నీలా గోపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ కేక్ కట్ చేసి సబితా రెడ్డికి కార్పొరేషన్ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన మహిళ పోలీసులు

జనగామ, మార్చి08(వుదయం ప్రతినిధి): జనగామ పోలీసు స్టేషన్ లో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళ పోలీసులుసంబరాలు జరుపుకున్నారు. పోలీసు ఉద్యోగం లో నిమగ్నమై అటు కుటుంబాన్ని, ఇటు ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వహిస్తూ 24 గంటల సేవలందిస్తున్న మహిళ పోలీసులను అభినందిస్తూసిఐ దామోదర్ రెడ్డి శాలువాతో సత్కరించారు.

## పెన్షనర్స్ భవన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.



కోదాడ టౌన్ మార్చి 8(వుదయం) అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో సంఘ మహిళా కార్యదర్శి భ్రమరాంబ అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ హోదాల్లో స్థిరపడిన మహిళలకు సంఘ అభివృద్ధి కోసం కృషి చేసిన మహిళలను గుర్తించి ఘనంగా సన్మానించారు.

కాగా ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పాల్గొని మాట్లాడారు.నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఆడ, మగా అనే వివక్ష చూపకుండా పెంచాలని అన్నారు.

ఓర్పు, సహనం మహిళలకు వరం లాంటిది అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయతలు చూపి పిల్లలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, మహిళలు చందా నిర్మల,లక్ష్మీ సామ్రాజ్యం, శోభారాణి,మణెమ్మ,అక్కమ్మ, మాధవి, విజయలక్ష్మి, వీరమని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



కుత్బుల్లాపూర్, మార్చి 8,(వుదయం ప్రతినిధి ),అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మహిళలు, వివిధ మహిళా సంఘాల మహిళా సభ్యులు నిజాంపేట్ మాజీ సర్పంచ్ ఎన్ ఎం సి మాజీ కార్పొరేటర్ కోలన్ తేజశ్రీ శ్రీనివాస్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సత్యవతి, సరిత, ధనలక్ష్మి, నవ్య దేవి, సత్యవతి, అరుణ కుమారి,

రమ (మెడిటేషన్ టీచర్), చిన్ని, వరలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## సివిల్ జడ్జి బి, భవానీని సత్కరించిన లైన్స్ క్లబ్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండల కేంద్రం లో గల కోర్ట్ ప్రాంగణం లో లైన్స్ క్లబ్ దమ్మపేట వారి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు లయన్స్ క్లబ్ అఫ్ దమ్మపేట, వారి ఆధ్వర్యంలో సేవ, ఉద్యోగ,విద్య రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు పుష్ప గుచ్చాలతో అభినందించి, శాలువాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.భవాని విచ్చేయటం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా సమాన హక్కులు, అవకాశాలను కల్పిస్తుంది వాటినన్నింటిని మహిళలు సద్వినియోగపరుచు కోవాలంటే చదువులో రాణించాలి, ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందడానికి ప్రణాళిక ప్రకారం పనిచేయాలి అన్నారు. మహిళలు ఎల్లప్పుడూ తమ కుటుంబ సంక్షేమం గురించి ఆలోచిస్తూ వారి వ్యక్తిగత ఆరోగ్యాన్ని విస్మరిస్తారు అని పేర్కొన్నారు. వారు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంతో పాటు సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందనే విషయాన్ని మహిళలు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిరోజూ మహిళలు వారి ఆరోగ్యం కోసం కనీసం ఒక గంట కేటాయించాలని అలాగే శారీరక, మానసిక దృఢత్వం కోసం వ్యాయామం, యోగా, ధ్యానం, నడకను అలవాటు చేసుకోవాలని, మంచి ఆహారం తినాలి అని, కుటుంబం నిలబడాలంటే మహిళలు అర్యోగ్యవంతులు గా ఉండాలి అని చెప్పారు. ఏ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న నాకు సమాచారం ఇస్తే నేను మీతో కలిసి పనిచేస్తాను అని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమానంతరం కోర్టు ప్రాంగణంలో మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలోదమ్మపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు అంకిత ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వారు చేసిన సేవలను తెలియజేశారు వాటిలో భాగంగా
జమేదార్ బంజర్ లో పిడుగు పడి మరణించిన ఇద్దరు పిల్లలకు ఆర్థిక సహాయం, అందించామని అదే విధంగా లచ్చాపురం గ్రామంలో నాల్గవ తరగతి చదువుతున్న పిల్లవాడు సెలవు రోజున ఉయ్యాల ఇరుకొన్ని చనిపోయిన కుర్రాడి కుటుంబం కి ఆర్థిక సహాయం అందించాం, అని అలాగే క్యాంప్లు పెట్టి కంటి పరీక్షలు ఆపరేషన్లు చేయిస్తున్నాం, లచ్చాపురం, తాళ్ళమడ ప్రాంతాల్లో వృద్దులకు చలి కాలంలో రగ్గులు పంచడం జరిగింది. మల్కారం హై స్కూల్ లో పదవ తరగతి చదివే పిల్లలకు సాయంత్రం అల్పాహారం కి సరిపడా ఆర్థిక సహాయము చేశాము.
చేయబోయేవి: కోర్టు ప్రాంగణంలో మంచినీటి కూలింగ్ ఫ్రిడ్జ్, సిమెంటు బల్లలు, ఫ్రీజర్(శవపేటిక) అందిస్తామని వారు తెలియజేశారు తదనంతరం
దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి బి.భవాని
మండల విద్యాదికారి కీసరి లక్ష్మి, మల్కారం స్కూల్ ప్రధానోపధ్యరాలు రేకుల మారెమ్మ,
దమ్మపేట పి .యచ్.సి సోమలత, కవిత,
దమ్మపేట కోర్టు అడ్వకేట్ అరుణ
ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన బోగిం సమ్మక్క
డాక్టర్ సీటు పొందిన కునుసోతు నందిని
కోర్టు ని శుభ్రంగా ఉంచుతున్న నలుగురు పారిశుధ్య కార్మికులు.
ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో
పైడి వెంకటేశ్వరరావు,దారా మల్లిఖార్జునరావు,
లైన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, కుమారి దంపతులు,
కన్వీనర్ దారా యుగంధర్, రోహిణి దంపతులు,
సెక్రటరీ రాసూరి వేణుగోపాల్, మహాలక్ష్మీ దంపతులు,
కక్కిరాల వెంకటేశ్వరావు, సరోజ దంపతులు,
పసుమర్తి రామభద్రం, కుసుమ దంపతులు
లైన్ మెంబర్ గొంది సంధ్యారాణి
మల్కారం మాజీ సర్పంచ్ రూప్ సింగ్ దంపతులు
మల్కారం సత్యసాయి భక్తులు వనపర్తి జానకమ్మ, కుమారి
పాకనాటి శ్రీను,బొగిం సత్యం,
తాటి ముత్యలరావు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అడ్వకేట్ మిత్రులు దమ్మ పేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# దేశ పాడి పరిశ్రమకు మహిళలే వెన్నెముక

## – హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి





హైదరాబాద్, మార్చి 8, 2025: దేశ పాడి పరిశ్రమకు మహిళలే వెన్నెముక అని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని హెరిటేజ్ ఫుడ్స్ ఘనంగా జరుపుకుంది. 1400 పైగా మహిళా ఫ్రాంచైజీలను, రైతులను సత్కరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారతను ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా రైతులు, మహిళా పారిశ్రామిక వేత్తలకు మద్దతు అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 3900 గ్రామ స్థాయి సేకరణ కేంద్రాల్లో 40 శాతం అంటే 1493 కేంద్రాలు మహిళలు నిర్వహిస్తున్నారన్నారు. మహిళా పాల ఉత్పత్తిదారులను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కంపెనీ సేకరిస్తున్న పాలలో మూడో వంతు అంటే దాదాపు 60,000 మంది మహిళా రైతుల నుంచి వస్తుందన్నారు. గ్రామీణ మహిళా రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు కంపెనీ రూ. 200 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టిందన్నారు. ఇది మహిళలు ఆర్థికంగా ఎదగడంలోనూ పాల వ్యాపారంలో ముందంజ వేయడంలోనూ సహాయపడుతుందని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి హెరిటేజ్ ఫుడ్స్ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలకు వ్యాపార నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలను హెరిటేజ్ ప్రొక్యూర్‌మెంట్ రిప్రజెంటేటివ్ నియమించడం ద్వారా పాల కొనుగోలు నెట్‌వర్క్‌లో నిర్ణయాధికారం కల్పిస్తున్నామన్నారు. 400 పైగా హెరిటేజ్ హ్యాపీనెస్ పాయింట్స్లో వందకు పైగా మహిళలు స్వతంత్రంగా వ్యాపారం నడుపుతున్నారని తెలిపారు. హెరిటేజ్ ఫుడ్స్‌లో మహిళలను ప్రోత్సహించటం మాత్రమే కాదని, నాయకత్వ స్థానాలకు తీసుకెళ్లేందుకు సాధికారత కల్పిస్తున్నామని చెప్పారు. ఆర్థిక స్వాతంత్ర్యం, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వానికి అవకాశం కల్పించడం ద్వారా దీర్ఘకాలిక మార్పును తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. మహిళలు విజయవంతం అయితే, కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తద్వారా సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం



కోదాడ టౌన్ మార్చి 8(వుదయం) అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యం లో ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో బ్రాంచ్ మేనేజర్ సంపూర్ణ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ బ్రాంచ్ పూర్తిగా మహిళా బ్యాంకు గా ఖాతాదారులకు సేవలందిస్తున్నదని మహిళా దినోత్సవం రోజున అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం తనకు ఎంతో సంతోషకరంగా ఉ ందన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లర్కు ప్రసన్న వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యమే సమాజ చైతన్యం: రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి



మధిర,మార్చి08(వుదయం ప్రతినిధి)మహిళలు చైతన్యం పొందినప్పుడే సమాజం చైతన్యవంతం అవుతుందని మధిర గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ భార్గవి అన్నారు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరలోని ఇండోర్ స్టేడియం నందు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగినేని హైమావతి మరియు నందూరి విజయ శ్రీ లతో కలసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు ముందుగా మహిళా ఉపాధ్యాయుల క్యారమ్స్ పోటీలను ప్రాంభించి, అనంతరం టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయురాలు కాజా సునీత అధ్యక్షతన జరిగిన సదస్సులో మహిళా రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ పూర్వకాలంలో మహిళలు కేవలం వంటగదికి మాత్రమే పరిమితమయ్యే వారని తదనంతరం మహాత్మ జ్యోతిబా పూలే వంటి వారి ఆదర్శాలను పునికి పుచ్చుకొని విద్యావంతులుగా మారి ఈనాడు అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని అన్నారు.. సమాజంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని కుటుంబ విషయాలను చక్కదిద్దుకుంటూనే ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు, నాణ్యమైన విద్యను బోధిస్తూ, సమాజంలో ఉన్నటువంటి లింగ వివక్షత, ఆడపిల్లల పట్ల లైంగిక దాడులు సమాజ వ్యతిరేక కార్యక్రమాలలో విద్యార్థులను చైతన్యం చేస్తూ భావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మహిళా ఉపాధ్యాయుల మీద ఉ ందని..మహిళలకు మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పించాలని ఆమె ఉపాధ్యాయులను కోరారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించటం శుభపరిణామమని అన్నారు.
ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ప్రముఖ గైనకాలజిస్ట్ రమా హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ పి.మనోరమారెడ్డి మహిళలు ఆరోగ్య విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా గైనిక్ సంబంధ వ్యాధులు- నివారణ చర్యలు తదితర విషయాలను గురించి వివరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు కేరమ్స్, షటిల్, టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్స్, స్పూన్ మార్బుల్ తదితర క్రీడలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మహిళ నాయకులు శ్రీమతి.. జీవీఎంఎస్ రాణి, డి కవిత, చెడే రాణి, వి నాగమణి, కృష్ణప్రియ,టీవీ రమాదేవి ,షేక్ హసీనా బేగం, శోభారాణి, సంధ్య లక్ష్మి, జే విజయ,శాంతి కుమారి, రమాదేవి, భూలక్ష్మి, విజయలక్ష్మి, స్వర్ణలత ,సుశీల, జ్యోతి, శివ పార్వతి, విజిత, పావని. హిమాంబి, ఎం. జ్యోతి , వై.స్వాతి. శ్రావణి, విజయలక్ష్మి. శిరీష, మొదలగువారు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## .... వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ

## మహిళా దినోత్సవం సందర్భంగా రూరల్ సిఐ రజిత రెడ్డికి అభినందనలు



కోదాడ టౌన్ మార్చి 8(వుదయం) మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శనివారం మహిళా దినోత్సవ పురస్కరించని టీఎన్జీవో నాన్ గెజిటెడ్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు నిత్యం సవాళ్లతో కూడుకున్న శాఖలో మహిళా ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. మహిళలు పోలీసు శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ఎదగాలన్నారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి మాట్లాడుతూ. మహిళలు లేకుంటే ఈ సృష్టి లేదని ఓర్పుకి నేర్పుకి మానవత్వానికి ఆదర్శం మహిళలే అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి చరవాణి ద్వారా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ జానిమియా, దున్న శ్యామ్, కోదాడ పట్టణ టిఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు, గడ్డం చిరంజీవి, సిహెచ్ పద్మ, కోశాధికారి రాధిక, కేంద్ర సంఘ సభ్యులు పోటు వెంకటేశ్వరరావు, టీఎన్జీవో ఇరిగేషన్ శాఖ జిల్లా అధ్యక్షులు భూపతి వెంకటయ్య కార్యదర్శి నందిపాటి రవి, వివిధ యూనిట్ల నుంచి సంఘ యొక్క సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## రాగమయి దయానంద్



సత్తుపల్లి/ వేంసూర్ మార్చ్ 8 (వుదయం ప్రతినిధి)వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో రూ 262.50లక్షల సి ఆర్ ఆర్ ఎస్ సి పి నిధులతో అంతర్గత సీసీ రోడ్లు మరియు డ్రైన్లు లకు శంకుస్థాపన చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి భరణి పాడు సొసైటీ చైర్మన్ కూరపాటి శ్రీనివాసరావు నాని మాజీ ఎంపిటిసి మందపాటి రాఘవరెడ్డి మాజీ సర్పంచ్ ఎండి ఫైజుద్దీన్ ఎంపీడీఓ రాజారావు పంచాయతీ రాజ్ ఏ ఈ సాయి, పంచాయతీ సెక్రెటరీ,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సాయుధ దళ పోలీస్ సిబ్బంది తో నిర్వహించిన దర్బార్ కార్యక్రమం

## జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్





గద్వాల మార్చి 8 (వుదయం ప్రతినిధి) పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు.జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయం లో సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, ఎం టి సెక్షన్ , ఎస్కార్ట్ , పి ఎస్ ఓ'%0%, బి డి టీమ్స్, డాగ్ స్క్వాడ్,సాయుధ సిబ్బంది తో (దర్బార్ ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో సాయుధ దళ పోలీస్ పాత్ర కీలకం అని, జిల్లా లో సాయుధ దళ పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. సిబ్బంది విధులను చక్కగా నిర్వహించడం తో పాటు ఆరోగ్యం,కుటుంబ సభ్యుల సంక్షేమం పై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం నిత్యం వ్యాయామం ,యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. సిబ్బందికి విధులలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకొని వారిపై వత్తిడి లేకుండా విధులు నిర్వహించేలా అధికారులకు ఎస్పి పలు ఆదేశాలు జారీ చేశారు. చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి ప్రజలలో పోలీస్ శాఖ కు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా కృషి చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, ఆర్ ఐ వెంకటేష్, సాయుధ దళ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్మాస్ కాంతయ్య

## ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం





లక్షెట్టిపేట, మార్చి 8 (వుదయం ప్రతినిధి): మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్మాస్ కాంతయ్య పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో శనివారం మహిళా దినోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన క్విజ్ పోటీలు, ఫుడ్ ఫెస్టివల్, ట్రెడిషనల్ షో, రన్నింగ్ చైర్స్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు చేసిన నృత్యాలు, సాంగ్స్ ఆకట్టుకున్నాయి. మదర్ టచ్ గేమ్ తల్లి బిడ్డల మధ్య ఆప్యాయతను తెలియజేసింది. ట్రెడిషనల్ షోలో సాంప్రదాయ వస్త్ర ప్రదర్శనలు మహిళలు భారతీయ సాంప్రదాయాన్ని గుర్తు చేశారు.అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్ల రమేష్, ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్, జిల్లా ఆర్యవైశ్య మహిళ అధ్యక్ష, కార్యదర్శులు నాగిశెట్టి జ్యోతి, రాయించు సాహితి, నాయకులు ఎలుగూరి వేణు, నల్మాస్ శ్రీనివాస్, గడ్డం వికాస్, పాలకుర్తి లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# హలో పద్మశాలి... చలో హైదరాబాద్... పోస్టర్ ఆవిష్కరణ



ఖానాపూర్,మార్చ్ 8(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం, హలో పద్మశాలి చలో హైదరాబాద్ పోస్టర్ ను జన్నారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు చెటిపెల్లి గంగయ్య ఆవిష్కరించారు. 17వ అఖిల భారత పద్మశాలి మహాసభలో ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభ ను ఆదివారం రోజున నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి పద్మశాలీలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చెటుపల్లి సత్యం,లశెట్టి సత్యనారాయణ, వాసాల శ్రీనివాస్,వాసాల నరేష్, వాసాల మహేష్, వాసాల బాలయ్య, గోనే వెంకటేష్, చాట్ల తిరుపతి,చాట్ల మల్లేష్ , ఒడ్డేపెల్లి లింగన్న, చెటుపల్లి లచ్చన్న, మచ్చ శ్రీను, కట్కం కోటేష్,దామనపల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ బ్లడ్ క్యాన్సర్ ట్రీట్మెంట్ కోసం 52800 వేలు ఆర్థిక సహాయం చేసిన సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం



గద్వాల మార్చి 8 (వుదయం ప్రతినిధి ) గద్వాల పట్టణ కేంద్రంకు చేందిన గౌతమ్ (14) తండ్రి సతీష్ గత కొంతకాలమ్ క్రితం చనిపోవడం జరిగింది. తల్లి పేరు స్రవంతి ఈమె ప్రైవేట్ టీచరుగా పని చేస్తుంది. అబ్బాయి గౌతమ్ కి బ్లడ్ క్యాన్సర్ సివియర్ స్టేజ్ లో ఉంది ఆపరేషన్ కోసం సుమారు నాలుగు లక్షల రూపాయలు ఖర్చువుతుందని డాక్టర్లు చెప్పడం జరిగింది. ప్రస్తుతం ఎం.ఎన్.జె హాస్పిటల్ లకిడికపూల్ హైదరాబాద్ నందు ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడు. తన హాస్పిటల్ ట్రీట్మెంట్ కోసం మా సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం ను రిక్వెస్ట్ చేయడంతొ హైదరాబాద్ లో గల హాస్పిటల్ కు వెళ్లి అబ్బాయిని పరామర్శించి టీమ్ తరుపున 52800/- రూపాయలు చెక్ ద్వారా అందజేయడం జరిగింది.

# సెల్ ఫోన్ కు బానిసలుగా కాకుండా చూడాలి



జన్నారం,మార్చ్ 8(వుదయం విలేకరి) విద్యార్థులు సెల్ ఫోన్ లకు బానిసలుగా కాకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ ప్రకాష్ బానోత్ అన్నారు. శనివారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో ఉన్న వివేకానంద పాఠశాలలో ఉపాధ్యాయులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలను బోధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సతీష్, ఇన్చార్జి తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ మార్చి 8(వుదయం ప్రతినిధి) కర్నూలు జిల్లా కేంద్రంలోని జరిగిన అలంపూరు మండలం కోనేరు గ్రామానికి చెందిన బొంతల ప్రసాద్ రెడ్డి కుమార్తెల వివాహ వేడుకకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వావిలాల రంగారేడ్డి, అర్ కిశోర్ శనివారం హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నారాయణఖేడ్, మార్చి08(వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో సాయి బాబా పంక్షన్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యుడు డాక్టర్ పి.సంజీవ్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి , డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియజేసిన మధిర మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం



మధిర,మార్చి08(వుదయం ప్రతినిధి)డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన మధిర మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ని హైదరాబాద్ ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ నేతృత్వంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ ,బానోత్ రమణా నాయక్ ,వేల్పుల చెంచు ,షేక్ షన్ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు తదితరులు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపి ఇచ్చిన పదవిని అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తామని తెలియజేసినారు.

# కుటుంబ పోషణకై ఆటో డ్రైవర్ గా మారిన మహిళ

నల్లగొండ, మార్చి08(వుదయం ప్రతినిధి): మహిళలు పురుషుల కంటే ఎందులోనూ తక్కువ కాదని పెద్దవూర మండలం బాసోని బావి తండాకు చెందిన రమావత్ మంగ అన్నారు. తన భర్త చనిపోయిన తర్వాత పిల్లలను పోషించుకోవడానికి ఆటో నడుపుతున్నానని ఆమె తెలిపారు. తాను సరదాకు నేర్చుకున్న ఆటో.. డ్రైవింగ్ తర్వాత తన కుటుంబ పోషణకు అక్కరకు వచ్చిందని శనివారం ఆమె తెలిపారు.

ప్రస్తుతం తాను నల్గొండలో ఉంటున్నానని ఎన్ని కష్టాలు ఎదురైనా మహిళలు కుంగిపోవద్దని ఆమె సూచించారు.

# దేవరకొండ నియోజకవర్గం స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి

దేవరకొండ, మార్చి08(వుదయం ప్రతినిధి): తవక్లాపూర్ గ్రామంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ కైవసం చేసుకునే దిశగా మీరు ముందుకు కదలాలని, అదేవిధంగా ప్రజాసంఘాలను బలోపేతం చేయాలని పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ శనివారం అన్నారు. ఈ సమావేశంలోనే నూతన సీపీఐ గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# అన్ని రంగాలలో మహిళల పాత్ర ఎంతో కీలకమైంది



%జన్నారం, మార్చ్ 8(వుదయం విలేకరి) అన్ని రంగాలలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జన్నారం పట్టణంలోని పోన్కల్ పంచాయతీలో ఏర్పాటు చేసిన మహిళా ప్రత్యేక గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో విద్య, సామాజిక రుగ్మతల నివారణ, గర్భిణీలు బాలింతలకు, పౌష్టికాహారం అందించడం, తదితర అంశాల విషయంలో మహిళా ఉద్యోగులు మహిళలు ఓర్పుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో రాహుల్, మాజీ జడ్పిటిసి పంకజ, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి,పలు శాఖల మహిళా ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

# మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





మధిర,మార్చి08(వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ దినోత్సవం ప్రధానంగా లింగ వివక్షను తగ్గించడానికి, మహిళల సాధికారతను పెంచడానికి, సమాన అవకాశాలను కల్పించడానికి, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా మహిళలను గౌరవిస్తూ, మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ మహిళలకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు రాజ్యలక్ష్మి ,దోర్నాల జ్యోతి,ఎం నిస్సహారిణి,నల్లపు స్వర్ణలత,వనవర్తి కళావతి,సన్నిధానం లక్ష్మీ నరసమ్మ, బాహటం వనిజ లను మధిర సేవా సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,మువ్వ రామకృష్ణ, జంగా నరసింహారెడ్డి,లింగంపల్లి అప్పారావు, చల్లా సత్యనారాయణ, కస్తాల సతీష్, వందనపు శ్రీనివాసరావు, సామినేని రామనాథం, చెడే రామకోటేశ్వరరావు, ఎస్కే ఖాదర్, షేక్ సైదా, షేక్ జహంగీర్, ఏలూరి దుర్గాప్రసాద్, పబ్బతి జగదీష్, దాచేపల్లి ముత్యాలు, నంబూరి మురళీకృష్ణ, చలువది చిన్న కృష్ణమూర్తి, కోన సుబ్బారావు, రిటైర్డ్ ఎంప్లాయ్ అబ్రహం,దొడ్డ శ్రీనివాసరావు, బాణాల శంకరాచారి, దాచేపల్లి రాము, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, ఒట్టే సైదులు,చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, వేముల నవీన్ కుమార్, బహటం శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ పని చేయాలి

మహబూబాబాద్ జిల్లా,మార్చి 08(వుదయం ప్రతినిధి ):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఇటీవల నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికలలో, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు,ప్రెస్ క్లబ్ బాధ్యులు నేడు కురవిలోని బాస్కర నిలయంలో, టీ.యు.డబ్ల్యూ.జె (ఐ.జే.యు) జిల్లా అధ్యక్షులు, చిత్తనూరి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి, వారిని శాలువాలు,బొకేలతో సత్కరించారు.

అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన ప్రెస్ క్లబ్ బాధ్యులను చిత్తనూరి శ్రీనివాస్ అభినందించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ, ప్రజా సమస్యలను బహిర్గతం చేస్తూ, బాధిత ప్రజల పక్షాన నిలుస్తూ, జర్నలిజం గౌరవాన్ని ఇనుమడింపజేసేలా బాధ్యతలు నిర్వర్తించాలని సూచిస్తూ. పలు సూచనలు సలహాలు చేశారు.

అనంతరం కురవి లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ గారితో కలిసి ,మరిపెడ ప్రెస్ క్లబ్ బాధ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడా నాగేందర్ మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడ్. శ్రీ కుమార్ , ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్ ,చింత వెంకన్న, బానోత్ ప్రవీణ్, గండి.నాగరాజు ప్రధాన కార్యదర్శి మహేందర్ , సహాయ కార్యదర్శి భాష్పంగు వెంకన్న, సిలువేరు.ఉపేందర్

కోశాధికారి డాక్టర్ డి ఎస్ రాజు, నిర్వహణ కార్యదర్శి బోడా శ్రీనివాస్,గౌరవ సభ్యులు అశోక్, షనావాజ్,సోమన్న ఈ సి మెంబర్స్ దేవరశెట్టి లక్ష్మీనారాయణ,సత్య శ్రీనివాస్ ,షేక్ యాకూబ్ పాషా, అఫ్జల్ ఖాన్,అలవాల ఉమేష్ మరియు గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్ఎంసి 4వ డివిజన్ లో ఉచిత హెల్త్ క్యాంపు...



కుత్బుల్లాపూర్, మార్చి 8,(వుదయం ప్రతినిధి ),మహిళా దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ లో జి. సురేంద్ర కుమార్ యాదవ్ వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించిన వారిని ప్రశంసిస్తూ అందరూ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని ఇలాంటి ప్రజా సేవలకు తమ మద్దత్తు యెల్ల వేళల ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వెల్ఫేర్ సభ్యులు యుగందర్ రెడ్డి, సుబ్బు, శివ, వెంకట్రావ్, చంద్ర, పవన్, మహమూద్, మహేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామారావు, తదితరులను అభినందించారు.

# స్త్రీ లేకపోతే సృష్టి లేదు...ప్రతి స్త్రీని గౌరవించాలి



బెల్లంపల్లి, మార్చి08 (వుదయం ప్రతినిధి)స్త్రీ లేకపోతే సృష్టి లేదు...ప్రతి స్త్రీని గౌరవించాలి అని తాండూరు సిఐ కుమారస్వామి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదరం పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళా అధికారులు, సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అమ్మగా, ఆలిగా, పోరాట జ్వాలవై, ఆశయాల బాటవై, ఈసృష్టికి మూలమై, మానవుడి మనుగడకు ప్రాణమై, అన్నిట్ల సగభాగమై, ఆధరణై, అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారుకార్యక్రమంలో ఎస్ఐ సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చేందాలి...

: కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.



కుత్బుల్లాపూర్, మార్చి 8,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అప్పుడే సమాజాభివృద్ధి, దేశాభివృద్ధి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి, రాష్ట్ర సెక్రటరీ రఫియా బేగమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు ఎండి జాకీర్, మహిళ అధ్యక్షురాలు సుజాత, జెస్సి, ఆగమయ్య, రేణుక రెడ్డి, అశ్విని, మాధవి రెడ్డి, హైమావతి, జ్యోతి, లతా, సంగీత, మమత, ఈశ్వర్, నాగార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ క్యాతన్ పల్లి కమిటీ రద్దు



రామకృష్ణపూర్/మార్చి 08(వుదయం ప్రతినిధి) ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి కమిటీ ఫిబ్రవరితో కాలపరిమితి ముగియడంతో ఆ కమిటీనీ రద్దు చేస్తున్నట్లు కమిటీ ముఖ్య సలహాదారు ఈదునూరి సారంగరావు తెలిపారు. సంవత్సర కాలంగా కమిటీని ఏకతాటిపై నడిపించిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులకు వారి సేవలను గుర్తించి సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కమిటీని ముందుకు కొనసాగే విధంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పివిస్టీలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు అయ్యేంతవరకు సలహాదారు ఆధ్వర్యంలో అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో కన్వీనర్ గా ఈదునూరి సారంగారావు, సభ్యులుగా అరేల్లి గోపికృష్ణ, నాంపల్లి గట్టయ్య,బండ అమర్నాథ్ రెడ్డి, ఎన్.శ్రీనాథ్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఏర్పాటు అయ్యేవరకు ఈ కమిటీ కొనసాగుతుందని, అప్పటి వరకు ప్రతి సభ్యుడు సహకరించాలని సభ్యులు కోరారు.

# మహిళ దినోత్సవ శుభాకాంక్షలు మాజి సర్పంచ్ సావిత్రి సాయిలు



హైదరాబాద్,మార్చి08(వుదయం ప్రతినిధి): అమ్మగా మనకు జన్మనిచ్చి అక్కగాచెల్లిగా ప్రేమను పంచి, భార్యగా తన జీవితాన్నే ధారపోసి, బిడ్డగా అనురాగం పంచుతూ. వివిధ వృత్తులలో, వివిధరంగాలలో రాణిస్తున్న మహిళామణులందరికీ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ సావిత్రి సాయిలు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

# బ్రిడ్జి నిర్మాణంతో తీరనున్న ప్రజల కష్టాలు



నడికూడ, మార్చి 8 (వుదయం ప్రతినిధి): గ్రామాల మధ్య ఉన్న చిన్న చిన్న కాలువలే వర్షాకాలం పెద్ద సమస్యలకు కారణమవుతున్నాయి. నిత్యం రాకపోకలు సాగించే క్రమంలో ప్రజలు వర్షాకాలంలో ప్రమాదాల భారిన పడుతుండేవారు. ఇప్పుడిక ఆ సమస్య తీరినట్లే నడికూడ మండల కేంద్రం నుంచి గొల్లపల్లి మధ్యలో చిన్న కాలువ వద్ద ప్రజలు తరుచుగా ప్రమాదాలకు గురయ్యేవారు. వెంకటయ్య చెరువు నుంచి వచ్చే వరద నీటితో లోలెవల్ బ్రిడ్జి మునిగిపోవడంతో నడికూడ నుంచి గొల్లపల్లి, ధర్మా రం మీదుగా వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలకు ప్రజల రాకపో కలు నిలిచిపోయేవి. దీంతో ప్రజలు పరకాల నుంచి చుట్టూ తిరిగి వెళ్లవలసి వచ్చేది. అలాగే మండలంలోని ధర్మారం, రామకృష్ణాపురం, కంఠాత్మకూర్, సర్వాపూర్, కౌకొండ గ్రామాల ప్రజలు మండల కేంద్రంలోని రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల పనుల కోసం పరకాల నుంచి ఆదనంగా 15కిలోమీటర్లు తిరిగి నడికూడకు రావలసి వచ్చేది. చాలా కాలం నుంచి ప్రజలు సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వాలకు విన్నవించినా కార్యరూపం దాల్చలేదు. గత ప్రభుత్వం హయాంలో కొలిక్కివచ్చి నిధులు మంజూరు అయి నప్పటికీ టెండర్ ప్రక్రియ పూర్తి కాకపోవడం, ఎన్నికల కారణంగా రూపాంతరం చెందలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సుమారు 2కోట్ల 70 లక్షల వ్యయంతో నూతన బ్రిడ్జి పనులకు శ్రీకారం చుట్టడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే 20 ఫీట్ల లోతులో పిల్లర్స్ నిర్మాణం చేశారు. మరో కొద్ది నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# గోదావరి జలాల రాకతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు: కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు



అన్నపురెడ్డిపల్లి మార్చి 8 :(వుదయం ప్రతినిధి) అశ్వారావుపేట నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్ట్ కాలువ ద్వారా అన్ని మండలాల్లోగల గ్రామ రైతులు వరి, మరియు ఆరుతడి పంటలకు గత నాలుగు రోజులు నుండి సీతారామ కెనాల్ లో నుంచి నీళ్ళు పుష్కలంగా పారుతున్నాయి సదరు రైతులు మోటర్లు, ఇంజన్ల ద్వారా వారి పంట పొలాలకు నీళ్ళు పెట్టుకుంటు సంతోషంతో కాలువలో పారుతున్న గోదావరి జలాలకు పూజలు చేస్తూ వారి ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. అదేవిధంగా ములకలపల్లి మండలం రామచంద్రపురం గ్రామ ప్రజలతోపాటు పలువురు మహిళలు గోదావరి జలాలను తీసుకుని విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి అభిషేకించడానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. అన్ని గ్రామాల్లో రైతులు గత నాలుగు రోజులు నుండి ఎంతో సంతోషంగా గోదావరి జలాలను చూడటానికి పెద్ద ఎత్తుగా వెళుతున్నారు. గోదావరి జలాలు కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఎంతో శ్రమించి రైతులకు నీళ్ళు అందించడంతో ప్రతిపక్ష రాజకీయ నాయకులకు ఏమి చేయాలో పాలు పోక సందిగ్ధ అవస్థలో రైతులను మరియు కొంతమంది సొంత పార్టీ నాయకులను రైతులుగా చేర్చి వారితో అవాకులు చవాకులు పేలుస్తూ ప్రజలను మరోసారి మభ్యపెట్టి రాజకీయ లబ్ధి కోసం కల్లబొల్లి మాటలు చెప్తూ అన్ని మేమే చేశాం అని తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు, ప్రజలు, రైతులు మీ కళ్ళబొల్లి మాటలు నమ్మే స్థితిలో లేరు అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లేని సమస్య ఒక గ్రామానికొ ఒక నియోజకవర్గానికో రాదు. అని గుర్తుంచుకోవాలి. గోదావరి జలాలు ఎక్కడకి పోవాలి అన్నా మన మండలం దాటి పోవాలి అని కొంత మంది గుర్తుంచుకోవాలి, రానున్న కాలంలో అన్ని గ్రామాల్లో వున్న చెరువులు, కుంటలు కూడా ఎండాకాలం, వర్షాకాలం అనే తేడా లేకుండా నిండు కుండలా నీళ్ళు నిల్వ వుంటాయి..

# బిఆరెస్ సాయం వల్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు



కొండపాక ప్రతినిధి మార్చ్ 8 మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బిఆరెస్ కలిసి అంట కాగాయి అన్నారు కాంగ్రెస్ యువజన నాయకులు. శనివారం రోజు వెలికట్ట అడ్డ రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల బాబు, ఉపాధ్యక్షులు మేరుగు ప్రభాస్, ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు త్రినేష్ తో కలిసి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆరెస్ పార్టీ బీజేపీ గెలుపుకు ఎందుకు సహకరించిందో అందరికి తెలుసు అన్నారు. కవిత, కేటీఆర్ ఇద్దరు ఇబ్బందుల పాలు కాకుండాఉండాలంటే బీజేపీ తో లోపాయకారి కారి ఒప్పందం ఒక్కటే మార్గం అని, అసలు ఎమ్మెల్సీ గా పోటీ చేసేందుకు కూడా మీ పార్టీ లో అర్హులు లేరా అని ప్రశ్నించారు. కళ్ళు మూసుకుని పిల్లి పాలు తాగిన చందంగా మీరూ వ్యవహారిస్తున్నారు అని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అనే నిజాన్ని తెలుసుకుని మెలగాల్లాన్నారు. పదవుల కోసం బీజేపీ, బీఆర్ఎస్ సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు కచ్చితంగా గెలుచుకుంటుందనిఆశభావం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడు అని, ఆయన ఆధ్వర్యంలో రాష్టం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల యూవజన నాయకులు బట్ట నరేష్, బడెకోలు నరేష్, ర్యగాళ్ల మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం



జనవరి 8 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండల కేంద్రం లొ వాసవి భవన్ నందు వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు గ్రామ పంచాయతి పారిశుద్ధ్య కార్మికులను , అంగనవాడి టీచర్స్, స్టాఫ్ నర్సు లు ఎ న్ మ్ లకు మరియు గీతంజలి స్కూల్లో టీచర్స్ కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం కీ ముఖ్య అతిధి గా హాజరై న వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ కో ఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అదేవిధంగా ప్రతి మహిళ ఆరోగ్యంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అన్నారు మహిళలు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని అని అన్నారు ఈ కార్యక్రమం లొ వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, ప్రదీప్, వినోద్, జగదీష్, పోసి, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా



యాదాద్రి భువనగిరి/ మార్చ్ 08 వుదయం పతినిధి:- మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సుదరయ్య కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మాట్లాడుతూ మహిళా సాధికారత ఆర్థిక స్వాలంబన కోసం పెద్ద పీట వేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు మహిళా హక్కులను మహిళా చట్టాలను రక్షించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు . మహిళా సాధికారత అంటే మహిళా దినోత్సవం రోజున మహిళలను సన్మానించడం కాదని, మహిళా హక్కులను కాపాడి మహిళలకు పని కల్పించి వారి ఆర్థిక స్థితిగతులు మార్చి ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయడమే మహిళా సాధికారత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం గుడిపూడి నారాయణమ్మకు, ఎండి ఉషన్ బి కి సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, రాచకొండరాములమ్మ, కూరెల్ల నర్సింహా, కృష్ణారెడ్డి మెతుకు అంజయ్య, గుండు లక్ష్మి అలివేల సావిత్రమ్మ శోభ, పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలను తెలుసుకోవాలి.......

**ఎస్వీ విద్యాసంస్థల డైరెక్టర్ ముత్తినేని సంధ్యారాణి**



కోదాడ టౌన్ మార్చి 8(వుదయం) కోదాడ పట్టణం లోని ఎస్ వి హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీ విద్యాసంస్థల డైరెక్టర్ ముత్తినేని సంధ్యారాణి పాల్గొని మాట్లాడుతూ మహిళలు అని రంగాల్లో రాణించాలని అన్నారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, తల్లిదండ్రులు పిల్లలను పెంచే విషయంలో ఆడ మగ అనే వివక్ష చూపకుండా పెంచాలని అన్నారు. ఓర్పు సహనం మహిళలకు వరం లాంటిదని అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ప్రేమ ఆప్యాయతలు చూపి పిల్లలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆటలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలు దివ్య శిరీషలకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందించారు .
అతిధులను శాలువా మొమెంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వల్లి పద్మ, అతిధులు భ్రమరాంబ, రమాదేవి,మధురవాణి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్**

అలంపూర్ మార్చి 8 (వుదయం ప్రతినిధి) ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పార్టీ కార్యాలయం లో ఆశావర్కర్స్ రామేశ్వరి (టీచర్స్ కాలనీ) ని, సరళ (నరసింహ కాలనీ) ని, ఐజ మున్సిపాలిటీ శానిటరీ సిబ్బంది నాగమణిని, చిట్టెమ్మని పూలమాలలతో సత్కరించి చీరలు అందించి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ మాట్లాడుతూ మహిళలు ఎక్కడైతే పూజింపబడుతారో, అక్కడ దేవతలు కొలువైవుంటారు. తద్వారా ఆ దేశం బాగుంటుంది, ఆ సమాజం బాగుంటుంది. స్త్రీ లేకపోతే జననం లేదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధు మాస్టర్ మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇల్లు పెన్షన్లు ఇవ్వాల్సిందే: మడుపల్లి గోపాలరావు



మధిర,మార్చి08(వుదయం ప్రతినిధి) పార్టీ మధిర మండల, పట్టణ కమిటీల సమావేశం ఓట్ల శంకర్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ అర్హులందరికీ ఇల్లు రేషన్ కార్డులు పెన్షన్లు అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యలను పట్టనట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. గ్రామాలలో ఇల్లు లేని పేదలు తమకు ఈ ప్రభుత్వంలోనైనా ఇల్లు వస్తుందని ఆశతో ఎదురు చూడగా ప్రభుత్వం ప్రకటించిన అర్హుల లిస్టులను తప్పులు తడకగా ఎంపిక చేస్తూ అర్హుల కంటే అనర్హులను ఎంపిక చేస్తూ గ్రామ సభలు నందు ప్రజా ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కారణమైందని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ స్థానిక బోడేపూడి భవన్ నందు సిపిఎం ఎలాంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా ఇల్లు రేషన్ కార్డులు పెన్షన్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర మున్సిపాలిటీలో ఉపాధి హామీ పని కల్పించి మున్సిపాలిటీలోని పేద ప్రజలకు ఇందిరమ్మ భరోసా నెలకు 12 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మందా సైదులు, పడకంటి మురళి, పాపినేని రామ నరసయ్య, షేక్ ఉద్దండ్ సాహెబ్, గౌడరాజు ధనలక్ష్మి, చేయకండి వెంకాయమ్మ, బాజినేని వెంకట నరసయ్య, అంకె శివయ్య, పుచ్చకాయల కిషోర్, మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ అక్షర లో ఘనంగా స్త్రీ మూర్తి దినోత్సవం

ముధోల్, మార్చ్8 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ అక్షర పాఠశాలలో స్త్రీ మూర్తి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మేము సైతం అంటూ అన్ని రంగాలలోనూ దూసుకెళ్తున్న స్త్రీ మూర్తులకు పాఠశాల యాజమాన్యం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాలలో రాణిస్తూ ప్రతి దశలోనూ ఆమె పుట్టినప్పటి నుంచి ఓ కూతురిగా, ఓ సోదరిగా, స్నేహితురాలిగా, ఆపై భార్యగా, చెల్లిగా, తల్లిగా, చిన్నమ్మ, పెద్దమ్మ, అత్త, నానమ్మ, అమ్మమ్మ ఇలా ఎన్నో దశలలో ప్రేమను పంచుతు తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అంతేకాకుండా కుటుంబ బాధ్యతలు మోస్తూ సమాజంలో అనేక రంగాలలో ఉద్యోగాలు చేస్తూ మహిళ ప్రత్యేకతను చాటుతున్నారు. అందుకే స్త్రీ లేకపోతే అసలు జననమే లేదు, స్త్రీ ,లేకపోతే గమనమే లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. అందుకే యత్ర నార్యంతు పూజ్యతే రమంతే తత్ర దేవత. కావున మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు అని అన్నారు. మహిళ ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.




ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోషకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కిట్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందజేత..



రాయపర్తి మార్చి 8( వుదయం ప్రతినిధి ):మండలం కొండూరు గ్రామంలో యువత క్రికెట్ కిట్ కావాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి క్రికెట్ స్పోర్ట్స్ మెటీరియల్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాసరెడ్డి యువతకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో యువత మానసిక శారీరక ఆరోగ్యం కోసం క్రీడల్లో పాల్గొని యువత చెడు మార్గాల్లో నడవకుండా ఉండాలని యువతను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి , మాజీ జెడ్పిటిసి రంగ కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పార్టీ ముఖ్య నాయకులు దేశబోయిన ఉపేందర్, గబ్బేట యాకయ్య, శాస్త్రీబోయిన యాకయ్య, ల్యాధాల ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన భద్రత, వ్యక్తిగత సిబ్బంది

నాంపల్లి, మార్చి08(వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్ ప్రజా భవన్లోని మంత్రి సీతక్క నివాసంలో భద్రతా మరియు వ్యక్తిగత సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మహిళల హక్కులు, సాధికారత ప్రాధాన్యతను గుర్తుచేశారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## బిల్లులు చెల్లించకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం

ఖైరతాబాద్, మార్చి08(వుదయం ప్రతినిధి): పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని తెలంగాణ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హెచ్చరించింది. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో అధ్యక్షుడు దర్శనాల శంకరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినా బిల్లులు చెల్లించకపోవడం మోసమని అన్నారు. ఈ నెల 20లోగా నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త నిరసనలు, అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# మహాదేవపూర్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న మంత్రికి కృతజ్ఞతలు



జయశంకర్ భూపాలపల్లి మార్చి 08(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిధులు మంజూరు చేయిస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి శాశ్వత అగ్నిమాపక కేంద్రం,మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి కోటి ఐదు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసి శాశ్వత అగ్నిమాపక కేంద్రానికి 18 మంది శాశ్వత సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాలు ఏర్పడినప్పుడు త్వరగా సహాయక చర్యలు చేపట్టి భారీ నష్టాన్ని నివారించడానికి జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మండలం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మండల ప్రజల ఆకాంక్షలను తీరుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఉపాధి అవకాశాలు కలించే దిశగా ఆలోచిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు

# కాజీపేట డివిజన్ చేసి,కొత్త రైల్వే లైన్లను మంజూరి చేయాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- మంత్రుల బృందంతో కలిసి కేంద్రమంత్రి అశ్విని వైష్ణవును కలిసిన కోమటిరెడ్డి
- కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి
- కొత్త రైల్వే లైనులు పునరుద్ధరించాలి
- మామునూరు ఎయిర్పోర్ట్ మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వం విజయం
- రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ రింగ్ రైల్వే లైన్ ను నిర్మించాలి
- మంత్రుల విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

నల్గొండ మార్చి 08(ప్రుదయం ప్రతినిధి): తెలంగాణలో కొత్త రైల్వే లైన్ల మంజూరు %డ% కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు పై రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క) భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్యలు, శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టులో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కలిసి విన్నవించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మా మంత్రులు,ఎంపీల బృందం కలిసినట్లు వివరించారు. రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్లను మంజూరు చేయడంతో పాటు,వాటిని పూర్తిగా రైల్వే నిధులతో నిర్మించేలా సహకరించాలని,కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం కాజీపేటలో కొనసాగుతున్న రైల్వే మ్యాన్ ఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను వేగవంతం చేసి ప్రారంభించేలా చూడగలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమైన కాజీపేట రైల్వే డివిజన్ తెలంగాణ రెండో అతిపెద్ద నగరం వరంగల్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని,ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు చేసింది. దీంతో దక్షిణ మధ్య రైల్వే క్రింద సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ వంటి 3 జోన్లు మాత్రమే ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులకు, గూడ్స్ కి సమర్ధవంతమైన రైల్వే నెట్ వర్క్ ఆపరేషన్స్, మెయింటెనెన్స్ ను చేసేందుకు కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని, అత్యధిక ప్రయాణీకుల ట్రాఫిక్‌తో పాటు, సరుకు రవాణా చేస్తున్న కాజీపేట ను డివిజన్‌గా చేస్తే.. గుంటూరు మరియు హైదరాబాద్



డివిజన్‌ల కంటే ఎక్కువ ఆదాయం ఆర్జిస్తుందని లేఖలో వివరించినట్లు ఆయన తెలిపారు. అంతేకాదు, వరంగల్ చుట్టూ నిర్మిస్తున్న రింగ్ రోడ్డు నిర్మాణం చుట్టు రింగ్ రైల్ ను నిర్మిస్తామనీ సానుకూలత వ్యక్తం చేశారు. అంతేకాదు, వికారాబాద్-కృష్ణ లైన్ దక్షిణ తెలంగాణలో వెనకబడిన పరిగి, కొడంగల్,టేకల్ కోడే, నారాయణ్‌పేట మక్తల్ వంటి పట్టణాలను కలుపుతుందని, తాండూరు పట్టణం చుట్టూ ఉన్న సిమెంట్ పరిశ్రమలతో పాటు.. భవిష్యత్తులో రాబోయే పరిశ్రమలకు కూడా అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని, ఆర్థికంగా ఇబ్బంది లేని ఈ రైల్వే లైన్ ను నిర్మిస్తే సరుకు రవాణా మార్గంగా ఉపయోగకరంగా ఉండబోతున్నందున. దీన్ని ప్రధానమంత్రి గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ లో పరిగణంలోకి తీసుకొని నిర్మిస్తే రైల్వే శాఖకు తెలంగాణ ప్రజలకు అనేక ప్రయోజనాలను కలిగిస్తుందని లేఖలో వివరించినట్లు తెలిపారు. గద్వాల్-డోర్నకల్ రైల్వే లైన్ ఫైనల్ లొకేషన్ సర్వేపై స్థానికుల అభిప్రాయాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన చిన్న,సన్నకారు రైతులు నివసించే కూసుమంచి మీదుగా వెళ్తున్న ఈ గద్వాల్ %-% డోర్నకల్ రైల్వే లైన్ ఫైనల్ లొకేషన్ సర్వే పై ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని. ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ అత్యధిక జనాభా కలిగిన స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ క్రింద నోటిఫై చేయబడిన పట్టణ ప్రాంతం నుంచి వెళ్తుందని, ఇదే రైల్వే లైన్ ప్రాంతంలో భారతదేశంలోని అతిపెద్ద బుద్ధ స్తూపం,సైబీరియన్ పక్షులు వలస వచ్చే ఆవాస ప్రాంతాలు పాలేరు రిజర్వాయర్ ను పునరుద్ధరిస్తున్న ప్రాంతంకూడా ఉందని, ఇక్కడ భూసేకరణకు ఎకరాకు రూ. 1 కోటి నుంచి 4 కోట్ల వరకు రైతులకు చెల్లించాల్సిన రావడం ప్రాజెక్టుకు ఆర్థిక భారంగా మారుతుందనే విషయాన్ని వారికి వివరిస్తూ.. ఈ రైల్వే లైన్ ను వయా కూసుమంచి నుంచి కాకుండా ప్రత్యామ్నాయ మార్గం డోర్నకల్ నుంచి గద్వాల్ వరకు వయా వెన్నారం, మన్నెగూడెం, అభిపాలెం, మరిపెడ మరియు మోతే ద్వారా వెళ్లేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సెమి అర్బన్ బెల్ట్ ను ఏర్పాటు చేయడానికి హైదరాబాద్ నగరం చుట్టూ 370 కి.మీ పొడవైన రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతోందని. ఈ రీజినల్ రింగ్ రోడ్డు చుట్టు రైల్ ను నిర్మిస్తే రాష్ట్రంలో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల మధ్య సామాజిక అనుసంధానం, ఆర్థిక తోడ్పాటును కలిగిస్తుంది. భారీ ఉపాధి అవకాశాలను కల్పించే ఈ ప్రాజెక్ట్ వలన గ్రామీణ పేదరికం తగ్గుతుంది మరియు పారిశ్రామిక వృద్ధికి మార్గం సుగమం అవుతుందనే విషయాన్ని వారికి తెలిపినట్లు ఆయన తెలిపారు. వీటితో పాటు, కల్వకుర్తి నుండి మాచర్ల - 120 కి.మీ, డోర్నకల్ నుండి మిర్యాలగూడ - 97 కి.మీ , మెదక్ వద్ద నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ డ్రైపోర్ట్ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని బందర్ పోర్టు వరకు - 461 కి.మీ (సుమారు), పాండురంగాపురం నుంచి భద్రాచలం - 16 కి.మీ వంటి కొత్త రైల్వే లైన్లకు మంజూరీలు ఇచ్చి రైల్వే నిధులతో నిర్మించాలని కోరారు. ఈ కొత్త రైల్వే లైన్లు మంజూరు వల్ల రాష్ట్రంలోని వెనుకబడిన మారుమూల ప్రాంతాలలో నివసించే ప్రజల సామాజిక-ఆర్థిక అభివృద్ధి మరియు పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి వివరించారు. ఉమ్మడి నల్గొండ, జిల్లాలో పలు రైల్వే లెవెల్ క్రాసింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని.. ఈ ప్రమాదాలను నివారించేందుకు రైల్వే శాఖ ఆధ్వర్యంలో పూర్తి రైల్వే నిధులతో ఆర్ఓబిలను మంజూరు చేయాలని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి అభ్యర్థన లేఖను అందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. రైల్వే రాకపోకల సమయంలో గేట్లు మూసివేయడం వల్ల ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో పాటు, ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలు పోతున్నాయని విషయాన్ని వివరించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు.. ఇప్పటికే ఉన్న లెవెల్ క్రాసింగ్ స్థానంలో రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (%=నాదీ%లు) నిర్మించాలని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి విన్నవించారు. వాటి వివరాలు. కాజీపేట కొత్త డివిజన్ ఏర్పాటు, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు వేగవంతం చేయడంపై కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలత వ్యక్తం చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఎన్నికలు లేవని, బీజేపీ ఎంపీలు, కేంద్రమంత్రులంతా రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాల్లో ఒక్క అడుగుపడని మామునూర్ ఎయిర్ పోర్టు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎలా సాధ్యం అయ్యిందని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారు.

# ప్రతి పురుషుని విజయం వెనుక స్త్రీ పాత్ర చాలా ముఖ్యం



బెల్లంపల్లి, మార్చి08 (ప్రుదయం ప్రతినిధి) తాండూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పీఆర్టియు టీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి మల్లేశం, పీఆర్టియు తాండూర్ మండల అధ్యక్షులు సంజరం శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలన్నారు. పీఆర్టియు టీఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ స్త్రీలు వివిధ రంగాలలో సాధించిన విజయాలను గురించి తెలియజేస్తూ వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. అమ్మను పూజించు, భార్యను ప్రేమించు, సోదరిని దీవించు, ముఖ్యంగా మహిళను గౌరవించు అని ప్రతి పురుషుని విజయం వెనుక స్త్రీ పాత్ర చాలా ముఖ్యమని ఉన్నతమైనదని స్త్రీలను కొనియాడారు. పురుషుడు శారీరకంగా బలవంతుడైతే స్త్రీ మానసికంగా చాలా దృఢంగా ఉంటారని ఆయన తెలియజేశారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు పాటలు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు శాలువాలు మెమొంటోలతో సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గం శ్రీనివాస్, పీఆర్టియు నాయకులు జయప్రద, మాసాడి శ్రీరాములు, గుంటి వెంకటేశ్వర్లు, అజీముద్దీన్, శైలజ, భరత్, మహిళా ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

### ఓరుగల్లు మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

### సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం డాక్టర్ ప్రియ భారతి



వరంగల్ వెస్ట్ మార్చి 08 (ప్రుదయం విలేఖరి ) సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం అని డాక్టర్ ప్రియ భారతి అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓరుగల్లు మహిళా మండలి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రియ భారతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ అభివృద్ధి లో అతివల పాత్ర కీలకమని మహిళల ఆరోగ్యం ముఖ్యం అని తెలిపారు. మహిళలు నిత్యం కుటుంబ పనుల,ఉద్యోగ వ్యవహారాలలో పడి తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు తెలిపారు. అనంతరం ఓరుగల్లు మహిళా మండలి అధ్యక్షురాలు బొల్ల సుజాత ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ప్రియ భారతి ని శాలువా,మొమెంటో తో సత్కరించారు. వరంగల్ కి విచ్చేసి ఎంతో మంది పేషెంట్లకు మేలు చేస్తున్నటువంటి ప్రియ భారతి ని పుష్పగుచ్ఛం తో అందరూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ఠ డయాగ్నస్టిక్ సెంటర్ సిబ్బంది,వెంకటేష్, లక్ష్మణ్, క్రాంతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# రబింద్రా లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు



ముధోల్, మార్చి8 (ప్రుదయం ప్రతినిధి) ముధోల్లోని రబింద్రా పాఠశాలలో పదవ తరగతి వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ పార్టీని తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనోరమ చారిటేబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. నాగేష్ , సెక్రెటరీ ముధోల్ నియోజక వర్గం ఇంచార్జ్, ప్రభుత్వ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీమతి వందన, ప్రభుత్వ ఉపాధ్యాయులు బోసి నగేష్ హాజరయ్యారు. విద్యార్థులకు చక్కని విషయాలను అందించారు. జీవిత పాఠాలను, జీవిత విలువను, అమ్మ- నాన్నల విలువను, గురువుల ప్రాధాన్యతను, జీవితంలో ఎలా ఎదగాలని ఉన్నత స్థానం ఎలా చేరుకోవాలని మార్గదర్శనం చేశారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ సాయినాథ్, రాజేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు అమూల్యమైన విషయాలను అందించారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాలతో ఉన్న అనుబంధాలను, అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల మేనేజ్మెంట్ అతిథులను సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు.

### మహిళా పోలీసులను సత్కరించిన బీర్కూరు బీజేపీ నాయకులు

జుక్కల్, మార్చి08(ప్రుదయం ప్రతినిధి): బీర్కూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసులుగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సీతా రామమ్మ, మహిళా కళ ను శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్కూరు పార్టీ మండల అధ్యక్షులు సాయికిరణ్ శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

#### బాన్సువాడలో మహిళా కార్మికులను సత్కరించిన బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డి, మార్చి08(ప్రుదయం ప్రతినిధి): బాన్సువాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మున్సిపాలిటీ మహిళా కార్మికులకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షేక్ జుబేర్ మాట్లాడుతూ మహిళా కార్మికులను సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోచి గణేష్, సాయిబాబా, గౌస్, కార్యకర్తలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.






కోదాడ సూర్యాపేట మార్చి 8(ప్రుదయం) చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లోని ఉదయ్ ఆదిత్య భవన్లో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే కలెక్టర్లు అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి దృష్ట్యా అధికారులు అహర్నిశలు కృషిచేసి వరి పంట చివరి దశ వరకు సాగునీరు వంతుల వారీగా సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రజలకు రైతులకు త్రాగునీరు సాగునీరు విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా కాలువలు బాగు చేసి చివరి భూములకు సాగునీరు సరఫరా చేసే లా చూడాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. కోదాడ ఎమ్మెల్యే మొత్తం పద్మావతి రెడ్డి మాట్లాడుతూ వేసవిలో మోతే మండలంలో రాగినీటి సమస్య ఎక్కువగా ఉంటుందని దానిని పరిష్కరించాలని అన్నారు. బాలాజీ నగర్ వద్ద పవర్ స్టేషన్ అవసరం ఉందని మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పి పి టి ద్వారా వేసవి కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా త్రాగు సాగునీరు విద్యుత్ సరఫరా గురించి వివరించారు. జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఐదు మున్సిపాలిటీలు 819 ఫ్యాబిటేషన్స్లో 75 ఆవాసాలు గ్రీన్ జోన్ లో 79 ఆరెంజ్ జోన్ 32 ఎల్లో జోన్ 4 రెడ్జన్లో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డి ఆర్ డి ఓ పిడి అప్పారావు డిపిఓ యాదగిరి ఇరిగేషన్ సి ఈ రమేష్ టీఎస్ పిడీసీఎల్ ఎస్ ఈ ఫ్రాంక్లిన్ అగ్రికల్చర్ అధికారి శ్రీధర్ రెడ్డి ఇంట్రా శ్రీనివాసరావు భగీరథ ఇంజనీర్ అరుణాకర్ రెడ్డి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తునరు

బీ ఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ నవాజ్



(గద్వాల మార్చి 8 ప్రుదయం ప్రతినిధి)కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రములోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నాయని బీ ఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ కో ఆప్షన్ సభ్యులు అహమ్మద్ నవాజ్ విమర్శించారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముస్లిం ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీ వర్గానికి మంత్రి లేకపోవడం అవమానకరమని బిఆర్ఎస్ అహమ్మద్ నవాజ్ తీవ్రమైన ఆరోపణలు చేశారు. అదేవిధంగా లౌకిక దేశమైన భారత దేశంలోని కేంద్ర ప్రభుత్వంలో ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తి మంత్రిగా లేక పోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ అన్నారు. ముస్లిం,మైనార్టీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముస్లింల కోసం ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెపట్ట లేదన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు కూడా ఇవ్వలేదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో ముస్లింలకు ప్రాధాన్యత లేదన్నారు. ముస్లింలకు ఎమ్మెల్సీ స్థానం ఇచ్చి పాటు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో ముస్లిం మైనారిటీలకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటు కీలకమైన రెవెన్యూ హోం శాఖలు, కెసిఆర్ కేటాయించి ముస్లిం లను గౌరవించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. విద్యార్థిని,విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం బాండ్లు ఇస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి డబ్బు సర్వీస్ లో వారి జీతం నుండి పొదుపు చేసుకున్న డబ్బును ఇవ్వడానికి ప్రభుత్వం బాండ్లు ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. వారు వారి పిల్లల వివాహాలు ఎలా చేయాలని ఆయన ప్రశ్నించారు. రంజాన్ మాసంలో ముస్లింలకు మౌజన్,ఇమామ్లకు గౌరవ వేతనం ఇవ్వ లేదన్నారు. ఇఫ్తార్ విందులు రంజాన్ తోఫా ను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చేవారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పథకాలు ఇవ్వడం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవా%శ్రీ%లంభిస్తున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు దోచుకో దాచుకో పథకానికి తెర లేపారు అన్నారు.

# టీజేయు ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులకు ఘన సన్మానం




%యాదాద్రి భువనగిరి / మార్చి ప్రుదయం ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా టీజేయు మహిళ విభాగం అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళా రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న మరియు జిల్లా కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు సుధగాని నవీన్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

### కొనసాగుతున్న గుండాల బ్రహ్మోత్సవాలు



సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించిన భక్తులు

వెల్దండ మార్చి 8 (ప్రు దయం ప్రతినిధి) మండల మండల పరిధిలోని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి శనివారం వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు ఉత్సవాలలో గత పది రోజుల నుండి బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న భక్తులకు కాంగ్రెస్ నాయకులు మహేష్ చిన్న జంగయ్య యాదవ్ అన్నప్రసాద వితరణ గావిస్తున్నారు ప్రసాద వితరణలో సింహారెడ్డి , యాదవ రెడ్డి, మహేష్ దేవేందర్ లు పాల్గొని అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నారు ఆలయ అర్చకులు సంతోష్ శర్మ, నరహరి శర్మ, శివశర్మ, సురేష్ శర్మ, లు పూజలు నిర్వహిస్తున్నారు

# బిజినెస్





## ఏపీలో ప్రీమియర్ ఎనర్జీస్ ప్లాంట్

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ప్రీమియర్ ఎనర్జీస్.. ఆంధ్రప్రదేశ్‌కు తన కార్యకలాపాలు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఏపీలోని నెల్లూరు జిల్లా నాయుడుపేట వద్ద 4 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఫొటోవోల్టాయిక్ (పీవీ) సెల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సలూజా వెల్లడించారు. రూ.1,700 కోట్ల పెట్టుబడితో 169 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్ 2026 జూన్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా 1,200 మందికి ఉపాధి లభిస్తుందని సలూజా చెప్పారు. దేశవ్యాప్తంగా కార్యకలాపాలు విస్తరించాలన్న వ్యూహంతో పాటు నిర్వహణా వ్యయాలు తగ్గించుకోవటం, నౌకాశ్రయానికి చేరువగా ఉండాలన్న ఉద్దేశంతో ఏపీలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. కంపెనీ ఇప్పటికే హైదరాబాద్, రావిర్యాల ఎలక్ట్రానిక్ సిటీలో 2 గిగావాట్ సెల్, 4గిగావాట్ మాడ్యుల్ స్థాపిత సామర్థ్యం గల ప్లాంట్లను నిర్వహిస్తోంది. తెలంగాణలో 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్ ప్లాంట్: కార్యకలాపాల విస్తరణలో భాగంగా గత ఏడాది తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్ వద్ద 75 ఎకరాల విస్తీర్ణంలో రూ.3,000 కోట్ల పెట్టుబడితో 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్, 4 గిగావాట్ల సోలార్ సెల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చిరంజీవ్ సలూజా తెలిపారు. అయితే భారత ప్రభుత్వ మేకిన్ ఇండియా విజన్‌కు అనుగుణంగా ఉండటంతో పాటు భౌగోళికంగా కార్యకలాపాలు విస్తరించాలన్న ఉద్దేశంతో తెలంగాణలో ఏర్పాటు చేయతలపెట్టిన 4 గిగావాట్ల సెల్ ప్లాంట్‌ను ఏపీలో నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కాగా ఇప్పటికే సీతారాంపూర్‌లో ఏర్పాటు చేస్తున్న 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్ ప్లాంట్ పనులు చురుగ్గా సాగుతున్నాయని, ఇది ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా అందుబాటులోకి రానుందని వెల్లడించారు. మరోవైపు మహేశ్వరం వద్ద రూ.800 కోట్లతో నెలకొల్పుతున్న 1 గిగావాట్ సెల్, 1 గిగావాట్ మాడ్యుల్ ప్లాంట్ జూన్ నాటికల్లా పూర్తి కానుందని తెలిపారు. ఈ ప్లాంట్ల ద్వారా 1,500 మందికి ఉద్యోగాలు రానున్నాయని సలూజా వెల్లడించారు.

# నాగ్‌పూర్‌లో రూ.1,500 కోట్లతో

## పతంజలి మెగా ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్..

ఉపాధి కల్పనలో పతంజలి మరో ముందడుగు వేసింది. నాగ్‌పూర్‌లో దాదాపు రూ.1500 కోట్ల టర్నోవర్ కలిగి ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్‌లో నిర్మిస్తోంది. ప్లాంట్ ద్వారా ప్రస్తుతం ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 500 మందికి ఉపాధి కల్పించనుంది. పని విస్తరిస్తున్న కొద్దీ, ఈ సంఖ్య వేగంగా పెరుగుతుందని పతంజలి పేర్కొంది. త్వరలో ఈ ప్లాంట్ 10 వేల మందికి ఉపాధి కల్పిస్తుందని తెలిపింది. నాగ్‌పూర్‌లో రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఆదివారం(మార్చి 9) నుంచి కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు పతంజలి ఆయుర్వేద్ శుక్రవారం(మార్చి 7) తెలిపింది. నాగ్‌పూర్‌లోని మిహాన్‌లో మొత్తం రూ.1,500 కోట్ల పెట్టుబడితో పతంజలి మెగా ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్‌ను మార్చి 9న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, యోగా గురువు రామ్‌దేవ్ తదితరులు ప్రారంభిస్తారని తెలిపింది. ఈ పార్క్‌లో రోజుకు 800 టన్నుల సామర్థ్యం గల పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్ యూనిట్లు ఉంటాయని తెలిపింది.పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ ప్లాంట్ ఈ ప్రాంతంలో వ్యవసాయ విప్లవాన్ని తీసుకువస్తుందని మరియు విదర్భ రైతుల జీవితాల్లో ఆనందాన్ని తెస్తుందని అన్నారు. నాగ్‌పూర్‌లోని పతంజలి నారింజ ప్రాసెసింగ్ ప్లాంట్ ఆసియాలోనే అతిపెద్దది. అత్యంత అధునాతనమైనదని బాలకృష్ణ అన్నారు. రోజుకు 800 టన్నుల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ నారింజతో పాటు దాని ఉప ఉత్పత్తులు, ఇతర పండ్లను ప్రాసెస్ చేస్తుందని, ఈ సౌకర్యం ఈ ప్రాంతంలోని రైతుల పరిస్థితిని మారుస్తుందని బాలకృష్ణ అన్నారు.నాగ్‌పూర్‌ను నారింజ నగరం అని పిలుస్తారు. ఇక్కడ నారింజ, కిన్నో, నిమ్మ వంటి సిట్రస్ పండ్లు పుష్కలంగా పండుతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని, పతంజలి సిట్రస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను స్థాపించింది. ఈ సిట్రస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లో, రోజుకు 800 టన్నుల పండ్లను ప్రాసెస్ చేయడం ద్వారా ఘనీభవించిన రసం గాఢతను తయారు చేస్తారు. ఈ రసం 100% సహజమైనది. ఇందులో ఎటువంటి సంరక్షణకారులు లేదా చక్కెర ఉపయోగించడం లేదని పతంజలి నిర్వాహకులు తెలిపారు. దీంతో పాటు, ఉష్ణమండల పండ్లను కూడా ప్రాసెస్ చేస్తారు. ఇందులో రోజుకు 600 టన్నుల ఉసిరి, 400 టన్నుల మామిడి, 200 టన్నుల జామ, 200 టన్నుల బొప్పాయి, 200 టన్నుల ఆపిల్, 200 టన్నుల దానిమ్మ, 200 టన్నుల స్ట్రాబెర్రీ, 200 టన్నుల ప్లం, 200 టన్నుల బేరి, 400 టన్నుల టమోటా, 400 టన్నుల బాటిల్ సొరకాయ, 400 టన్నుల కాకర, 160 టన్నుల క్యారెట్, 100 టన్నుల కలబందను ప్రతిరోజు ప్రాసెస్ చేస్తారు.



ప్రపంచ ప్రమాణాల ప్రకారం రసం, గుజ్జు, పేస్ట్, పురీని ఉత్పత్తి చేయనున్నట్లు పతాంజలి తెలిపింది. పండ్ల నుండి నేరుగా రసాన్ని తీసే ఈ ప్రక్రియను ప్రాథమిక ప్రాసెసింగ్ అంటారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా ఈ బ్యాంకు ప్రత్యేక ప్రయోజనాలు!

మహిళా దినోత్సవం సందర్భంగా దేశ ఓ బ్యాంకు మహిళలకు ఒక ప్రత్యేక బహుమతిని అందించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా శుక్రవారం ఆటో స్వీప్ సౌకర్యంతో BOB గ్లోబల్ ఉమెన్ సేవింగ్స్ అకౌంట్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దీని వలన వినియోగదారులు తక్కువ ధరలకు గృహ రుణాలు, ఆటో రుణాలను పొందగలుగుతారు. అలాగే వడ్డీ రేట్లు కూడా ఎక్కువ పొందవచ్చు. మహిళా ఖాతాదారుల కోసం అటువంటి ఖాతాను ప్రవేశపెట్టిన మొదటి ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా. ఈ ఖాతాలో రుణంపై ప్రాసెసింగ్ ఫీజు కూడా తక్కువగా ఉంటుంది. బ్యాంక్ తన కీలకమైన NRI ఆఫర్‌లలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రీమియం NRE (రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ అకౌంట్), NRO (రెసిడెంట్ ఆర్డినరీ అకౌంట్) సేవింగ్స్ అకౌంట్‌లను పునరుద్ధరించింది. తద్వారా కస్టమర్లకు మరింత ప్రయోజనకరమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడానికి దాని లక్షణాలు, ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బినా వహీద్ మాట్లాడుతూ.. BOB గ్లోబల్ ఉమెన్ ఎన్‌ఆర్‌ఈ, ఎన్‌ఆర్‌ఓ సేవింగ్స్ అకౌంట్ నేటి ప్రపంచ భారతీయ మహిళల మారుతున్న గతిశీలతను గుర్తిస్తాయి. మహిళలకు ప్రీమియం బ్యాంకింగ్ అధికారాలు, ఆలోచనాత్మకంగా రూపొందించిన సౌకర్యాలను అందించడం ద్వారా వారిని సాధికారపరచడానికి ఇది రూపొందించింది. సవరించిన BOB ప్రీమియం ఎన్‌ఆర్‌ఈ, ఎన్‌ఆర్‌ఓ సేవింగ్స్ ఖాతా అనేక బెనిఫిట్స్ తో వస్తుంది. వీటిలో మెరుగైన లావాదేవీ పరిమితులతో డెబిట్ కార్డ్, ఉచిత దేశీయ, అంతర్జాతీయ లాంజ్ యాక్సెస్, ఉచిత సేఫ్ డిపాజిట్ లాకర్లు, ఉచిత వ్యక్తిగత, విమాన ప్రమాద బీమా కవరేజ్ ఉన్నాయని బ్యాంక్ తెలిపింది.

## వారాంతం మార్కెట్లలో ఊగిసలాట

వరుసగా రెండు రోజులు లాభాల్లో సాగిన మార్కెట్లకు మళ్లీ వాణిజ్య యుద్ధ భయాలు పట్టుకున్నాయి. వారాంతం సెషన్‌లో తీవ్ర ఊగిసలాట మధ్య తుదకు నష్టాలు చవి చూశాయి. శుక్రవారం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 7.51 పాయింట్లు తగ్గి 74,333కు పడిపోయింది. ఇంట్రాడేలో 246 పాయింట్లు లాభపడిన సూచీ.. మధ్యాహ్నం సమయంలో అమ్మకాలను ఎదుర్కొంది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 7.80 పాయింట్లు పెరిగి 22,552 వద్ద ముగిసింది. ఈ సూచీ ఇంట్రాడేలో 89 పాయింట్లు రాణించింది. సెన్సెక్స్–30లో జొమాటో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టైటాన్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్, టెక్ మహీంద్రా సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు రిలయన్స్ ఇండిస్ట్రీస్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ తదితర స్టాక్స్ అధిక నష్టాలను చవి చూశాయి. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 2,377.32 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు.

# టొయోటా హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌లో ప్రధాన ఆకర్షణలు

టొయోటా కిర్లోస్కర్ మోటార్ నేడు భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు మరియు రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్–రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడినది. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం, శక్తి మరియు పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతనమైన ఆల్–బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ యొక్క హృదయంలో 2.8L ఫోర్–సిలిండర్ టర్బో–డీజిల్ ఇంజిన్ ఉంది. ఇది 6–స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ (500 Nm టార్క్) తో అందుబాటులో ఉంది. ఇది 4 X 4 డ్రైవ్‌ట్రెయిన్. టొయోటా యొక్క ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రతా లక్షణాలు మరియు అత్యుత్తమ–తరగతి సౌకర్యం హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను దాని విభాగంలో ప్రత్యేకంగా నిలిపాయి. హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌లో భద్రతకు అమిత ప్రాధాన్యత ఉంది. ఇందులో 7 SRS ఎయిర్‌బ్యాగ్‌లు, వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్ మరియు అత్యుత్తమ నిర్వహణ మరియు నియంత్రణ కోసం ఆటోమేటిక్ లిమిటెడ్ స్లిప్ డిఫరెన్షియల్ ఉన్నాయి. అదనంగా, హిల్ అసిస్ట్ కంట్రోల్ మరియు డౌన్‌హిల్ అసిస్ట్ కంట్రోల్ వంపులు మరియు కఠినమైన భూభాగాలపై మెరుగైన భద్రతను అందిస్తాయి. ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు ఇరుకైన ప్రదేశాలలో సౌలభ్యాన్ని జోడిస్తాయి, నమ్మకంగా మరియు సురక్షితమైన డ్రైవ్‌ను నిర్ధారిస్తాయి. ఈ ఆవిష్కరణ గురించి టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్–సర్వీస్–యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ.. " టొయోటా వద్ద ఎప్పటికప్పుడు మెరుగైన కార్లను అందించాలనే మా నిబద్ధత మా కస్టమర్ల వైవిధ్యమైన చలనశీలత అవసరాలు మరియు ప్రాధాన్యతలను లోతుగా అర్థం చేసుకోవడంలో ముందుంటుంది. టొయోటా హైలక్స్ చాలా కాలంగా మన్నిక మరియు పనితీరుకు చిహ్నంగా ఉంది హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయంతో, మేము ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాము" అని అన్నారు




# 30వేల మందికి విదేశాల్లో ఆస్తులు

దేశంలోని 30,000 పైగా పన్ను చెల్లింపుదారులు తమకు విదేశాల్లో ఆస్తులు ఉన్నట్లు వెల్లడించారని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్స్ (సిబిడిటి) వెల్లడించింది. వారు మొత్తంగా రూ.29,000 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని పేర్కొంది. పన్ను చెల్లింపుదారులను క్లీన్‌గా మార్చడానికి సిబిడిటి ప్రచారాన్ని ప్రారంభించిన తర్వాత 30,000 మంది పన్ను చెల్లింపుదారులు రూ.29వేల కోట్లకు పైగా విదేశీ ఆస్తులను ప్రకటించారు. అదే విధంగా కొత్తగా 6,734 మంది నివాసితులు తాము ప్రవాసేతరులుగా ప్రకటించుకున్నారు. దీంతో అదనంగా రూ.1,090 కోట్ల విదేశీ ఆదాయం లెక్కల్లోకి వచ్చిందని వెల్లడించింది. పన్ను చెల్లింపుదారులు వి దేశాల్లో సగటున రూ.1 కోటి విలువ చేసే ఆస్తిని కలిగి ఉన్నారు. 2018 నుండి విదేశీ బ్యాంకు ఖాతాల వివరాలు, వాటిలోని బ్యాలెన్స్, డివిడెండ్‌లు, స్వీకరిం చిన వడ్డీ, స్థూల చెల్లింపులతో కూడిన సమాచారాన్ని సిబిడిటి సమీకరిస్తోంది. విదేశాల్లో భారీగా ఆస్తులు కలిగిన 19,500 మందికి ఐటి శాఖ ఇమెయిల్ ద్వారా నోటీసులను పంపించింది. వారి ఆస్తులను వివరాలను వెల్లడించాలని కోరిన విషయాన్ని తెలిపింది.

# జాతీయం – అంతర్జాతీయం

## మార్చి 11 న మారిషస్‌కి ప్రధాని మోడీ

భారత ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల పర్యటనపై మార్చి 11న మారిషస్ వెళ్లబోతున్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనబోతున్నారు. మారిషస్ జాతీయ దినోత్సవంలో భారత రక్షణ బలగాల దళం కూడా పాల్గొనబోతున్నదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది. ప్రధాని మోడీ మార్చి 11,12 తేదీల్లో మారిషస్ పర్యటించనున్నారు. మారిషస్ జాతీయ దినోత్సవం మార్చి 12న జరుగనున్నది. ఈ సందర్భంగా భారత నౌకాదళం ఓడ కూడా మారిషస్‌కు వెళ్లబోతున్నది. మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్‌లో మోడీ మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌తో భేటీ అవుతారు. అలాగే మారిషస్‌లోని ప్రతిపక్ష నాయకుడు రామ్ గులాంతో కూడా విస్తృతస్థాయిలో చర్చలు జరుపుతారు.

మారిషస్‌తో భారత్‌కు చిరకాల సంబంధాలున్నాయి. మారిషస్ జనాభా 12 లక్షలు. అందులో భారతీయ సంతతికి చెందిన వారే 70 శాతం మంది ఉంటారు. 2005 నుంచి మారిషస్ ప్రధాన వాణిజ్య భాగస్వామిగా ఇండియా కొనసాగుతున్నది. రెండు దేశాల మధ్య 554 మిలియన్ల డాలర్ల మేరకు వాణిజ్యం జరుగుతోంది. గత 17 ఏళ్లలో రెండు దేశాల మధ్య వాణిజ్యం 132 శాతం మేరకు పెరిగింది.



## బజీందర్ సింగ్‌పై చర్య తీసుకోండి

పంజాబ్: జలంధర్‌లో లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న పాస్టర్ బజీందర్ సింగ్‌పై పంజాబ్ పోలీసుల నుండి త్వరిత చర్య తీసుకోవాలని ప్యానెల్ కోరిందని జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) చైర్‌పర్సన్ విజయ రహత్కర్ శుక్రవారం తెలిపారు. ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయంలో చర్య తీసుకున్న నివేదిక, ఎఫ్ఐఆర్ యొక్క ప్రతి కాపీని మూడు రోజుల్లోగా సమర్పించాలని కమిషన్ పంజాబ్ పోలీసులను ఆదేశించిందని రహత్కర్ చెప్పారు. "పంజాబ్‌కు చెందిన పాస్టర్‌పై వెలుగులోకి వచ్చిన కేసు చాలా తీవ్రమైనది, ఆందోళనకరమైనది. మహిళపై లైంగిక దాడి జరిగిన విధానం చాలా ఆందోళనకరమైనది. అయితే మేము దీనిని అంగీకరించడంతోనే ఆగలేదు, మేము ఈ సంఘటనను స్వయంగా పరిశీలించి, వారు ఏమి చర్య తీసుకుంటారని పంజాబ్ పోలీసులను అడిగాము" అని ఆమె అన్నారు. పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలోని ఒక గ్రామంలోని చర్చి పాస్టర్ సింగ్‌పై 22 ఏళ్ల యువతి ఫిర్యాదు మేరకు లైంగిక వేధింపుల కేసు నమోదు చేసినట్లు పోలీసులు మార్చి 2న తెలిపారు. తాను, ఆమె తల్లిదండ్రులు అక్టోబర్ 2017 నుండి చర్చికి వస్తున్నామని ఫిర్యాదులో మహిళ పేర్కొంది. పాస్టర్ తన మొబైల్ ఫోన్ నంబర్‌ను తీసుకొని తనకు టెక్స్ట్ సందేశాలు పంపడం ప్రారంభించాడని, సింగ్‌కు భయపడి ఆ విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పలేదని ఆమె ఆరోపించింది. 2022 నుండి ఆదివారాల్లో చర్చిలోని క్యాబిన్‌లో తనను ఒంటరిగా కూర్చోబెట్టి, తనపై అనుచితంగా ప్రవర్తించాడని ఫిర్యాదుదారు పోలీసులకు తెలిపారు.

## వచ్చేవారం ఉక్రెయిన్ అమెరికా మధ్య సౌదీ అరేబియాలో శాంతి చర్చలు

బ్రసెల్స్ : రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని నివారించడానికి వచ్చేవారం సౌదీ అరేబియాలో అమెరికాఉక్రెయిన్ మధ్య శాంతి చర్చలు జరుగుతాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. గురువారం రాత్రి ఆయన ఈ విషయమై మాట్లాడుతూ సోమవారం తాను సౌదీ అరేబియాకు వెళ్తానని, తన బృందం అమెరికా అధికారులతో చర్చలు జరపడానికి అక్కడ ఉంటుందని చెప్పారు. వచ్చేవారం అమెరికాతో దౌత్యపరమైన చర్చలు జరగనున్నందున అంతకుముందు సౌదీ రాజుమొహమ్మద్ బిన్ సాల్మన్ కలుసుకోడానికి తాను సౌదీ అరేబియా వెళ్తున్నానని, ఆ తరువాత తమ అధికారుల బృందం అమెరికా భాగస్వాములతో చర్చించడానికి అక్కడ ఉంటుందని చెప్పారు, శాంతి విషయంలో ఉక్రెయిన్ చాలా ఆసక్తిగా ఉందన్నారు.

గురువారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కోఫ్ వచ్చేవారం సౌదీ అరేబియాలో ఉక్రెయిన్‌తో చర్చలు జరపడానికి ప్లాను చేస్తున్నామని చెప్పారు. గత శుక్రవారం శ్వేతభవనంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జెలెన్‌స్కీ జరిగిన భేటీలో తీవ్ర వాగ్యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. ఈ భేటీ ముగిసిన తరువాత జెలెన్‌స్కీ క్షమాపణ చెబుతూ రాసిన లేఖకు ట్రంప్ సంతృప్తి చెందారని స్టీవ్ చెప్పారు.



జెలెన్‌స్కీ లేఖ సానుకూలమైన మొదటి అడుగుగా అభివర్ణించారని పేర్కొన్నారు. అమెరికా రక్షణ మంత్రి మార్కో రుబియో తదితరులు మంగళవారం రియాద్‌కు బయలుదేరవచ్చు. జెలెన్‌స్కీ ప్రధాన సహాయకులు ఆండ్రీ యెర్మార్క్ కూడా చర్చల్లో పాల్గొనే అవకాశం ఉంది. వచ్చే నెల ట్రంప్ కూడా సౌదీ అరేబియా పర్యటనకు బయలుదేరే అవకాశం కనిపిస్తోంది. ఇదే విషయాన్ని ట్రంప్ వెల్లడించారు. అమెరికన్ కంపెనీల విస్తరణకు 1 ట్రిలియన్ డాలర్లతో సౌదీ అరేబియాతో ఒప్పందం కుదిరిందని ట్రంప్ చెప్పారు.

## విరోధం విడిచి భాగస్వాముల్లా పనిచేద్దాం

బీజింగ్ : తూర్పు లద్దాఖ్‌లో నాలుగేళ్ల పాటు సాగిన సైనిక బలగాల ప్రతిష్టంభనకు గత ఏడాది ముగింపు పలకడంతో చైనాభారత్ దేశాల మధ్య అన్ని స్థాయిల్లో సానుకూల పురోగతి లభిస్తోందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి శుక్రవారం వెల్లడించారు. వార్షిక పాత్రికేయ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సరిహద్దు సమస్య కానీ మరేవైనా విభేదాలు కానీ ఉభయ దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపించవని స్పష్టం చేశారు.



రష్యా లోని కజన్ సమావేశంలో భారత ప్రధాని నరేంద్రమోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య సుహృద్భావ చర్చలు జయప్రదం అయిన తరువాత గత ఏడాదిగా సానుకూల పురోగతి కనిపిస్తోందని పేర్కొన్నారు. ఒక ఒప్పందం కుదిరిన తరువాత తూర్పు లద్దాఖ్ లోని ఆఖరి సంఘర్షణ ప్రాంతాలైన డెస్పాంగ్, డెమ్‌చోక్ నుంచి రెండు దేశాలు తమ సైనిక బలగాలను వైదొలగించడం పూర్తయిందని, సంబంధాల ప్రతిష్ఠంభన ముగిసిందని పేర్కొన్నారు. సరిహద్దులో శాంతి, ప్రశాంతి సాధించడానికి ప్రాచీన నాగరికతా దేశాలమైన మనకు తగినంత జ్ఞానం, సామర్థం ఉన్నాయని అభివర్ణించారు. పరస్పరం విరోధం పెంచుకునే కంటే భాగస్వాముల్లా కలిసి పనిచేయడం ఉత్తమమని వాంగ్‌యీ అభిప్రాయపడ్డారు. ఆసియాలో కీలకమైన తమ రెండు దేశాల మధ్య సహకారం అత్యంత ముఖ్యమన్నారు. దీనిని ఆయన సమన్వయంతో చేసే నృత్యంతో పోల్చారు. " చైనాభారత్ భాగస్వాములుగా పరస్పర విజయానికి సహకరించుకోవాలి. దీనిని సాధించడానికి డ్రాగన్ ఎలిఫెంట్ డ్యాన్స్ ఒక్కటే ఇరుపక్షాలకు ఉన్న సరైన మార్గం " అని వ్యాఖ్యానించారు. ఇరుదేశాలు పరస్పరం చిన్నబుచ్చుకోవడం కంటే, ఒకరినొకరు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారమే రెండు దేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాలను బలోపేతం చేస్తుందన్నారు. ఉభయదేశాల సంబంధాలు ప్రపంచ వ్యాప్తంగా గ్లోబల్ సౌత్ దేశాలకు కూడా ప్రయోజనమన్నారు.

## డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా జేఏసి ఏర్పాటు



డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు సిఎం, డిఎంకే చీఫ్ స్టాలిన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే 7 రాష్ట్రాల సిఎంలు, పార్టీల అధినేతలకు సిఎం స్టాలిన్ లేఖలు రాశారు. కేంద్రం డీలిమిటేషన్ ప్రవేశపెడితే తమ హక్కుల్ని కాలరాస్తాయని, రాష్ట్రాల్లోని ఎంపి సీట్లు తగ్గుతాయని స్టాలిన్ ఆరోపిస్తున్నారు.

ముఖ్యంగా జనాభా నియంత్రణలో మెరుగ్గా వ్యవహరించిన దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం జరుగుతుందని స్టాలిన్ పేర్కొంటున్నారు. అందులో భాగంగా డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా జాయింట్ యక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించారు. అందులో భాగంగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, కేరళ సిఎం పినరయి విజయన్, ఎపి సిఎం చంద్రబాబు, ఒడిశా సిఎం మోహన్ చరణ్ మాఝీ, పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీల, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, పుదుచ్చేరి సిఎం ఎన్ రంగ స్వామిలను ఆహ్వానించారు. అదేవిధంగా వైఎస్ఆర్‌సిపి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఎంఐఎం, సిపిఐ, సిపిఎం, తెలంగాణ, ఎపి కాంగ్రెస్, టిడిపి, జనసేన చీఫ్, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, పంజాబ్, వెస్ట్ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని పలు పార్టీల అధినేతలకు లేఖలు రాశారు. మార్చి 22వ తేదీన చెన్నైలో మొదటి జేఏసీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు స్టాలిన్ ఆ లేఖలో తెలిపారు. వీరంతా జేఏసిలో చేరాలని, పార్టీలోని ముఖ్య నేతలను ప్రతినిధులుగా ఈ సమావేశానికి పంపాల్సిందిగా కోరారు.

## నటి వైజయంతిమాలా బాలి ఆరోగ్యంగానే ఉన్నారు..

చెన్నై: ప్రముఖ నటి వైజయంతిమాలా బాలి ఆరోగ్యం బాగాలేదంటూ తప్పుడు వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఈ వార్తలను ఆమె శుక్రవారం ఖండించారు. 'వైజయంతిమాలా బాలి ఆరోగ్యంగానే ఉన్నారు. ఆమెపై తప్పుడు వార్తలు రాసే ముందు విషయాన్ని ధ్రువీకరించుకోండి. నిరాధార వదంతులు వ్యాపింపజేయకండి' అని చెన్నైలోని కర్నాటిక్ సంగీతకారుడు గిరిజాశంకర్ సుందరేశన్ తన ఇన్‌స్టాగ్రాంలో శుక్రవారం పేర్కొన్నారు.వైజయంతిమాలా కోడలు నందినీ బాలి సైతం విషయాన్ని షేర్ చేశారు. వైజయంతిమాలా తమిళ సినిమా 'వాళ్కై'తో సినీరంగంలోకి 1949లో ప్రవేశించింది. ఆమె తమిళ్, తెలుగు, హిందీ సినిమాల ద్వారా నటిగా బాగా గుర్తింపు తెచ్చుకున్నారు. బిమల్ రాయ్ తీసిన 'దేవదాస్'(1955) సినిమాలో ఆమె చంద్రముఖి పాత్ర పోషించి విశేషమైన ఖ్యాతిని పొందారు. ప్రముఖ హిందీ నటుడు రాజ్‌కపూర్ ఫ్యామిలీ డాక్టర్ అయిన



చమన్‌లాల్ బాలిని వివాహం చేసుకున్నాక ఆమె సినిమా నటనకి గుడ్‌బై చెప్పారు. ఆమె 1968లో పద్మశ్రీ, 2024లో పద్మవిభూషణ్ అందుకున్నారు. తమిళంలో జెమినీ గణేశన్, హిందీలో రాజ్‌కపూర్, తెలుగులో సీనియర్ ఎన్టీఆర్‌తో చేసిన సినిమాలు ఆమెకు మంచి పేరును సంపాదించిపెట్టాయి.

## పడవ బోల్తా.. 186 మంది గల్లంతు

యెమెన్, జిబౌటి జలాల్లో ఆఫ్రికా నుంచి వలసదారులతో ప్రయాణిస్తున్న నాలుగు పడవలు రాత్రిపూట బోల్తా పడ్డాయని ఐక్యరాజ్యసమితి వలస సంస్థ శుక్రవారం తెలిపింది. కనీసం ఇద్దరు మరణించగా, 186 మంది గల్లంతయ్యారని వెల్లడించింది. యెమెన్ తీరంలో గురువారం రాత్రి రెండు పడవలు బోల్తా పడ్డాయని అంతర్జాతీయ వలస సంస్థ ప్రతినిధి తమీమ్ ఎలియన్ తెలిపారు. ఇద్దరు నౌకా సిబ్బందిని రక్షించగా, 181 మంది వలసదారులు, ఐదుగురు యెమెన్ సిబ్బంది కనిపించకుండా పోయారని ఆయన అసోసియేటెడ్ ప్రెస్‌కు తెలిపారు. అదే సమయంలో ఆఫ్రికాలోని జిబౌటి దేశం నుండి బయలుదేరిన మరి రెండు బోల్తా పడ్డాయని, వలసదారుల రెండు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు, పడవలోని మిగతా వారిని రక్షించినట్లు ఆయన తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా అంతర్యుద్ధం కొనసాగుతున్నందున తూర్పు ఆఫ్రికా నుంచి వలస దారులు యెమెన్ మార్గం గుండా గల్ఫ్ దేశాలకు వెళ్లి పనిచేసుకుని బతకాలని ప్రాణాలకు సైతం తెగించి సాహసం చేస్తున్నారు. కానీ వారిలో కొందరికి ప్రమాదాలు తప్పడం లేదు. ప్రస్తుతం యెమెన్‌లో 380000 మంది వలసదారులు ఉన్నారు.

## వెస్ట్ బ్యాంక్‌లోని మసీదును తగలబెట్టిన ఇజ్రాయిల్

జెరూసలేం: రంజాన్ నెలలో ఉత్తర వెస్ట్ బ్యాంక్‌లోని నబ్లస్‌లోని మసీదులపై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేసింది. పాత నగరంలోని పురాతన మసీదు అల్ నాసర్‌ను కూడా తగలబెట్టారు. పురాతన అల్ నాసర్ మసీదులోకి సైనికులు చొరబడి ఇమామ్ గదికి నిప్పంటించారు. అగ్నిప్రమాదం జరిగినప్పటికీ అగ్నిమాపక దళాన్ని మసీదులోకి ప్రవేశించడానికి అనుమతించలేదని కూడా నివేదించబడింది. రంజాన్‌లో శుక్రవారం



మసీదులపై జరిగిన దాడి ఇస్లాంపై దాడి అని వివిధ సంస్థలు స్పందించాయి. పాలస్తీనా శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ వెస్ట్ బ్యాంక్‌లోని జెనిన్, తుల్కారెమ్, నూర్ షామ్స్ శరణార్థి శిబిరాలను ఇజ్రాయిల్ దాడుల కొనసాగింపు కారణంగా దాదాపు పూర్తిగా ఖాళీ చేశారని తెలిపింది. ప్రజలు ఈ ప్రదేశాల నుండి సామూహికంగా తరలిపోయారు. గురువారం ఇజ్రాయిల్ దళాలు నూర్ షామ్స్, తుల్కారెమ్ శిబిరాల్లోని మరో 16 భవనాలను కూల్చివేసాయి. గత వారం 14 భవనాలు ధ్వంసం అయ్యాయి. ఆరు రోజుల ఇజ్రాయిల్ దిగ్బంధనం తర్వాత, గాజా మళ్లీ ఆహార సంక్షోభం వైపు కదులుతున్నట్లు నివేదికలు ఉన్నాయి. గాజా పునర్నిర్మాణం కోసం ఈజిప్ట్, అరబ్ దేశాలు సమర్పించిన ప్రణాళిక సరిపోదని అమెరికా తెలిపింది.

## స్మగ్లింగ్ కేసులో డిఆర్ఐ కస్టడీకి నటి రనా రావు




దుబాయ్ నుంచి అక్రమంగా 14.2 కిలోల బంగారాన్ని తీసుకొస్తూ దొరికిపోయిన కన్నడ నటి రన్యా రావు(34)ను ఈ వారం కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కాగా ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఆమెను మూడు రోజుల కస్టడీ కోసం రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్(డిఆర్ఐ)కి అప్పగించింది. ఆమెను విచారించేందుకు కస్టడీకి అప్పగించాల్సిందిగా కోర్టును డిఆర్ఐ కోరింది. విచారణ సందర్భంగా నటి నుంచి సేకరించిన స్టేట్‌మెంట్‌ను డిఆర్ఐ కోర్టుకు సమర్పించింది. రన్యా రావు తన పాస్‌పోర్టులో హర్షవర్ధిని రన్యగా పేర్కొందని, ఆమె గత ఆరు నెలల్లో దుబాయ్‌కు 27సార్లు వెళ్లొచ్చిందని పరిశోధకులు కోర్టుకు వివరించారు. ఆమెను అరెస్టు చేశాక ఆమె దుబాయ్ రియల్ ఎస్టేట్ రంగంలో ఫ్రీలాన్సర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపింది. ఇదిలావుండగా రన్యా రావు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకుంది. కానీ కోర్టు ఆ విషయంపై నిర్ణయాన్ని వాయిదావేసి, డిఆర్ఐ కస్టడీ వినతిని మన్నించింది. ఆమె దుబాయ్ నుంచి తెచ్చిన బంగారు కడ్డీలు రూ. 12.56 కోట్ల విలువ చేస్తుంది. ఆ తర్వాత ఆమె ఇంట్లో సోదా చేయగా రూ. 2.06 కోట్ల విలువచేసే నగలు, రూ. 2.67 కోట్ల విలువచేసే భారత కరెన్సీ నగదు లభించింది. రన్యా రావు తరచూ దుబాయ్‌కు ఎందుకు వెళుతుందన్న దానిపై పరిశోధకులు నిఘాపెట్టి మరీ పట్టుకున్నారు. ఆమె బెంగళూరు విమానాశ్రయంలో సెక్యూరిటీ చెక్ దాటేందుకు విఐపి ఛానెల్స్‌ను ఉపయోగించేదని ఆరోపణ.

## విదేశీ జైళ్లలో 51మంది భారతీయులకు మరణశిక్ష

మనమా: విదేశీ జైళ్లలో 51 మంది భారతీయులకు మరణశిక్ష విధించబడింది. వారిలో 42 మంది గల్ఫ్ దేశాలలో ఉన్నారు. యుఎఈలో అత్యధికంగా 26 మంది ఉన్నారు. ఫిబ్రవరి 13న పార్లమెంటులో కేంద్ర విదేశాంగ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ ఇచ్చిన సమాధానం ప్రకారం, సౌదీ అరేబియాలో 12 మంది భారతీయులకు, కువైట్‌లో ముగ్గురికి, ఖతార్‌లో ఒకరికి మరణశిక్ష విధించబడింది. హత్యకు గురైన వ్యక్తి కుటుంబం భిక్ష, క్షమాపణలు స్వీకరించినప్పటికీ హత్య కేసులో నిర్ణయం లేకుండా సౌదీ జైలులో ఉన్న మలయాళీ నర్సు నిమిషా ప్రియను, కోజికోడ్‌కు చెందిన అబ్దుల్ రహీమ్‌ను విడుదల చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కన్నూర్‌కు చెందిన మురిలాధరన్ (43) ఫిబ్రవరి 28న, యుపికి చెందిన షెహజాది ఖాన్ (33)కు ఫిబ్రవరి 15న ఉరిశిక్ష అమలు చేయబడింది. విదేశీ జైళ్లలో విచారణ ఖైదీలతో సహా 10,152 మంది భారతీయులు ఉన్నారు. సౌదీ (2,633), యుఎఇ (2,518)లలో ఎక్కువగా ఉన్నారు.

## తహవూర్ రాణా స్టే పిటిషన్‌ను తిరస్కరించిన అమెరికా సుప్రీం కోర్టు



న్యూయార్క్: తనను భారత్‌కు అప్పగించవద్దంటూ ముంబై ఉగ్రదాడిలో దోషిగా తేలిన తహవూర్ రాణా(64) పెట్టుకున్న అత్యవసర స్టే పిటిషన్‌ను అమెరికా సుప్రీంకోర్టు తిరస్కరించింది. ప్రస్తుతం అతడు లాస్ ఏంజెల్స్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉన్నాడు. అతడు అమెరికా సుప్రీంకోర్టు అసోసియేట్ జస్టిస్, తొమ్మిదవ సర్క్యూట్ జస్టిస్ వద్ద 'స్టే కోసం అత్యవసర దరఖాస్తు' పెట్టుకున్నాడు. 'దరఖాస్తును జస్టిస్ కాగన్ తిరస్కరించారు' అని అమెరికా సుప్రీంకోర్టు 2025 మార్చి 6న తన వెబ్‌సైట్ నోట్‌లో పేర్కొంది. రాణా తన దరఖాస్తును అమెరికా సుప్రీంకోర్టు అసోసియేట్ జస్టిస్ ఎలెనా కగన్‌కు సమర్పించుకున్నాడు. భారత్‌కు పంపిస్తే అక్కడ తనను చిత్రహింసలకు గురిచేస్తారని తన పిటిషన్‌లో అతడు వేడుకున్నాడు. తహవూర్ రాణా పాకిస్థాన్ మూలాలున్న కెనడా జాతీయుడు. 26/11 ముంబై ఉగ్రదాడుల్లో కీలక సూత్రధారి. ముంబై దాడుల కుట్రకు మాస్టర్‌మైండ్ అని భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీతో రాణాకు పరిచయం ఉంది.

## విమానంలో మహిళ వికృత చేష్టలు..

వాషింగ్టన్: విమానంలో ఓ మహిళ చేసిన వికృత చేష్టలు.. తోటి ప్రమాణికుల్ని భయభ్రాంతులకు గురి చేసిన సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ విమాసంలో చోటు చేసుకుంది. అమెరికాలోని హ్యూస్టన్ నుంచి ఫీనిక్స్ వెళ్తున్న విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో ఓ మహిళ బిగ్గరగా కేకలు వేస్తూ.. దుస్తులు తొలగించడం ప్రారంభించింది. పెద్దగా అరుస్తూ.. అటూ ఇటూ పెరిగెత్తింది. కాక్‌పిట్ తలుపును దబాదబా బాదుతూ.. తనను దించేయాలని అరిచింది. సుమారు 25 నిమిషాల పాటు ఈ తతంగం జరిగింది. దీంతో పైలెట్లు ఫ్లైట్‌ని వెనక్కి మళ్లించారు. సదరు మహిళ ఒంటిపై దుప్పటి కప్పి.. హ్యూస్టన్ పోలీసులకు అప్పగించారు.

ఆమె పారిపోవడానికి ప్రయత్నించినట్లు తెలుస్తోంది. అనంతరం ఆమెను మానసిక వైద్య కేంద్రనికి పంపించారు. ఇప్పటికైతే.. ఆమెపై ఎలాంటి కేసు నమోదు చేయలేదు అని పోలీసులు తెలిపారు. ఈ గందరగోళం కారణంగా విమానం గమ్యస్థానానికి చేరుకోవడానికి 90 నిమిషాలు ఆలస్యమైంది. అందువల్ల ప్రయాణికులకు సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది.

# చక్కని ఆరోగ్యం

## ప్రతిరోజూ బీట్‌రూట్ తింటున్నారా..?



బీట్‌రూట్ లో అధికంగా ఐరన్, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే కొందరికి దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. కాబట్టి బీట్‌రూట్ ఎవరు తినాలి..?ఇంత ఆరోగ్యకరమైన కూరగాయ అయినా కొందరికి తినకూడని పరిస్థితులు ఉంటాయి. ముఖ్యంగా గర్భిణీలు అధిక మోతాదులో బీట్‌రూట్ తీసుకోవడం వల్ల తలనొప్పి, నీరసం, కడుపులో అసహజమైన భావన వచ్చే అవకాశం ఉంది. కనుక గర్భిణీలు దీనిని తినే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం. పిల్లలకు పోషకాహారాన్ని అందించేందుకు చాలా మంది తల్లిదండ్రులు బీట్‌రూట్‌ని పరిచయం చేస్తారు. అయితే మూడు నెలలలోపు పిల్లలకు దీన్ని ఇవ్వడం వల్ల నైట్రేట్ పాయిజనింగ్ ముప్పు పెరుగుతుంది. కాబట్టి పిల్లలకు తినిపించే ముందు వారికి సరిపోతుందా..? లేదా..? అనే విషయంలో వైద్య నిపుణుల సూచన తీసుకోవడం అవసరం. కొంతమంది బీట్‌రూట్ వాసనని పీల్చినా తిన్నా అలర్జీకి గురవుతారు. గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్ణ సమస్యలు వెంటనే రావచ్చు. అలాంటి వారు దీనిని పూర్తిగా మానేయడం మంచిది. ముఖ్యంగా దీన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల పొట్ట నెప్పి, అసౌకర్యంగా అనిపించవచ్చు. బీట్‌రూట్‌లో క్యాన్సర్ కణాలను నిరోధించే లక్షణాలు ఉన్నప్పటికీ ఇది కొంతమంది రోగులకు అనుకూలించకపోవచ్చు. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారు దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగే అవకాశం ఉంటుంది. కనుక దీనిని డాక్టర్ సూచించిన పరిమాణంలోనే తీసుకోవాలి. బీట్‌రూట్‌లో లోహాల ఉనికి ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని అధిక మోతాదులో తీసుకోవడం వల్ల లివర్ పై ఒత్తిడి పడే అవకాశం ఉంటుంది. అలాగే ఇందులో అధికంగా ఉండే ఆక్సలేట్స్ మూత్రంలో విడుదలై కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి కిడ్నీలో రాళ్లు ఉన్నవారు దీనిని పూర్తిగా మానేయడం ఉత్తమం. బీట్‌రూట్ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్నప్పటికీ కొంతమందికి దీని ప్రభావం విపరీతంగా ఉండొచ్చు. గర్భిణీలు, చిన్న పిల్లలు, డయాబెటిస్, కిడ్నీ సమస్యలతో బాధపడేవారు దీన్ని తీసుకునే ముందు తప్పక వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఏదైనా ఆహార పదార్థాన్ని మితంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.

## ఉసిరి ఆరోగ్య ప్రయోజనాలు..!



ఉసిరి ఆరోగ్యానికి అద్భుతమైన ఔషధపదార్థం. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరు, రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది. ప్రతి రోజు ఒక ఉసిరికాయ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ప్రతిరోజు ఒక ఉసిరికాయ నమలడం వల్ల రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. ఉసిరి విటమిన్ సి లో పుష్కలంగా ఉండటంతో శరీరం అంటువ్యాధులు, వైరస్ లు, ఇతర అనారోగ్యాలతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది ఒక సహజ రక్షణగా పనిచేస్తుంది. ముఖ్యంగా శీతాకాలంలో, కాలుష్యంతో నిండిన వాతావరణంలో ఉన్నప్పుడు. ఉసిరికాయ చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సి తో పాటు యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో చర్మానికి అవసరమైన పోషకాలు అందుతాయి. చర్మం ప్రకాశవంతంగా ఉండేందుకు సహాయపడుతుంది. ముడతలను సహజంగా తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా ఉసిరిని తీసుకోవడం వలన చర్మం యవ్వనంగా ఉంటుంది. ఉసిరి కడుపు సంబంధమైన సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా ఉసిరిని నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపులో గ్యాస్ట్రిక్ రసాల ఉత్పత్తి సక్రమంగా జరుగుతుంది. ఇది జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఉసిరి గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగపడుతుంది. దీనివల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండెకు సంబంధించిన రుగ్మతల నుంచి రక్షణ కలిగిస్తుంది. ప్రతిరోజూ ఒక ఉసిరికాయ నమలడం గుండె సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇది సహజమైన మార్గంగా ఉపయోగపడుతుంది.

ఉసిరి కాలేయం శుభ్రంగా ఉండటానికి సహాయపడుతుంది. శరీరంలో ఉన్న హానికరమైన విషపదార్థాలను బయటకు పంపే ప్రక్రియలో ఉసిరి కీలక పాత్ర పోషిస్తుంది. కాలేయం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడే అద్భుతమైన ఫలంగా దీనిని పరిగణించవచ్చు. ఉసిరి జుట్టు ఆరోగ్యం కోసం ఉపయోగపడే ఒక అద్భుతమైన సహజ మార్గం. ఉసిరిని నమలడం వల్ల జుట్టు పెరుగుదల మెరుగుపడుతుంది. చుండ్రు సమస్య తగ్గుతుంది. ఉసిరి జుట్టు నెరవడం వంటి సమస్యలకు అడ్డుకట్ట వేయడంలో సహాయపడుతుంది. జుట్టుకు జీవం ఇచ్చే పోషకాలు ఈ ఉసిరిలో ఉంటాయి. మధుమేహం ఉన్నవారు ప్రతిరోజు ఒక ఉసిరికాయను నమలడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది రక్తంలో ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. తద్వారా చక్కెర స్థాయిలు సక్రమంగా ఉంటాయి. ప్రీ-డయాబెటిక్ పరిస్థితుల్లో ఉన్నవారికి కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉండటం వల్ల శరీరంలో మంటలను తగ్గించడంలో సహాయపడుతుంది. కీళ్ళు, కండరాల సమస్యలను పరిష్కరించడానికి ఉసిరి ఒక చక్కని మార్గం. ఇది కీళ్ళ నొప్పిని తగ్గించే సహజ ఔషధంగా పనిచేస్తుంది. ఉసిరి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా ఉసిరిని తీసుకోవడం వల్ల దృష్టి సమస్యలు తగ్గుతాయి. కంటి శక్తిని పెంచడంలో, కంటిశుక్లం వంటి సమస్యలను నివారించడంలో ఇది బాగా సహాయపడుతుంది. ఉసిరిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వృద్ధాప్య ప్రక్రియను తగ్గిస్తాయి. ఉసిరి శరీరంలోని కణాలకు నష్టం జరగకుండా రక్షిస్తుంది. తద్వారా శరీరం యవ్వనంగా కనిపిస్తుంది.

## కాఫీ తాగిన తర్వాత వెంటనే

### మంచి నీరు తాగుతున్నారా?



ఉదయాన్నే కప్పు కాఫీతాగనిదే రోజే గడవదు అంటుంటారు చాలా మంది. ఇక కాఫీని ఇష్టపడే వారి గురించి ఎంత చెప్పినా తక్కువే. చాలా మంది ఎంతో ఇష్టంగా కాఫీ తాగుతుంటారు. కొందరు రోజులో ఒకసారి కాఫీ తాగితే మరికొందరు రోజుకు రెండు మూడు సార్లు కాఫీ తాగడానికి ఇష్టపడుతారు. అయితే కాఫీ తాగిన తర్వాత కొందరు తమకు తెలియకుండానే మంచినీరు తాగుతుంటారు. అయితే అసలు మంచినీరు తాగిన తర్వాత కాఫీ తాగడం మంచిదేనా ? కొందరు ఉదయం లేచిన వెంటనే కాఫీ తాగుతుంటారు. అంతే కాకుండా కాఫీ తాగిన వెంటనే నీరు అలవాటు కొందరిలో ఉంటుంది. అయితే ఇలా కాఫీ తాగిన వెంటనే వాటర్ తాగకూడదు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. దీని వలన అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. ఇలా కాఫీ తాగిన వెంటనే నీరు తాగడం వలన జీర్ణసంబంధ సమస్యలు వస్తాయంట. ముఖ్యంగా అజీర్ణం, కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి అంటున్నారు వైద్యులు. అంతే కాకుండా కాఫీ లేదా టీ తాగిన వెంటనే మంచి నీళ్లు తాగడం వలన వళ్లపై మరకలు ఏర్పడుతాయంట. దీని వలన దంతాల రంగు మారే అవకాశం ఉంటుందంట.కాఫీ తాగిన వెంటనే నీరు తాగాలనిపించడానికి ముఖ్య కారణం టేస్ట్ బడ్స్ మారడం అంటున్నారు వైద్యులు. నాలుక మీద ఉండే టేస్ట్ బడ్స్ మారడం వలన చాలా మందికి కాఫీ తాగిన వెంటనే నీరు తాగాలనిపిస్తుందంట. ఇక కాఫీ తాగిన తర్వాత నీరు తాగడం వలన కొందరిలో తలనొప్పి లాంటి సమస్యలు కూడా వస్తాయంట. అందువలన వీలైనంత వరకు కాఫీ తాగడానికి ముందే మంచి నీరు తాగడం చాలా ఉత్తమం అంట.

## నల్లగా ఉందని తీసిపారేయకండి..

### అమృతం కన్నా పవర్‌ఫుల్..



పసుపులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది.. ఇది మన శతాబ్దాల నాటి భారతీయ వైద్య విధానం – ఆయుర్వేదంలో దీని గురించి ఎక్కువగానే ప్రస్తావించారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పసుపును ఆహార పదార్థంగా, సౌందర్య సాధనంగా, ఔషధంగా ఉపయోగిస్తారు. పసుపులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది.. ఇది మన శతాబ్దాల నాటి భారతీయ వైద్య విధానం %-% ఆయుర్వేదంలో దీని గురించి ఎక్కువగానే ప్రస్తావించారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పసుపును ఆహార పదార్థంగా, సౌందర్య సాధనంగా, ఔషధంగా ఉపయోగిస్తారు. పసుపును సంస్కృతంలో "హరిద్ర" అని పిలుస్తారు.. అంటే విష్ణువు దీనిని తన శరీరంపై ఉపయోగించాడని చెబుతారు.. గొప్ప ప్రాచీన భారతీయ వైద్యులు చరకుడు, శుశ్రుతుడు ఆయుర్వేద వైద్య విధానాన్ని క్రమబద్ధీకరిస్తూ హరిద్ర (పసుపు) మొక్క వివిధ ఉపయోగాలను జాబితా చేశారు. పసుపులో ఇంకో రకం కూడా ఉంది.. అదే నల్ల పసుపు.. ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.. అంతేకాకుండా.. నల్ల పసుపు అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. పురాతన కాలం నుంచి పలు రకాల రోగాలను నయం చేసే చికిత్సలో నల్ల పసుపును ఉపయోగిస్తున్నారు. గాయాలు, కడుపునొప్పి, విషం మొదలైన వాటికి చికిత్స చేయడానికి పురాతన భారతీయులు రోజువారీ జీవితంలో పసుపును 'ఔషధం'గా ఉపయోగించారు. నల్ల పసుపు ఒక సహజ మూలిక.. దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. నల్ల పసుపు దేశంలోని కొన్ని ప్రాంతాలలో మాత్రమే పండిస్తారు. ఇది ఔషధాల తయారీకి కూడా ఉపయోగించబడుతుంది. శాస్త్రీయంగా కుర్కుమా కాసియా లేదా బ్లాక్ జెడోరీ అని పిలువబడే ఈ నల్ల పసుపు ఎంతో పవర్ ఫుల్ అని నిపుణులు చెబుతున్నారు.. దీనిని ప్రాంతాల వారీగా పలు పేర్లతో పిలుస్తారు.. మణిపురిలో యింగ్‌గాంగ్‌ముబా అని, మోన్పా కమ్యూనిటీ (ఈశాన్య భారతదేశం)లో బోరాంగ్‌షాగా అని, అరుణాచల్ ప్రదేశ్‌లోని షెర్డుక్‌పెన్ కమ్యూనిటీలో బియాచోంబా అని కూడా పిలుస్తారు. ఇది శాశ్వత మొక్క.. బంకమట్టి నేలలోని తేమతో కూడిన అటవీ ప్రాంతాలలో బాగా పెరుగుతుంది. ఎక్కువగా ఈశాన్య, మధ్య భారతదేశంలో కనిపిస్తుంది.. దీని ఆకులపై ముదురు ఊదా రంగు మచ్చలు ఉంటాయి. ఈ పసుపు వేరు లేదా రైజోమ్ భారతదేశం, ఆగ్నేయాసియా అంతటా సహజ ఔషధాలలో శతాబ్దాలుగా ఉపయోగించబడుతోంది. ఈ రకంలో ఇతర పసుపు జాతుల కంటే కర్కుమిన్ అధిక రేట్లు ఉన్నట్లు తెలిసింది. నల్ల పసుపును సాంప్రదాయకంగా గాయాలు, చర్మపు చికాకులు (అలర్జీ), పాము, కీటకాల కాటును నయం చేయడానికి ఉపయోగిస్తారు. ఈ పేస్ట్ యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది.. అలాగే జీర్ణ సమస్యల నుండి ఉపశమనం కలిగించడానికి కూడా దీనిని తీసుకుంటారు. గాయాలను నయం చేయడమే కాకుండా, నొప్పి నుండి తాత్కాలిక ఉపశమనం పొందడానికి ఉపయోగిస్తారు.. అలాగే బెణుకులు, గాయాలపై నల్ల పసుపు పేస్ట్‌ను పూస్తే మంచి ఫలితం ఉంటుంది. మైగ్రేన్‌తో బాధపడేవారికి నుదిటిపై రాసుకుంటే ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో నల్ల పసుపు వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది.. ఇది జీర్ణ సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. అదనంగా, ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.. ఇది శరీరాన్ని వ్యాధులతో పోరాడటానికి వీలు కల్పిస్తుంది. ఇది మాత్రమే కాదు, నల్ల పసుపు చర్మం, జుట్టుకు ప్రయోజనకరంగా పరిగణిస్తారు.. నల్ల పసుపు చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుస్తుందని.. దాని వాడకం జుట్టును బలపరుస్తుందని కూడా చెబుతారు. దీనితో పాటు, నల్ల పసుపు వినియోగం మధుమేహం, క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. దీనితో పాటు, ఇది క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది.. ఇది క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు..

## ప్రెగ్నెన్సీకి ప్లాన్ చేస్తున్నారా.. దీన్ని మించిన సూపర్ ఫుడ్ మరొటి లేదు..



జామకాయకు ఎక్కువ సొరకాయకు తక్కువగా ఉన్నఈ కాయ పేరు చౌచౌ. వినడానికి వింతగా అనిపిస్తుందా.. దీన్నే బెంగళూరు వంకాయ అని కూడా పిలుస్తారు. వంకాయతో ఎలాంటి సంబంధంలేని దీనికి ఆ పేరెలా వచ్చిందో తెలియదు గానీ ఈ కాయను చాలా మంది సాంబారులో వాడుతుంటారు. మన దగ్గర దీని వాడకం చాలా తక్కువే. ఇంగ్లిష్ లో దీన్నే చాయొట్ అని పిలుస్తారు. మార్కెట్లో అప్పుడప్పుడు మాత్రమే కనిపించే ఈ చౌచౌను కచ్చితంగా తినాలి. ఇందులో కొన్ని ప్రత్యేకమైన బెనిఫిట్స్ ఉన్నాయి. ఇవి కొన్ని అరుదైన గుణాలను కలిగి ఉండటం వల్ల ఎన్నో రకాల అనారోగ్యాలను కూడా ఇది మ్యాజిక్ చేసినట్టు మాయం చేయగలదట. మరి చౌచౌ తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో మీరూ చూసేయండి. చౌచౌలు కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి. తేలికపాటి రుచితో వింతైన ఆకారాల్లో కనిపించే ఈ కాయతో పచ్చళ్లు వేపుళ్లు చేసుకున్నా భలే రుచిగా ఉంటుంది. చౌ చౌ లేదా చాయొట్ ను తరచుగా సాంబార్, కూటు వంటి వంటకాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. విటమిన్ సి, ఫోలేట్ లేదా విటమిన్ బి9, విటమిన్ కె వంటి విటమిన్లు, జింక్, పొటాషియం, ఫైబర్స్ వంటి ఖనిజాలు మరియు కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా గుండె సమస్యలు ఉన్నవారు, ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకుంటున్న వారికి చౌచౌ గొప్ప ప్రయోజనాలను కలిగిస్తుంది. చౌచౌ తినడం ద్వారా, మన రక్తంలో చక్కెర స్థాయిలను పర్ఫెక్ట్ గా మెయింటైన్ చేయగలదు. దీనికి కారణం దీనిలో ఫ్లేవనాయిడ్ రసాయనాలు ఉండటం. చౌచౌ జీర్ణక్రియను నెమ్మదించేలా చేస్తుంది. మరియు జీర్ణవ్యవస్థలో గ్లూకోజ్ శోషణను ఆలస్యం చేస్తుంది. చౌచౌ తినడం వల్ల ఇది కూడా ఒక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనం. చౌచౌలోని ఫైటోకెమికల్స్ మనలో రక్తపోటును తగ్గిస్తాయి మరియు రక్త ప్రవాహాన్ని పెంచుతాయి. చౌచౌలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి మరియు ఇది కొలెస్ట్రాల్‌ను, గుండెలో మంటను తగ్గిస్తుంది, ఫ్రీ రాడికల్ నష్టం నుండి మన శరీరాన్ని కాపాడుతుంది. ఇది గుండె సంబంధిత సమస్యల చాన్స్ ను గణనీయంగా తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినడం ద్వారా కణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల దెబ్బతినకుండా నిరోధించబడతాయని పరిశోధనలు చెప్తున్నాయి. చౌచౌలో విటమిన్ సి ఉండటం కొల్లాజెన్ సంశ్లేషణకు సహాయపడుతుంది. కొల్లాజెన్ చర్మంలోని ప్రధాన ప్రోటీన్లలో ఒకటి అని తెలుసు. కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల మనలో కొవ్వు కాలేయ వ్యాధి వస్తుంది. చౌచౌ తినడం ద్వారా మనం దీనిని నివారించగలుగుతాము. చౌచౌలో కొన్ని పదార్థాలు ఉండటం దీనికి కారణం. చౌచౌ కాలేయంలో కొలెస్ట్రాల్ మరియు కొవ్వు ఆమ్లాల పేరుకుపోవడాన్ని తగ్గిస్తుందని నిరూపించిన కొన్ని అధ్యయనాలు ఉన్నాయి. గర్భం ఆరోగ్యంగా ఉండాలంటే, గర్భిణీలు, తల్లులు ఫోలేట్ తీసుకోవడం చాలా అవసరం. శిశువు పిండం మెదడు మరియు వెన్నుపాము మొదలైన వాటి అభివృద్ధిలో ఫోలేట్ భారీ పాత్ర పోషిస్తుంది. చౌచౌ తగినంతగా తీసుకోవడం ద్వారా ముందస్తు జననాలను నివారించవచ్చు. ఫైబర్ కంటెంట్ తక్కువగా ఉండటం వల్ల బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఫైబర్స్ తీసుకోవడం ద్వారా, మనం చాలా సేపు కడుపు నిండినట్లు భావిస్తాము. దీని ద్వారా, మనం అనవసరమైన ఆహారం తినము మరియు బరువు తగ్గడం ప్రోత్సహించబడుతుంది.

## వీళ్లు పుట్టగొడుగులు తింటే యమ డేంజర్!



పుట్టగొడుగులు..మంచి పోషకాలు నిండివున్న అద్భుతమైన ఆహారంగా చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. పుట్టగొడుగులను పోషకాల పవర్ హౌస్ అని కూడా పిలుస్తారు. ఇందులో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, విటమిన్ డి, విటమిన్ బి, సెలీనియం, పొటాషియం అంటే ఖనిజాలు, బీటా గ్లూకాన్స్ తో పాటు మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసే అనేక ఇతర సమ్మేళనాలు కూడా ఉంటాయి. కాబట్టి పుట్టగొడుగులను తీసుకోవడం వల్ల మన శరీరం వ్యాధులు ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుందని చెబుతున్నారు. కానీ, పుట్టగొడుగులు తినటం కొందరికి సరైనది కాదు అని హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులను ఇప్పుడు అందరూ తింటున్నారు. వీటిల్లో అనేక రకాలు కూడా ఉన్నాయి. మష్రూమ్స్‌లో ఒక రకం తినడం వల్ల క్యాన్సర్‌ను కంట్రోల్ చేసుకోవచ్చని.. ఇటీవల జరిగిన పలు అధ్యయనాల్లో తేలింది. అంతే కాదు పుట్టగొడుగులను ఎక్కువగా తీసుకోవడం వల్ల ముక్కు నుంచి రక్తం కారడం, ముక్కు పొడిబారడం, గొంతు పొడిబారడం వంటి సమస్యలు కూడా వస్తాయి. కొందరు తలనొప్పి సమస్యతో బాధపడుతుంటారు. ఇలాంటి వారు పుట్టగొడుగుల్ని తినకపోవడమే మేలు. ఇలాంటి వారు పుట్టగొడుగుల్ని ఎక్కువగా తింటే తలనొప్పి సమస్య ఎదుర్కోవాలి. చాలా మందికి అజీర్తి, ఉబ్బరం, కడుపు నొప్పి, గ్యాస్ వంటి సమస్యలు తరుచుగా వస్తూంటాయి. ఇలాంటి వారు పుట్టగొడుగుల్ని ఎక్కువగా తినకపోవడమే బెస్ట్. అందుకే కొంతమందికి పుట్టగొడుగులు తిన్న వెంటనే విరేచనాలు ప్రారంభమవుతాయి. జీర్ణసమస్యలు ఉన్నవారు వీటిని తినకపోవడమే మేలు. ఇది అస్సలు వారికి పడదు. ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలతో ఇబ్బందిపడుతున్న వాళ్లు అస్సలు పుట్టగొడుగులు తినకూడదని అంటున్నారు. ఇలాంటి వారు పుట్టగొడుగులు తింటే భయం, ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యలు మరింతగా ఎదుర్కొంటారు. గర్భిణీలు లేదా పాలిచ్చే తల్లులు కూడా వీటిని మితంగా మాత్రమే తినాలని చెబుతున్నారు.

# సినిమా

## రూ.16 కోట్ల విలువైన.. 4 లగ్జరీ ఫ్లాట్‌లను అమ్మేసిన ప్రియాంక చోప్రా!

బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జోనస్ ముంబైలోని ఆంధేరి వెస్ట్‌లో ఉన్న తన నాలుగు లగ్జరీ ఫ్లాట్‌లను రూ. 16.17 కోట్లకు అమ్మేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇక ప్రియాంక అమ్మిన అపార్ట్‌మెంట్‌లు లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉండగా.. ఇందులో మూడు ఫ్లాట్‌లు 18వ అంతస్తులో, ఒకటి 19వ అంతస్తులో ఉన్నట్లు సమాచారం. ఇక ప్రియంకా చోప్రా మార్చి 03న ఈ ప్లాట్‌లను అమ్మినట్లు ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ఇండియా అనే సంస్థ వెల్లడించింది. ముంబైలోని సంపన్నుల కుటుంబం అయిన సచ్‌దేవ కుటుంబ సభ్యులు ఈ ఫ్లాట్‌లను కోనుగోలుచేసినట్లు తెలుస్తుంది. 18వ అంతస్తులో ఉన్న మొదటి మూడు ఫ్లాట్‌లను వరుసగా.. రూ. 3.45 కోట్లు, రూ. 2.85 కోట్లు, రూ. 3.52 కోట్లకు అమ్మిన ప్రియాంక 19వ అంతస్తులో ఫ్లాట్‌ని రూ.6.35 కోట్లకు అమ్మింది. ఇక ఈ నాలుగు ప్లాట్‌లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ మొత్తం రూ. 83 లక్షలు చెల్లించినట్లు సమాచారం. బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన ప్రియాంక అనంతరం హాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యింది. అయితే హాలీవుడ్ సింగర్ అయిన్ నిక్ జోనస్‌ని 2018లో వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోనే సెటిల్ అయ్యింది ప్రియాంక. అయితే తాను అమెరికాలో ఉన్న కూడా ఇండియాలో తన బిజినెస్‌ను అప్పుడప్పుడు చూసుకోవడానికి వస్తూ ఉంటుంది. 2023లో కూడా ప్రియాంక ఆంధేరిలో ఉన్న తన రెండు పెంట్ హౌజ్‌లతో పాటు ఒక కమర్షియల్ ప్రాపర్టీని రూ. 13 కోట్లకు అమ్మివేసింది. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఈ భామ తెలుగు చిత్రంలో నటిస్తుంది. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఒడిషాలో జరుపుకుంటుంది.



## ‘జాక్’ ఫస్ట్ సింగిల్ వచ్చేసింది

బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న చిత్రం ‘జాక్ – కొంచెం క్రాక్’. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. ‘పాబ్లో నెరుడా’ అంటూ హుషారుగా సాగే ఈ ఫస్ట్ సింగిల్‌ను వనమాలి రచించారు. అచ్చు రాజమణి బాణీ ఎంతో క్యాచీగా ఉంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అట్రాక్షన్‌గా నిలిచింది. బెన్నీ దయాల్ వాయిస్ అద్భుతంగా కుదిరింది. సిద్ధు జొన్నలగడ్డకు జోడిగా ఈ చిత్రంలో వైష్ణవి చైతన్య నటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ మీద బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



## స్టేజ్ మీద హీరోయిన్ అసహనం

ఈ నెలలో రిలీజవుతున్న క్రేజీ చిత్రాల్లో ‘దిల్ రుబా’ ఒకటి. ‘క’ లాంటి సూపర్ హిట్ తర్వాత కిరణ్ నటించిన చిత్రం కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. మార్చి 14న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఈ రోజే ట్రైలర్ లాంచ్ చేసింది చిత్ర బృందం. దానికి మంచి స్పందనే వస్తోంది. ‘అర్జున్ రెడ్డి’ని పోలిన క్యారెక్టరైజేషన్‌తో కిరణ్ ఆకట్టుకున్నాడు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ కూడా మెప్పించింది. ఐతే ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో రుక్సర్ స్టేజ్ మీద మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఈవెంట్లో కొందరు తనను అభ్యంతరకర రీతిలో ఫొటోలు తీయడం ఆమెకు నచ్చలేదు. ఈ విషయం మీద కొంచెం అసహనంతోనే మాట్లాడింది రుక్సర్. తాను అన్ కంఫర్టబుల్‌గా ఉన్నానని చెప్పినా వినకుండా కొందరు ఫొటోలు తీసినట్లు రుక్సర్ వెల్లడించింది. స్టేజ్ మీద టీంతో కలిసి ఫొటోలకు ఫోజులు ఇచ్చినా సరే.. కొందరు మాత్రం అభ్యంతరకర యాంగిల్స్‌లో ఫొటోలు తీశారని రుక్సర్ తెలిపింది. ఇది గమనించి తాను వారించానని.. చాలా మంచిగానే వాళ్లకు ఫొటోలు తీయొద్దని చెప్పానని.. అయినా ఆగకుండా ఫొటోలు తీశానని రుక్సర్ తెలిపింది. ‘దిల్ రుబా’లో ప్రేమ గురించి ఎంతో బాగా చెప్పిన సినిమా అని.. తాను కూడా అందరితో ప్రేమగానే మాట్లాడతానని.. అయినా సరే వద్దని వారించినా వినకుండా ఫొటోలు తీయడం ఏంటని రుక్సర్ ఆవేదన వ్యక్తం చేసింది.




### రెడ్ డ్రెస్‌లో శృతిహాసన్..

## ఈ బ్యూటీ అందాలకు ఫిదా అవ్వాల్సిందే!

అందాల ముద్దుగుమ్మ స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ. తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.





## రంగస్థలం జంట రిపీట్ ?

బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్సి 16 షూటింగ్ శరవేగంగా జరుగుతుండటంతో సుకుమార్ తో ప్లాన్ చేసుకున్న ఆర్సి 17 పనులు వేగవంతం చేశారు. ప్రస్తుతం క్యాస్టింగ్ మీద దృష్టి పెట్టిన టీమ్ హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలనే దానిమీద మల్లగుల్లాలు పడుతోందని సమాచారం. ఒక ఆప్షన్ గా సమంత పేరుని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ ముగ్గురి కాంబోలో రంగస్థలం ఎంత పెద్ద బ్లాక్ బస్టరో మళ్ళీ చెప్పనక్కర్లేదు. చిట్టిబాబు, రామలక్ష్మి కెమిస్ట్రీని క్లాసు మాస్ తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేశారు. ఆ మాటకొస్తే ఈ జంటను మరిపించే మేజిక్ మరో దర్శకుడు చరణ్ కు ఇవ్వలేదు. అందుకే సామ్ అయితే ఎలా ఉంటుందనే కోణంలో సుకుమార్ సీరియస్ గా ఆలోచిస్తున్నారట. కాకపోతే సినిమాలు చేయడం తగ్గించేసిన సమంత బ్రాండ్ ప్యాన్ ఇండియా స్థాయిలో ఏ మేరకు ఉపయోగపడుతుందనేది విశ్లేషించుకోవాలి. పుష్పలో ఐటెం సాంగ్, సిటాడెల్ వెబ్ సిరీస్ ద్వారా పాపులారిటీ విషయంలో సామ్ ముందంజలోనే ఉంది కానీ ప్రస్తుతం కథల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఒకవేళ నిజంగా సుకుమార్ అడిగితే మాత్రం నో అనకపోవచ్చు. ప్రస్తుతానికీ వార్త చక్కర్లయితే కొడుతోంది కాబట్టి సుకుమార్ మనసులో ఎవరున్నారో ఆయనగా చెబితే తప్ప ఇప్పట్లో బయటికి రాదు. మరో ఆప్షన్ గా రష్మిక మందన్నని చూస్తున్నారట కానీ ఎంతమేరకు నిజమవుతుందో చెప్పలేం. ఇప్పటికైతే సుకుమార్ తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు.

# మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు కల్పించడం వరకు మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. తాజాగా 2025-26 వార్షిక బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా రూ.4,332 కోట్లు కేటాయించడం ద్వారా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. అలాగే 'దీపం 2' స్కీమ్ కింద 90.1 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అంగన్‌వాడీ సెంటర్ల బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అని బలంగా నమ్మి పనిచేస్తున్నామని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం కింద ఏడాదికి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో సీఎం చంద్రబాబు శనివారం మహిళలతో ముఖాముఖిగా మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తాం. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తప్తి హోటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీకప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025%-%26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. చేనేత రథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది.




ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60లక్షలు ఖరీదుదో అందిస్తుంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభం అవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు.

1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నారు. 'మహిళలకు మహిళల కోసం మహిళల చేత' కార్యక్రమంలో భాగంగా ఎన్డీసీ వేదికగా వావ్ జీని యాప్‌ని ఉపయోగించుకుని లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులు రికార్డు స్థాయిలో రూ.5.13 కోట్లకు రికార్డు స్థాయిలో విక్రయించారు. ఇందుకు సాధించిన గిన్నిస్ రికార్డుని ముఖ్యమంత్రికి అందజేశారు. 7,471 మంది పట్టణ పేద మహిళలకు 645.52 కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా రుణం అందుతుంది. 1.43 లక్షల మంది గ్రామీణ మహిళలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ఉత్పాదక రుణాల పథకం కింద రూ.1,826.43 కోట్లు, స్త్రీ నిధి సంస్థ కింద రూ.1,000 కోట్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా వ్యవసాయాధారిత ఉత్పత్తులకు వ్యాల్యూ చైన్ అందించనుంది. అదే విధంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించిన సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సెంటర్ ఫర్ కలెక్టివ్ డవలప్మెంట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి హోమ్ ట్రయాంగిల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18,515 సర్వీస్ ప్రొవైడర్లకు ప్రయోజనం చేకూరుతుంది. నెలకు రూ.15,000 నుంచి రూ.35,000 నికర ఆదాయం రానుంది. సర్వీస్ ప్రొవైడర్లలో ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, బ్యూటీషియన్లు, గహోపకరణ మరమ్మతులు వంటి వాటిల్లో శిక్షణ కల్పిస్తారు. రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడీలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈ%-%బైక్‌లు, 240 ఈ%-%ఆటోలు ఉన్నాయి. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అండన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది. ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సీఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు.

# చంద్రబాబు ఇలా... జగన్ అలా

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ప్రజలు ఆశీర్వదించారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు సైతం నమ్మకం పెట్టుకున్నారు. అదే సమయంలో నందమూరి కుటుంబానికి చెందిన హరికృష్ణ బతికున్నంత వరకు బావ చంద్రబాబు తోనే కొనసాగారు. మధ్యలో విభేదించి వెళ్లిపోయిన హరికృష్ణ ను చేరదీసి రాజ్యసభ పదవి ఇచ్చారు. బాలకృష్ణ ద్వారా నందమూరి కుటుంబాన్ని ఐక్యం చేసి తన వైపు తిప్పుకోగలిగారు. దశాబ్దాలుగా వైరంతో ఉన్న తోడల్లుడు దగ్గుబాటి కుటుంబాన్ని సైతం చేరదీయగలిగారు. అయితే చంద్రబాబు సరే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా చేరదీయగలరా? అనే ప్రశ్న వినిపిస్తోంది. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా విభేదించారు సోదరి షర్మిల. ముందుగా వ్యక్తిగతంగా సోదరుడికి దూరమయ్యారు. తరువాత రాజకీయంగా రూటు మార్చారు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా దెబ్బతీశారు. మరోవైపు బాబాయ్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు. తన తండ్రి హత్య విషయంలో నేరుగా జగన్మోహన్ రెడ్డిని నిందిస్తున్నారు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ.. కుమారుడు కంటే కుమార్తెకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు చంద్రబాబు మాదిరిగా ఇంట గెలిచే ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదు. దానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి ఉంది.

### షర్మిల ట్రాప్ లో విజయమ్మ

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం పెను ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో కుమార్తె షర్మిల వైపు విజయమ్మ నిలిచారు. ఇటీవల సరస్వతి పవర్ వాటాల విషయంలో స్పష్టత ఇచ్చారు. జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు జగన్మోహన్ రెడ్డి. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదంపై అనేక విషయాలను బయటపెట్టారు. ఇంతటి వివాదానికి కారణం షర్మిల అని వ్యాఖ్యానించారు. షర్మిల అత్యాశతోనే సమస్యలు వస్తున్నాయని వివరించారు. కోర్టు కేసుల దృష్ట్యా వాటాలు అమ్మ పేరిట ఉంచితే.. గిఫ్ట్ డీడ్ లను అడ్డుపెట్టుకొని షర్మిల కాజేయాలని చూస్తోందని జగన్ ఆరోపించారు. అందుకే షర్మిలపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవని చెప్పుకొచ్చారు జగన్.

కొద్దిరోజులుగా సరస్వతీ పవర్ వాటాల బదలాయింపు వ్యవహారంలో వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ ఎన్సిఎల్టిలో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వాటాల విషయంలో తల్లి విజయమ్మను ముందు ఉంచి షర్మిల వెనుక వ్యవహారం మొత్తం నడిపిస్తోందని చెప్పుకొచ్చారు. షర్మిల తన పంతం నెగ్గించుకోవడానికి అక్రమ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వాటాల వివాదంలో తల్లి విజయమ్మ ఆవేదనను అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. తన తల్లి పై గౌరవం ఉందని.. కానీ ఆమె వెనుక ఉండి చెల్లి చేయిస్తున్న అక్రమాలు అడ్డుకోవడానికి పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. షర్మిల తీరు తో తనకు చాలా నష్టం జరిగిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత రాజకీయ, విభేదాలతో తల్లిని అడ్డం పెట్టుకుని వాటాలను బదలాయించడం వల్ల తనకు నష్టం వాటిల్లిందని జగన్ వివరించారు. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని.. చేయి దాటకుండా ఉండేందుకు తనతో పాటు భారతి అమ్మ విజయమ్మ ద్వారా ప్రయత్నాలు చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. కానీ అవేవీ ఫలించలేదని చెప్పుకొచ్చారు. అందుకే కోర్టుకు ఆశ్రయించవలసి వచ్చిందని చెప్పారు. షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదని, నిర్వహణలో భాగస్వామ్యం కాలేదని వివరించారు. తన తల్లి విజయమ్మను షర్మిల బలి పశువు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు జగన్మోహన్ రెడ్డి. మా వాటాలను అక్రమంగా లాక్కోవడానికి షర్మిల ప్రయత్నిస్తున్నారని అఫిడవిట్ లో పేర్కొన్నారు. కంపెనీ చట్టంలోని సెక్షన్ 59 కింద రిజిస్టర్లో పేర్లను మార్చినప్పుడు.. సరైన కారణం ఉంటే జోక్యం చేసుకునే పరిధి ట్రిబ్యునల్ కు ఉంటుందని ఆ పిటిషన్ లో స్పష్టం చేశారు. ఒక పథకం ప్రకారం తన తల్లి విజయమ్మను షర్మిల తెరపైకి తెచ్చారని జగన్మోహన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గిఫ్ట్ డీడ్ ప్రక్రియ పూర్తి కాలేదని? వాటాల సర్టిఫికెట్లను తల్లి విజయమ్మకు అందజేయలేదని చెప్పారు. చెల్లితో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో ఈ పిటిషన్ వేశామనడం అవాస్తవమని జగన్ పేర్కొన్నారు. కేవలం న్యాయబద్ధంగా తమ ఆస్తులను కాపాడుకునేందుకే ఈ పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి. మొత్తానికైతే తన తల్లి ద్వారా షర్మిల బ్లాక్మెయిల్ చేస్తున్నారని అర్థం వచ్చేలా మాట్లాడుతున్నారు జగన్. మరి వారి వివాదం ఎంత దూరం వెళుతుందో చూడాలి

## నిరుపయోగంగా మారిన బీఆర్‌టిఎస్ కారిడార్

**విజయవాడ :** వందల కోట్ల వ్యయంతో ఆర్భాటంగా చేపట్టిన బెజవాడ బీఆర్‌టిఎస్ ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోయింది. దాదాపు రూ.150కోట్ల రుపాయల అప్పు, దాని మీద వడ్డీలు తప్ప ఇన్నేళ్లలో ప్రాజెక్టు సాధించిందేమి లేదు. ప్రస్తుతం ప్రజా ప్రతినిధుల అనుచరులు ఫుడ్ కోర్టులు నడుపుకోడానికి మాత్రం పనికొస్తోంది. బెజవాడలో బీఆర్‌టీఎస్... పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా యూపీఏ ప్రభుత్వ హయంలో విజయవాడ, విశాఖ నగరాలకు 2008లో ఈ ప్రాజెక్టును మంజూరు చేశారు. 17ఏళ్లు గడిచినా ఇది పట్టాలెక్కలేదు. ఆ పేరుతో వందల కోట్ల రుపాయలు ఖర్చు చేశారు. మరోవైపు బెజవాడలో బీఆర్‌టిఎస్ పేరుతో నిర్మించిన రోడ్డు మాత్రం ప్రజాప్రతినిధులు వ్యాపారాలు చేసుకోడానికి అడ్డాగా మారింది. ఫుడ్ కోర్టుల పేరుతో స్టాళ్లను ఏర్పాటు చేసి సొమ్ము చేసుకోవడంలో స్థానిక నేతలు సక్సెస్ అయ్యారు. బెజవాడలో బీఆర్‌టీఎస్ ప్రాజెక్టు 2008లో ఊపిరి పోసుకుంది. అప్పటికే హైదరాబాద్ నగరానికి మెట్రో మంజూరైంది. హైదరాబాద్‌తో పాటు ఏపీలో నగరాలను కూడా అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. నగరంలో ప్రత్యేక కారిడార్‌లను ఏర్పాటు చేసి లో ఫ్లోర్ బస్సుల్ని ఆ కారిడార్లలో నడపాలని ప్రణాళిక రచించారు. సత్యనారాయణ పురం పాత రైల్వే ట్రాక్ మార్గంలో కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టారు. దానికి బీఆర్‌టిఎస్ రోడ్డుగా నామకరణం చేశారుఆ తర్వాత విజయవాడ గ్రీన్ కారిడార్‌లో బస్సులు నడపడానికి నాలుగైదు సార్లు ట్రయల్స్ కూడా నిర్వహించారు. బందరు రోడ్డు మీదుగా బీఆర్‌టీఎస్ రోడ్డులోకి బస్సుల్ని నడపాలని హంగామా చేశారు. 2010 జూన్ నాటికి 27కోట్ల రుపాయలతో రోడ్డు నిర్మాణంతో పాటు ఎలివేటెడ్ కారిడార్‌ను కూడా నిర్మించారు. దానిని అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రి జైపాల్ రెడ్డి ప్రారంభించారు. అంతటితో బీఆర్‌టిఎస్ కథ ముగిసిపోయింది. ఆ బస్సులు రాలేదు, బీఆర్‌టిఎస్ పట్టాలు ఎక్కలేదు. 23 ఏళ్ల క్రితం నగరం మధ్యలో బందరు రైల్వే ట్రాక్‌ను తొలగించిన తర్వాత ఆ స్థలాన్ని కార్పొరేషన్‌కు స్వాధీనం చేశారు. అందులోనే బీఆర్‌టిఎస్ ప్రాజెక్టు కోసం కారిడార్‌ను నిర్మించారు. మొత్తం స్థలాన్ని ఆరు లేన్లుగా విభజించి రెండు వైపులా వాహనాల రాకపోకలు సాగేలా, మధ్య 40అడుగుల రోడ్డులో బీఆర్‌టిఎస్ బస్సులు నడిపేలా రోడ్డును డిజైన్ చేశారు. అందులోనే బస్ షెల్టర్లను కూడా నిర్మించారు. ఇది జరిగి 15ఏళ్లైనా ఆ మార్గంలో బస్సుల రాకపోకలు మొదలు కాలేదుఅదే సమయంలో రాష్ట్ర విభజన తర్వాత బీఆర్‌టిఎస్ రోడ్డు నగరంలో కీలక మార్గంగా మారింది. విజయవాడలో కూడా ట్రాఫిక్ గణనీయంగా పెరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వైపు ప్రయాణించే కార్లు, ఇతర వాహనాలతో పాటు నగరంలో తిరిగే వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది. ఈ క్రమంలో రైల్వే పరిధిలోకి మిగిలిన భూములు ఆక్రమణలకు గురయ్యాయి. సాధారణ వాహనాల రాకపోకల కోసం కేటాయించిన రోడ్లు ఇరుకుగా మారిపోయాయి. విస్తీర్ణం తగ్గడం, వాహనాల సంఖ్య పెరగడంతో బీఆర్‌టిఎస్ కారిడార్‌లో ఉన్న నాలుగు జంక్షన్లలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. సీతన్నపేట గేటు, సత్యనారాయణ పురం, ఫుడ్ జంక్షన్, మధురానగర్ కూడళ్లలో వాహనాలు బారులు తీరుతున్నాయి. అదే సమయంలో రోడ్డు 120 అడుగులకు పైగా వెడల్పు ఉన్నా అందులో వాహనాల వినియోగానికి సగం కూడా అందుబాటులో లేదు. మిగిలిన దానిని బీఆర్‌టిఎస్ కారిడార్‌గా ఉంచేశారు.

## మహిళలపై అలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేదుకు అవసరమైన అండదండలు అందిస్తుందని అన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయోజనాలు కలిగించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ధి పొందారని పవన్ కల్యాణ్ చెప్పారు.

స్త్రీ సంక్షేమానికి కృషి..

'స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌లకు ధన్యవాదాలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల మూలంగా మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహుముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాం. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యత' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## 'యువత పోరు'తో చంద్రబాబు వైఖరిని ఎండగడదాం: వైవీ సుబ్బారెడ్డి




**గుంటూరు :** రాష్ట్రంలో పేద విద్యార్థులు, నిరుద్యోగులు తరపున కూటమి ప్రభుత్వంపై పోరుకి వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. ఈ నెల 12వ తేదీన "యువత పోరు" పేరుతో ధర్నా కార్యక్రమం నిర్వహించాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇవాళ తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువత పోరు పోస్టర్‌ను లాంఛ్ చేసిన రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. యువతపై చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది. వారికి ఇచ్చిన ఏ హామీనీ అమలు చేయటం లేదు. అందుకే 12న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలని నిర్ణయించాం. ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తాం. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం. రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడం విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మూడు త్రైమాసికాల నుండి ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను చంద్రబాబు వేధిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నిధులు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తాం. ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టబోతున్నాం. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్‌ల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నాం. ఎక్కడికక్కడే మెమోరాండం సమర్పించబోతున్నాం. ఫీజు బకాయిలతో పాటు నిరుద్యోగ సమస్య, మెడికల్ కాలేజీలకు సంబంధించిన అంశాలపైనా యువత పోరు ఉండనుంది. ?నిరుద్యోగ భృతి విషయంలో కూటమి ప్రభుత్వం(%ఖఝఎఅౌతీఝఎష్ట్రబఝఎ%) మాట తప్పింది. నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ.3 వేలు ఇస్తామంటూ యువతను మోసం చేశారు. ఉద్యోగాల్లేక యువత అల్లలాడిపోతోంది. కూటమి స్వార్థ ప్రయోజనాల కోసం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం నాణ్యమైన వైద్యం అందించాలని జగన్ 17 మెడికల్ కాలేజీలను తెచ్చారు. ఐదు కాలేజీలను అల్రెడీ ప్రారంభించారు. కానీ, చంద్రబాబు ప్రయివేటు పరం చేయాలని చూస్తున్నారు. ఈ ప్రయత్నాలను అడ్డుకుందాం. విద్యార్థులు, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగడుతూ ర్యాలీలు నిర్వహిద్దాం. యువత పోరును పెద్ద ఎత్తున విజయవంతం చేద్దాం" అని వైఎస్సార్‌సీశ్రేణులను ఉద్దేశించి వైవీ సుబ్బారెడ్డి పిలుపు ఇచ్చారు.

## మహిళలు రాజకీయాల్లో రాణించాలి..

## కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కీలక వ్యాఖ్యలు

పశ్చిమ గోదావరి: రాబోయే రోజుల్లో మహిళలు సమాజంలో, రాజకీయాల్లో అవగాహన పెంచుకుని రాణించాలని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళను ఆదిపరాశక్తిగా పూజించేది ఒక్క భారతదేశ సంస్కృతిలోనే అని.. భారతదేశంలో పుట్టిన ప్రతీ మహిళా అందుకు గర్వపడాలని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చట్టం ఆమోదించామని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఇవాళ(శనివారం) భీమవరంలో 2కే వాక్ జరిగింది. ప్రకాశం చౌక్ నుంచి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకూ వేలాది మందితో వాక్ నిర్వహించారు. 2కే వాక్‌లో జిల్లా కలెక్టర్ నాగరాణి, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఎమ్మెల్సీ గోపిమూర్తి పాల్గొన్నారు. మహిళామణులు అందరికీ రఘురామ కృష్ణంరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడారు. ఆలయాలకు వెళ్తే దేవతలను పూజిస్తామని.. కానీ ఇంటికి వెళ్తే అందుకు భిన్నంగా కొందరు ప్రవర్తిస్తారని అన్నారు. ఇంట్లో కూడా మహిళలను దేవతల్లా చూసుకోవాలని చెప్పారు. ఈ ఒక్కరోజైనా ఇంట్లో సగం పని మహిళలతో షేర్ చేసుకోవాలని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

## గాల్లో ఎమ్మెల్సీలు...

**గుంటూరు :** ఏపీలోచాలామంది ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పనిలో పనిగా తమ పదవులకు సైతం రిజైన్ చేశారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు అవి ఆమోదానికి నోచుకోలేదు. తమ వ్యక్తిగత ఇబ్బందులతో రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. శాసనమండలి చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కానీ ఇంతవరకు అవి ఆమోదానికి నోచుకోలేదు. అలాగని ఎమ్మెల్సీలు శాసనమండలికి హాజరు కావడం లేదు. అసలు ఎందుకు ఆమోదించడం లేదు అన్నది తెలియడం లేదు. వారు నిజంగా రాజీనామాను కోరుకోవడం లేదా? లేకుంటే ఇంకో కారణం ఉందా? న్యాయపరంగా పోరాటం చేయడం లేదు ఎందుకు? ఒత్తిడి చేయడం లేదు ఎందుకు? అన్నది ఇప్పుడు ప్రశ్న. ఆగస్టులో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాచేశారు పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి. అయినా సరే చైర్మన్ మోసేన్ రాజు రాజీనామాను ఆమోదించలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. చివరకు వ్యక్తిగతంగా చైర్మన్ ను కలిసి స్వచ్ఛందంగా రాజీనామా చేసామని.. తమపై ఎలాంటి ఒత్తిడి లేదని పేర్కొన్నారు. అయినా సరే ఆమోదించలేదు. ఆరు నెలలు పూర్తయిన ఇంతవరకు దానికి అతీగతీ లేదు. అసలు మండలి చైర్మన్ కు రాజీనామాలను ఆమోదించే ఉద్దేశం ఉందా అనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే రాజీనామా చేసిన వారు సైతం ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదు. రాజీనామా ఆమోదించిన తరువాత కూటమి పార్టీల్లో చేరేందుకు ఎమ్మెల్సీలు సిద్ధంగా ఉన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.